# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 548 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :మంగళవారం 15 ఏప్రిల్ 2025

DIGITAL EDITION


## ఎస్సీ వర్గీకరణ జీవో విడుదల



ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ అమలు చేస్తూ సోమవారం నాడు ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది. షెడ్యూల్డ్ కులాల సమూహంలో మొత్తం 56 కులాలు ఉన్నాయి.వాటిని ఆయా కులాల సాంఘిక వెనకబటు తనం ఆధారంగా తెలంగాణ ప్రభుత్వం మూడు గ్రూపులుగా విభజించింది. ఇందులో ఏ గ్రూపునకు 1 శాతం, బి గ్రూపునకు 9 శాతం, సి గ్రూపునకు 5 శాతం చొప్పున రిజర్వేషన్లు కేటాయించింది. ఈ మేరకు తెలుగు, ఇంగ్లీష్, ఊర్దూ భాషల్లో గెజిట్ విడుదల చేసింది. గ్రూప్-1లో సామాజిక, ఆర్థిక, విద్యాపరంగా వెనుకబడిన 15 కులాలను చేర్చి 1 శాతం రిజర్వేషన్ కల్పించింది. గ్రూప్-2లో మాదిగ, దాని ఉపకులాల (18)కు 9 శాతం, గ్రూప్-3లో మాల, దాని ఉప కులాల (26)కు ఐదు శాతం కేటాయించింది. గ్రూప్-1లో 1,71,625 మంది, గ్రూప్-2లో 32,74,377 మంది, గ్రూప్-3లో 17,71,682 మంది ఉన్నారు.ఈ జీవో తొలి కాపీని మంత్రులు సీఎం రేవంత్ రెడ్డికి సచివాలయంలో అందజేశారు. అనంతరం పత్రికలతో మాట్లాడిన నీటి పారుదల శాఖ ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అమలు చరిత్రాత్మకమైనదిగా వర్ణించారు. విద్యా, ఉద్యోగ అవకాశాల్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తాంమని ఆయన ఆయన చెప్పారు. " ఎస్సీ వర్గీకరణ కావాలని అన్ని పార్టీల వారు మాట్లాడారు కానీ ఏ పార్టీ కూడా నిజాయితీగా ప్రయత్నం చేయలేదు. అందుకే జాప్యం జరిగింది. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఎస్సీ వర్గీకరణ కోసం నిజాయితీ గా కృషి ప్రారంభమయింది. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం బిల్లు పాస్ అయింది. గవర్నర్ సంతకం చేశారు.బిల్లు చట్టమయింది. అంబేద్కర్ జయంతిన సామాజిక స్ఫూర్తితో ఎస్సీ వర్గీకరణను ఏప్రిల్ 14 నుంచి అమలు చేస్తున్నాం. అందుకే ఈ రోజు జీవో విడుదల చేశాం," అని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.

## వక్ఫ్ బోర్డు పేరుతో కాంగ్రెస్ రాజకీయం



ప్రజా గొంతుక డెస్క్ హర్యానా హిస్సార్‌లో సోమవారం జరిగిన బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోడీ కాంగ్రెస్ పార్టీపై విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ వక్ఫ్ బోర్డు చట్టాలను మార్చిందని దుయ్యబట్టారు.ఓటు బ్యాంకు రాజకీయాల కోసం వక్ఫ్ బోర్డు రూల్స్‌ని కాంగ్రెస్ మార్చిందని అన్నారు. కాంగ్రెస్‌కి ఓటు బ్యాంక్ వైరస్ పట్టుకుందని విమర్శించారు.ఎస్సీ, ఎస్టీకు వ్యతిరేకంగా ఆ పార్టీ పనిచేస్తుందని, వక్ఫ్ బోర్డు పేరుతో కాంగ్రెస్ భూముల్ని దోచుకుందని ఆరోపించారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను మోసం చేసిందని, వాళ్ల రిజర్వేషన్లను చీల్చి ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించారని అన్నారు. వక్ఫ్ వల్ల పేద ముస్లింలకు ఎలాంటి ప్రయోజనం లేదని, పేద ముస్లింలు పంచర్ షాపులకే పరిమితమయ్యారని అన్నారు. కాంగ్రెస్ వక్ఫ్ బోర్డు పేరుతో రాజకీయం చేస్తోందని ఆరోపించారు. ఒక్క ముస్లింని కూడా కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమించలేదు, ఎందుకు..? అని మోడీ ప్రశ్నించారు.

## త్వరలో రైతులకు 'భూదార్' కార్డులు..

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణలో భూ వివాదాలను నివారించడానికి యాజమాన్య వివరాలను అందించే ఆధార్ కార్డుల మాదిరిగానే రాష్ట్ర ప్రభుత్వం రైతులందరికీ భూధార్ కార్డులను ప్రవేశపెడుతుందని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదివారం అన్నారు.సోమవారం భూ భారతి పోర్టల్ ప్రారంభానికి ముందు శ్రీనివాస రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. భూ వివాదాలను నివారించడానికి వ్యవసాయ రంగంలో అనేక సంస్కరణలను ప్రవేశపెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు.



## ఓవైపు భానుడి భగభగలు..

### మరోవైపు వర్షాలు..



ప్రజా గొంతుక డెస్క్ భిన్న వాతావరణం నెలకొంటోంది. పగటి పూట భానుడు భగభగలతో ప్రజలు అల్లాడిపోతున్నారు. మరోవైపు సాయంత్రంపూట వరణుడి పులకింతతో కాస్త సేదతీరుతున్నారు.క్రమంలో తాజాగా హైదరాబాద్ వాతావరణ కేంద్రం కీలక ప్రకటన జారీ చేసింది. రాష్ట్రంలో మూడు రోజులపాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది.కొన్ని జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపారు. మరోవైపు రాగల 3 రోజులు గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఇక ఏప్రిల్ నెలలోనే భానుడు మే నెలను తలపించేలా భగభగమనిపిస్తున్నాడు. ఉదయం 10 గంటల తర్వాత బయటకు వెళ్లాలంటే ప్రజలు జంకుతున్నారు.



## ఐసీసీ క్రికెట్ ఛైర్మన్ గా సౌరవ్ గంగూలీ....

ప్రజా గొంతుక డెస్క్ ఐసీసీ వార్షిక సమావేశాలు జరుగుతున్నాయి. ఇందులో సభ్యుల ఎంపికతో పాటూ మరి కొన్ని కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు. ఇందులో భాగంగా మరోసారి ఐసీసీ కమిటీ ఛైర్మన్ గా సౌరవ్ గంగూలీనా ఎన్నుకున్నారు.2021లో దాదా ఈ ఫదవికి ఎంపికయ్యాడు. ఇప్పుడు మళ్ళీ దాన్నే కొనసాగించనున్నారు. అలాగే మరో భారత మాజీ ఆటగాడు వీవీఎస్ లక్ష్మణ్ సైతం కమిటీలో సభ్యుడిగా కొనసాగనున్నాడు. డెస్మండ్ హేన్స్ (వెస్టిండీస్), హమిద్ హసన్ (అఫ్గానిస్థాన్), బవుమా (దక్షిణాఫ్రికా), జొనాథన్ ట్రాట్ (ఇంగ్లాండ్) కమిటీలో ఇతర సభ్యులుగా ఉండనున్నారు. ఇక మహిళల కమిటీ ఛైర్మన్ గా కేథరిన్ క్యాంప్ బెల్(న్యూజిలాండ్) వ్యవహరించనున్నారు. కమిటీలో అవ్రిల్ ఫహే (ఆస్ట్రేలియా), మొసెకి (దక్షిణాఫ్రికా) సభ్యులుగా ఉన్నారు.

## 1800 కోట్ల డ్రగ్స్ సీజ్..

ప్రజా గొంతుక డెస్క్ గుజరాత్ రాష్ట్రంలో భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. దేశంలోకి భారీ స్థాయిలో మాదకద్రవ్యాలను అక్రమంగా తరలించేందుకు స్మగ్లర్లు చేసిన ప్రయత్నాలను తీర గస్తీదళం భగ్నం చేసింది.1800 కోట్ల విలువైన 300 కిలోల డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకుంది.





# ఘనంగా అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

## మహాదేవపూర్ గ్రామ తాజీ మాజీ సర్పంచ్ చలమల మయూరిరాంప్రసాద్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- అంబేద్కర్ సేవలు వెలకట్టలేనిది అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమించిన మహనీయుడు అని మహాదేవపూర్ గ్రామ తాజీ మాజీ సర్పంచ్ చలమల మయూరి రాంప్రసాద్ గౌడ్ అన్నారు. సోమవారం మహాదేవపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో అంబేద్కర్ 134వ జయంతి పురస్కరించుకొని పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ స్వాతంత్రం ఫలాలు దేశంలోని ప్రజలందరికీ అందాలన్న దృఢ సంకల్పంతో భారత రాజ్యాంగాన్ని రచించి, అణగారిన వర్గాల అభ్యున్నతికి నిరంతరం శ్రమించిన మహనీయుడని, దళిత గిరిజన, వెనుకబడిన, మైనారిటీ వర్గాల కు రిజర్వేషన్లు కల్పించి వారి అభివృద్ధికి కృషి చేసిన దార్శనికుడిగా అబివర్ణించారు. ఎఅంబేద్కర్ 134వ జయంతి ఘనంగా నిర్వహించడం పట్ల మహాదేవపూర్ గ్రామ తాజీ మాజీ సర్పంచ్ చలమల మయూరి రాంప్రసాద్ గౌడ్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చలమల రాంప్రసాద్ గౌడ్,మాజీ ఎంపీటీసీ ఆంజనేయులు,గ్రామ అధ్యక్షులు పర్వత్ రెడ్డి,గ్రామ సీనియర్ నాయకులు ఇమ్మడి సైదులు,బొందల వెంకటయ్య, కాశిరెడ్డి,చిన్నారెడ్డి, గోపాల్ రెడ్డి,మేడిపూరి నరసింహ,యూత్ కాంగ్రెస్ బల్మూర్ మండల ప్రధాన కార్యదర్శి కురుమయ్య, ఐఎన్టియుసి ప్రధాన కార్యదర్శి స్వామి గౌడ్, గ్రామ యువ నాయకులు సురివి శ్రీను, ఎలకొండ శ్రీకాంత్, మేడ్పురి సుదర్శన్, గ్రామ యూత్ అధ్యక్షులు ఎలకొండ సైదులు, ఆశా వర్కర్లు,గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ మహాశయుని పుట్టిన రోజే అందలమెక్కిన సామాజిక న్యాయం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- అచ్చంపేట పట్టణంలో ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి రోజే సామాజిక న్యాయం అమలు చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం ఎస్సి వర్గీకరణ సంబంధించి ప్రభుత్వం డా. బీఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకుని జీవో విడుదల చేయడం పై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు బుక్కపురం మహేష్ మాదిగ మాట్లాడుతూ ముప్పై సంవత్సరాలుగా గౌ శ్రీ మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో సామాజిక న్యాయం కోసం తెలుగు నేలపైన సామాజిక ఉద్యమాల రథసారథి,మహాజన సమాజ పరివర్తన కోసం కృషిచేస్తూ ఎస్సి రిజర్వేషన్ల వర్గీకరణ కోసం అలుపెరగని అనేక పోరాటాలు చేసి వర్గీకరణ ఫలాలు అందించిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేస్తూ గెజిట్ విడుదల చేసిన సందర్భంగా ఈ ఫలితం మొత్తం పద్మ శ్రీ మందకృష్ణ మాదిగకి ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఉద్యమకారులకు దక్కుతుంది అన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి స్వీట్లు తినిపించుకున్నారు. అనంతరం బాణసంచా కాల్చి సంతోషం వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్, న్యాయవాది మస్తాన్,కొయ్యల శ్రీనివాస్, పోలె రవి,మాచారం విష్ణు,గాలిగూటి సురేష్,శంకర్,గణేష్,విజయ్,అంజి, రాజ్,వెంకటయ్య,మాదిగ దండోరా నేతలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణ గుప్తా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పించారు అనంతరం అంబేద్కర్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ..ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు అయిలూరి సత్యనారాయణ రెడ్డి మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అద్దంకి రవికుమార్ బానావత్ వెంకట్ రమణ నాయక్ సేవాదళ్ అధ్యక్షుడు ఆదూరి శ్రీనివాస్ గాంధీ పదం అధ్యక్షుడు బోడెపూడి గోపి మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ ఫయాజ్ పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్ పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు బిట్రా ఉద్దండయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, పులిబండ్ల చిట్టిబాబు పత్తేపరపు సంగయ్య బాలు నాయక్ మొండితోక సుధాకర్ యన్నం కోటేశ్వరరావు ఆత్మ కమిటీ డైరెక్టర్ మైలవరపు లక్ష్మీ స్వాతి మెండెం లలిత పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు తలుపుల వెంకటేశ్వర్లు, బండారు నరసింహారావు కోటా డేవిడ్ కోటా నాగరాజు ఎర్రగుంట రమేష్ మోదుగు బాబు మైలవరపు చక్రి నూరు మొహమ్మద్ రూతమ్మ బొల్లెపోగు సత్యానందం కరీముల్లా గౌసుద్దీన్ జింకల కోటేశ్వరరావు దూదేకుల జానీ నకిరికంటి గోవింద్ ఓబుల్ లక్ష్మారెడ్డి మొదలవారు పాల్గొన్నారు..





# అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన చింతల కరుణాకర్ రెడ్డి.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, ఏప్రిల్ 14: మెదక్ జిల్లా. శివంపేట మండలం,అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు జంగం దేవలింగం గారి ఆధ్వర్యంలో జెండా ఎగరవేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు శ్రీ చింతల కరుణాకర్ రెడ్డి ఆకుల శ్రీనివాస్ గుండు శంకర్,వైస్ ప్రెసిడెంట్ కుల్ల కుమార్, మాజీ మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు భూమలింగం (మురళి) అంబేద్కర్ యూత్ సభ్యులు మరియు సీకేఆర్ యూత్ సభ్యులు పాల్గొనడం జరిగింది.



# కొంతంపల్లిలో ఘనంగా అంబేద్కర్ జయంతి.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఏప్రిల్ 14:మెదక్ జిల్లా.శివంపేట మండలం, కొంతాన్ పల్లి గ్రామంలో ఈరోజు డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ, మరియు పూలమాలతో ఘన నివాళులు అర్పించిన శివంపేట్ మండల్ పాక్స్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అంబేద్కర్ యూత్ ఉపాధ్యక్షులు కుల్ల సత్యం, అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు జంగం దేవలింగం, ఉపాధ్యక్షులు పుల్ల కుమార్, కుల్ల వెంకటేష్, గ్రామ పెద్దలు, అంబేద్కర్ యూత్ సభ్యులు, మరియు సివిఆర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళులు

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెంజిల్లాభద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల బిఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయంలో మండల కన్వీనర్ దొడ్డి తాతారావు అధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం చర్ల అంబేద్కర్ సెంటర్ నందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం దొడ్డి తాతారావు మాట్లాడుతూ జ్ఞానం మానవజీవితానికి పునాది అని చాటి చెప్పిన భారతదేశ రాజ్యాంగ నిర్మాత సమసమాజ స్వాప్నికుడు బడుగు బలహీన వర్గాలు అనగారిన అనగదొక్కబడుతున్న వర్గాల ఆశాజ్యోతి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గీద కోదండరామయ్య.ఎస్సీ సెల్ అధ్యక్షులు కోంభతిని రాంబాబు.బీసీ సెల్ అధ్యక్షులు గోరింట్ల వెంకటేశ్వరరావు.ఎస్టీ సెల్ అధ్యక్షులు తుర్రం రవికుమార్.పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్. పంజా రాజు.తడికల బుల్లేబ్బాయి.కారం కన్నారావు.వేములవాడ కృష్ణ.కుప్పల నిరంజన్.బట్ట కొమరయ్య.ఎడ్ల రామదాసు.విజయ్.ఆర్ఎంపి రాజు.సిద్ది సంతోష్.మేడి నరసింహారావు. తదితరులు పాల్గొన్నారు



# అంబేద్కర్ జయంతి సందర్భంగా... అంబేద్కర్ విగ్రహానికిభూమిపూజ

గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 ( ప్రజా గొంతుక ): గద్వాల జిల్లా కేటీ దొడ్డి మండల పరిధిలోని ఉమిత్యాల గ్రామంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ కొరకు స్థల సేకరణ భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమిత్యాల గ్రామ మాజీ సర్పంచ్ సత్యనారాణ,పంచాయతీ సెక్రటరీ వేణుగోపాల్, టిఆర్ఎస్ లీడర్ చిన్న ఈరన్న ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు చిన్న రంగస్వామి ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ డీ.తిమ్మప్ప, అంబేద్కర్ యువజన సంఘం, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# బి.జె,పి మండల కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెంజిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కార్యాలయం లో జరిగిన అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలో చర్ల మండల బిజెపి అధ్యక్షులు నూప రమేష్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత పట్ల మా ప్రభుత్వం నిరంతరం గౌరవాన్ని ప్రదర్శిస్తుంటే కాంగ్రెస్ పార్టీ వీలుచికినప్పుడల్లా తీవ్రమైనా విమర్శలతో ఆ మహనీయుడిని అగౌరవపారుస్తుంది.నాడు అంబేద్కర్ కి భారతరత్న ఇవ్వడానికి నిరకరించడం కావొచ్చు, యూపీఏ-2 కాలంలో పాఠ్యపుస్తకాలనుంచి బాబాసాహెబ్ సంబందించిన అంశాలను తొలగించడం ఇలా కాంగ్రెస్ మూలంగా అంబేద్కర్ కి జరిగిన అవమానాలు అనేకం ఉన్నాయి.అదే సమయంలో భారతీయ జనతా పార్టీ తరుపున మా నాయకులు ద్వారా అంబేద్కర్ గౌరవాన్ని పెంచిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. అటల్ బిహారి వాజపేయి చొరవతో పార్లమెంట్ సెంట్రల్ హాల్ లొ అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటుచేసింది. అదేవిధంగా బిజెపి మద్దతుతో అధికారంలో ఉన్న థర్డ్ ఫ్రంట్ ప్రభుత్వం అంబేద్కర్ కు భారతరత్న ఇచ్చి గౌరవించింది. మోడీ ప్రభుత్వం ఏర్పడి తరువాత ఈ వరసత్వాని మరింత ముందుకు తీసుకువెళ్ళింది. స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతత్వల కోసం పరితపించిన బాబాసాహెబ్ ప్రేరణ తో మోదీ ప్రభుత్వం సబ్ కా సాద్,సబ్ కా వికాస్ సబ్ కా ప్రయస్ సబ్ కా విశ్వాస్, నినాదంతో దేశ అభివృద్ధి కి ప్రజల సంక్షేమనికి నిబద్దమైంది. అన్ని వర్గాలకు సంపూర్ణ సాధికారత కల్పించేందుకు కృషి చేస్తుంది.నాడు అంబేద్కర్ సంకల్పించిన లక్ష్యల సాధనలో మోదీ సర్కార్ వేగంగా ముందుకు వెళ్తుంది.ఈ కార్యక్రమం లో జిల్లా కౌన్సిలర్ మెంబర్ బాబా పామ్, కార్యవర్గ సభ్యులు గునురి రమణ, సీనియర్ నాయకులు ముత్తారపు రత్తయ్య,గంజి వెంకటేశ్వర్లు, విశ్వనాధం,సిరిపురపు రాఘవులు.కుప్ప మాధవరావు,చెంద్రుగొండ వెంకటేశ్వర్లు, కణితి సోమరాజు,మల్లెల ప్రశాంత్,మడి శంకర్,తదితరులు పాల్గొన్నారు.





# రక్తదానానికి యువత ముందుకు రావడం అభినందనీయం...

## జిల్లా అడిషనల్ కలెక్టర్ చందర్ నాయక్..

కామారెడ్డి. ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్.కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్),అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో మొట్టమొదటిసారిగా రాష్ట్ర చరిత్రలో అంబేద్కర్ జయంతి సందర్భంగా 135 యూనిట్ల రక్తాన్ని సేకరించి ఆదర్శంగా నిలవడం జరిగింది అని కామారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ చందర్ నాయక్ తెలియజేశారు. రక్తదానం చేసిన రక్తదాతలకు ప్రశంస పత్రాలను అందజేసి అభినందించడం జరిగింది.రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవని మానవతా దృక్పథంతో రక్తదానానికి ముందుకు వచ్చిన రక్త దాతలకు,ఈ శిబిరం విజయవంతం చేయడానికి సహకరించిన డాక్టర్ బాలు,జమీల్ హైమాద్,శివాజీ లకు తలసేమియా పురస్కారాలను అందజేసి సన్మానించడం జరిగింది. ఈ శిబిరంలో పాల్గొని రక్తదాతలను అభినందించడమే కాకుండా రక్తదానం చేసిన ఎంఈఓ రామస్వామి,ఎస్సై వెంకటేశ్వర్లు ఎల్లారెడ్డి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నిజాం,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కపిల్ రెడ్డి లను ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.అంబేద్కర్ యువజన సంఘాల ప్రతినిధులకు అభినందనలు తెలియజేశారు.



# టియు జేఏసీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

వలిగొండ ఏప్రిల్ 14 ప్రజా గొంతుక ప్రతినిధివలిగొండ మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా టి యు జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంఘీశెట్టి క్రిస్టఫర్ మాట్లాడుతూ. భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందామని కొంతమంది మతోన్మాదులు రాజ్యాంగం మార్చే కుట్రలు చేస్తున్నారని. అలాంటి కుట్రల సాగనివ్వమని అన్నారు ఈ కార్యక్రమంలో. రాష్ట్ర కార్యదర్శి మంటి రమేష్ వలిగొండ మండల అధ్యక్షుడు గాజుల యాదగిరి. చేర్యాల సుగుణమ్మ పిట్టల విజయలక్ష్మి ఇంజ హేమలత.మంటి లింగయ్య గంధముల గోపాలు కానుకుంట్ల పుష్ప.గంధ మల్ల శ్రీనివాస్ ఏ స్వామి జోగు యాదయ్య. మెకానిక్ మల్లేష్. బి.ఎస్.పి నాయకులు చుక్క శ్రీకాంత్ గుండు కృష్ణ ఎడవెల్లి చందు సిపిఐ నాయకులు సుద్దాల సాయికుమార్.తదితరులు పాల్గొన్నారు





## రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి.

తెలంగాణ జనసమితి జిల్లా అధ్యక్షులు. కుంబాల లక్ష్మణ్ యాదవ్.

కామారెడ్డి ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్. కామారెడ్డి జిల్లా కెంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కఅంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన సందర్భంకుంబాల లక్ష్మణ్ యాదవ్ తెలంగాణ జనసమితి కామారెడ్డి జిల్లా అధ్యక్షులు

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

-ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ మాదిగ





ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధిడాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ధర్మ సాగర్ మండల కేంద్రంలో బొడ్డు శాంతి సాగర్ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. నిమ్మ సుదర్శన్ రెడ్డి బిజెపి జిల్లా నాయకులు, చోడ కుమార్ టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, గుర్రపు ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులురోండి రాజు ఎక్స్ ఎంపిటిసి,బొడ్డు లెనిన్ డిసిసిబి డైరెక్టర్, బొడ్డు ప్రతాప్ టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, నాగవెల్లి యుగంధర్ బిజెపి మండల పార్టీ నాయకులు కొలిపాక రమేష్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, సోంపల్లి అన్వేష్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు, చిలుక రాజు ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి, మాచర్ల బాబు విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు,బొడ్డు ప్రేమ్ రాజ్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, దంతూరి బాలరాజ్ టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, మద్రిపల్లి యాదగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులుబొడ్డ ప్రణయ్ ఎమ్మార్పీఎస్ మండల నాయక్, దార పేతురు, బొడ్డు చిన్న ప్రభుదాస్ నక్క ప్రవీణ్, పుట్ట జ్ఞానరాజ్, పుట్ట ప్రదీప్ కుమార్, కొట్టే శంకర్, నక్క శ్రీను, నక్క సిద్దు, జాలిగాపు సారయ్య, పుట్ట ప్రణయ్, గంగారపు శ్యామ్, గంగారపు జయరాజ్, గంగారపు అజిత్, గంగారపు సత్యం, సందెల సునీల్, చింత సిద్ధిక్, నక్క రమేష్, బొడ్డు రఘు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు





ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుమధిర మున్సిపాలిటీ 4వ వార్డ్ ఇల్లందులపాడు గ్రామ%శీ% లో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యం లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు..ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథి గా స్థానిక కాంగ్రెస్ నాయకులు బోడేపూడి గోపి పాల్గొని ప్రసంగించారు. గోపి మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి న్యాయ కోవిదుడు మొదటి న్యాయ శాఖ మంత్రిగా పని చేసి అందరికీ హక్కులు ప్రసాదించిన వారు అ%శీ%బేడ్కర్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో తాళ్లూరి రాధకుమార్ కోట గోపి మారేపోగు లాజర్ తాళ్లూరి భాస్కర్ (టీచర్ )కంటిపూడి నాగశేషు కోట నాగేశ్వర రావు కోట సుబ్బారావు తాళ్లూరి రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి.



ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెంజిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాచర్ల మండల కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షులు కొండా కౌశిక్ అధ్యక్షతన భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది.ఈ వేడుకల్లో పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి కొండా చరణ్ ముందుగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ ఇన్చార్జి శ్రీమతి గుర్రాల దుర్గ భవాని భద్రాచల నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి.చర్ల మండల ఇంచార్జ్ సామల ప్రవీణ్ చర్ల మండలం ఉపాధ్యక్షులు చెన్నం మోహన్ రావు మండల ప్రధాన కార్యదర్శి ఏకుల వెంకటేశ్వర్లు కార్యదర్శి నక్క సాంబయ్య కోశాధికారి పంబి కుమారి.పార్టీ మండల నాయకులు బోరా నాగలక్ష్మి.తోటమల్ల స్వామి పార్టీ శ్రేణులు. తదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



వలిగొండ ఏప్రిల్ 14 ప్రజా గొంతుక ప్రతినిధి వలిగొండ మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా స్థానిక ఎస్సై యుగంధర్ గౌడ్ మాట్లాడుతూ. రాజ్యాంగం గొప్పదని అన్నారు .ఐక్యవేదిక నాయకులు కోఆర్డినేటర్ సిరిపంగి స్వామి మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అంటూ మతోన్మాద శక్తులు రాజ్యాంగం మార్చే కుట్ర చేస్తున్నారని వారి ఆటలు సాగనివ్వమని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక నాయకులు సాయిని యాదగిరి. కూర శ్రీనివాస్.చిలుకూరి సత్తిరెడ్డి.నానాంచర్ల రమేష్.సంగిశెట్టి క్రిస్టఫర్ దుబ్బ దానయ్య పల్లెర్ల రామచందర్ జోగు అంజయ్య సల్వాద్రి మహేందర్. ఎల్లంకి మహేష్ ఎర్ర మహేష్ సుద్దాల సాయికుమార్ ఎడవెల్లి చందు. తదితరులు పాల్గొన్నారు



## జాతి గోడలు కూల్చిన యోధుడు... అంబేద్కర్



ప్రజాగొంతుక ప్రతినిధి,మహేశ్వరంచిక్కిరి.శ్రీకాంత్ మాట్లాడుతూ..... నేడు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నాం అంటే %-% బాబాసాహెబ్ ఇచ్చిన రాజ్యాంగమే ఆధారం.మనకు నేడు కలిగిన హక్కులు, సమానత్వం, స్వేచ్ఛ అన్నీ డా. బి.ఆర్. అంబేద్కర్ అనుసరించిన మార్గదర్శకాల ఫలితమే.మానవుడికి మానవుడు దాసుడు కాదు అని విప్లవాత్మకంగా ప్రకటించిన అంబేద్కర్. నాటి భిన్నత భావాల సమాజంలో సమానత్వ విత్తనం వేశారు.రాజ్యాంగ రూపకర్తగా%ౌ% స్వేచ్ఛకు అర్థం చెప్పిన మహానుభావుడు భారత రాజ్యాంగంలో వ్యక్తిగత స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి మూల సూత్రాలు ఆయన చేతివృత్తులు.అస్పృశ్యతను నిషేధించి, ప్రతి పౌరుడికి హక్కుల గౌరవాన్ని కల్పించిన దార్శనికుడు.స్త్రీల సమానత్వానికి బడుగు వాణీ,హిందూ కోడ్ బిల్లుతో విడాకులు, వారసత్వ హక్కులు, విద్య హక్కులను చట్టబద్ధం చేసి మహిళలకు న్యాయం అందించాడు.జాతి గోడలు కూల్చిన యోధుడులిమహాడ్, కాలార్ వంటి సత్యాగ్రహాలు సామాజిక చైతన్యానికి నాంది పలికాయి.మతం మనిషిని మానవతా దృష్టితో చూడాలనే సందేశాన్ని సమాజంలో నాటాడు.విద్యే శక్తి అన్న సందేశంతో మార్పు తెచ్చిన స్ఫూర్తి,పాఠశాలలు, కళాశాలలు స్థాపించి విద్య ద్వారా సామాజిక చైతన్యాన్ని కలిగించాడు.ఆర్థిక పరిపక్వతకు అడుగులేసిన ఆర్థిక నిపుణుడు, ఆర్.బి.ఐ స్థాపనలో కీలక పాత్ర పోషించి, ఆర్థిక స్వాతంత్ర్యానికి గీతలేశాడు.అంబేద్కర్ స్వప్నించిన భారతం అంటే జాతి, మతం, లింగ భేదాలు లేని సమాజం అది సాధ్యమవుతుంది.మనం ఒక్కోరోజు ఆయన సిద్ధాంతాలను పాటించాలి.బాబాసాహెబ్ ఆలోచనలు నేటికీ సజీవం.సమాజంలో ఆయన చేసిన సేవలు విస్తృత పరచి చైతన్యం కలిగించండి.మార్పుకు మూలం అవ్వాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ...జై భీమ్! జై భారత్'!

## 134వ జయంతి శుభాకాంక్షలు తెలియజేసిన కార్తీక్ రెడ్డి



మనసాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)తరతరాలకు స్ఫూర్తినిచ్చే దార్శనికత కలిగిన నాయకుడికి గర్వంగా మరియు కృతజ్ఞతతో ఆ మహనీయుని జన్మదినం జరుపుకుందాం. ప్రజలందరికి భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారి 134 వ జయంతి శు భాకాంక్షలు.. ఎ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధి రాజేంద్రనగర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తాలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 134 వ జయంతిని పురస్కరించుకొని ఆ మహనీయుని విగ్రహానికి పూలమాలవేసి జయంతి నివాళులర్పించిన రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి ఆమహనీయుని స్మరించుకుంటూ మాటల్లో అమూల్యమైన ఉపన్యాసం.."ఆశయాలను ఆచరణలో పెడితే మానవుడే మహనీయుడు అవుతాడు" అనడానికి నిదర్శనం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ న్యాయవాది, ఆర్థిక వేత్త, రాజనీతిజ్ఞుడు, సంఘసంస్కర్త మరియు రాజ్యాంగ నిర్మాత డా: బాబా సాహెబ్ అంబేద్కర్ .,.ఈ కార్యక్రమంలో మాజీ శాసన మండలి సభ్యులు స్వామి గౌడ్ రాజేంద్రనగర్ అంబేద్కర్ జయంతి కమిటీ అధ్యక్షులు,సభ్యులు, అత్తాపూర్ డివిజన్ అధ్యక్షులు పోరెడ్డి ధర్మారెడ్డి సీనియర్ నాయకులు డి. రమేష్ ముదిరాజ్, జే. చిత్తారి, పచ్చ శ్రీనివాసులు,.నోముల రాము యాదవ్, మైసిరెడ్డి, అక్కెం రఘు యాదవ్, నాయకులు కార్యకర్తలు, అన్ని అనుబంధ సంఘాల పెద్దలు, మహిళా నాయకురాళ్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## భావితరాలకు ఆదర్శ ప్రాయుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మంచే పాండు యాదవ్



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో అంబేద్కర్ జయంతి వేడుకలు... ఘనంగా నిర్వహించడం జరిగింది... ఈ యొక్క కార్యక్రమంలో... పిఎస్సిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్, మాజీ సర్పంచ్ మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు.. కావలి దశరథ, మాజీ సర్పంచ్ బండారి లావణ్య లింగం ముదిరాజ్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు. మహేశ్వరం రాజేష్, మాజీ వార్డు సభ్యులు గాజులపల్లి నరసింహ, మాజీ వార్డు సభ్యులు బూర్గుల రాజు, మాజీ వాట్సాప్ లో గణపురం మహేందర్ ముదిరాజ్,టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు అయిలా.శివకుమార్ గౌడ్, కుండే కుమార్, అమీర్పేట్ లక్ష్మణ్,కమల్ ఖాన్, తోట్ల ప్రశాంత్, బూర్గుల నరేష్, డప్పు యాదయ్య, చెవిటి కుమార్,జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ ఈ యొక్క కార్యక్రమంలో.. చిన్నల్లు పెద్దలు యువకులు ఈ యొక్క జయంతి వేడుకలలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది



## నీ సినిమా చూడటం కంటే బిర్యానీ ఆర్డర్ పెట్టుకొని తినడం బెటర్!

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెంజిల్లా

ఈ మధ్య కాలంలో పాన్ ఇండియా సినిమాల హవా నడుస్తుంది. పెద్ద సినిమాలు పాన్ ఇండియా రేంజ్ లో ప్రేక్షకులను ఆకట్టుకుంటుంటే.. మరికొన్ని సినిమాలు చిన్న కథలతో తెరకెక్కి ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. రీసెంట్ గా విడుదలైన ఓ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది.రీసెంట్ గా చాలా సినిమాలు థియేటర్స్ లో విడుదలై ప్రేక్షకులను మెప్పిస్తున్నాయి. చిన్న పెద్ద సినిమాలు అనే తేడా లేకుండా వరుసగా సినిమాలు చేసి ప్రేక్షకులను మెప్పిస్తున్నాయి. కొన్ని సినిమాలు పాన్ ఇండియా రేంజ్ లో విడుదలై ప్రేక్షకులను ఆకట్టుకుంటుంటే మరికొన్ని సినిమాలు చిన్న సినిమాలుగా విడుదలై మంచి విజయాలను అందుకుంటున్నాయి. ఇదిలా ఉంటే కొన్ని సినిమాలు భారీ అంచనాల మధ్య విడుదలై ప్రేక్షకులను నిరాశపరుస్తున్నాయి. ఇక ఒక సినిమా విడుదలైతే వెంటనే సినిమా రివ్యూలు రాసేస్తున్నారు. ప్రేక్షకులు సినిమా రివ్యూలు చూసి సినిమాల పై అంచనాలకు వస్తున్నారు. ఇదిలా ఉంటే తాజాగా ఓ సినిమా గురించి నెటిజన్ నెగిటివ్ కామెంట్స్ చేశాడు. ఆ కామెంట్స్ కు హీరో అదిరిపోయే రిప్లే ఇచ్చాడు. నీ సినిమా చూడటం కంటే బిర్యానీ తినడం బెటర్ అని ఓ నెటిజన్ కామెంట్ చేశాడు.ఆ సినిమా ఏదంటే.. యాంకర్ ప్రదీప్ మాచిరాజు ఎన్నో టీవీ షోలకు యాంకర్ గా చేసి పాపులర్ అయ్యాడు. ఇప్పుడు హీరోగా మారి సినిమా చేస్తున్నాడు ప్రదీప్. 3ఇప్పటికే 30 రోజుల్లో ప్రేమించడం ఎలా అనే సినిమాలో నటించాడు. ఈ సినిమా మంచి టాక్ ను సొంతం చేసుకుంది. ఇక ఇప్పుడు అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఈ సినిమాకు పాజిటివ్ టాక్స్ వస్తున్నాయి. అయితే ఈ సినిమా గురించి తాజాగా ఓ నెటిజన్ నెగిటివ్ కామెంట్ చేశాడు..ఓ నెటిజన్స్ ప్రదీప్ సినిమా గురించి స్పందిస్తూ.. "ప్రదీప్ కోసం మూవీకి వెళ్దాం అనుకున్నా, కానీ ఆ రివ్యూస్ చూశాక నా డబ్బులు వేస్ట్ చేయాలనుకోవట్లేదు. మంచిగా అదే పైసలతో బిర్యానీ ఆర్డర్ చేసి నెట్‌ఫ్లిక్స్‌లో కోర్ట్ సినిమా చూసుకుందాం' అని రాసుకొచ్చాడు. ఈ పోస్ట్ పై హీరో ప్రదీప్ మాచి రాజు స్పందించాడు. "ఏం పర్లేదు భయ్యా ఒకసారి ట్రై చెయ్.. సరదాగా నవ్వుకొని వచ్చేయ్.. చూశాక చెప్పు భయ్యా బిర్యాని కూడా నేనే పంపిస్తా" అని ఫన్నీగా రిప్లే ఇచ్చాడు. ఈ పోస్ట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది

## డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు



( ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి! ఉప్పరగొని లింగస్వామి మునుగోడు ) మునుగోడు నియోజకవర్గంలోని గట్టుప్పల మండలం వెల్మకన్నె గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిపించారు. భీమనపల్లి రమేష్. భీమనపల్లి నరసింహ. తలకోల గోపాల్ రెడ్డి. చాపల మారయ్య. కంపే దుర్గయ్య. రావుల ఎల్లప్ప. ఎస్.కె నూర్ మహమ్మద్. రావుల పర్వతాలు. రావుల రమేష్. తదితరులు పాల్గొన్నారు.

# భారతరత్న డాక్టర్‌బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి

ప్రజా గొంతుక ఏప్రిల్ 14 డివిజన్ ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ ఖిల్లా నల్గొండ



అంటరానితనం, సామాజిక వివక్షకు గురవుతున్న వర్గాలకు సమానవాటా కోసం, సామాజిక న్యాయం కోసం, తన జీవితకాలం పోరాడిన దార్శనికుడు డాక్టర్. బాబా సాహెబ్ అంబేద్కర్-బాబాసాహెబ్ అనుసరించిన ఆశయాలు, కార్యాచరణ మహోన్నతమైనవి - డా. బీఆర్ అంబేద్కర్ దార్శనికత మూలంగానే తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు రాజ్యాంగబద్ధంగా సాధ్యమైందని-సబ్బండ వర్గాలకు సంక్షేమ కార్యక్రమాలను డా.అంబేద్కర్ స్ఫూర్తితోనే కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ సర్కార్ ప్రవేశపెట్టి పకడ్బందీగా అమలు చేసింది -కేసీఆర్ సర్కార్ ఎస్సీ, ఎస్టీల విద్యాభివృద్ధి కోసం ప్రత్యేక గురుకులాలను ఏర్పాటు-హైదరాబాద్ నగరంలో హుస్సేన్ సాగర్ నడిబొడ్డున 125 అడుగుల ఎత్తయిన అంబేద్కర్ విగ్రహాన్ని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కేసీఆర్ సర్కార్ ఆవిష్కరిణ -భారత రత్న, రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,మాజీ దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్అంటరానితనం, సామాజిక వివక్షకు గురవుతున్న వర్గాలకు సమానవాటా కోసం, సామాజిక న్యాయం కోసం, తన జీవితకాలం పోరాడిన దార్శనికుడు డా. బాబా సాహెబ్ అంబేద్కర్ అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,మాజీ దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ కొనియాడారు. సోమవారం దేవరకొండ పట్టణంలోని బస్ స్టాండ్ వద్ద భారత రత్న, రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ......కుల వివక్షకు తావులేకుండా అత్యున్నత విలువలతో కూడిన లౌకిక, గణతంత్ర, ప్రజాస్వామిక దేశంగా భారతదేశాన్ని తీర్చిదిద్దేందుకు బాబాసాహెబ్ అనుసరించిన ఆశయాలు, కార్యాచరణ మహోన్నతమైనవని అన్నారు. డా. బీఆర్ అంబేద్కర్ దార్శనికత మూలంగానే తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు రాజ్యాంగబద్ధంగా సాధ్యమైందని తెలిపారు. సబ్బండ వర్గాలకు సంక్షేమ కార్యక్రమాలను డా.అంబేద్కర్ స్ఫూర్తితోనే కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ సర్కార్ ప్రవేశపెట్టి పకడ్బందీగా అమలు చేసిందని గుర్తు చేశారు.గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పరిపుష్టం చేసి, సబ్బండ వర్గాల ఆత్మగౌరవాన్ని నిలబెట్టడం కోసం కేసీఆర్ సర్కార్ ప్రాధాన్యతాక్రమంలో అమలు చేసిందని ఆర్థిక సామాజిక విధానాలలో బాబాసాహెబ్ ఆశయాలు ఇమిడి ఉన్నాయని తెలిపారు. దళితుల అభివృద్ధికోసం వారి జనాభా నిష్పత్తి ప్రకారం ప్రత్యేక ప్రగతినిధి ( ఎస్సీ సబ్ ప్లాన్) చట్టాన్ని కేసీఆర్ సర్కార్ ఏర్పాటు చేసిందన్నారు. దళిత పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడానికి కేసీఆర్ సర్కార్ అమలు చేసిన టీఎస్ ప్రైడ్ కార్యక్రమం సత్ఫలితాలను ఇచ్చిందని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు నెలకొల్పే దళిత పారిశ్రామిక వేత్తలకు కేసీఆర్ సర్కార్ పావలా వడ్డీకే రుణాలందించిందని అన్నారు. కేసీఆర్ సర్కార్ ఎస్సీ, ఎస్టీల విద్యాభివృద్ధి కోసం ప్రత్యేక గురుకులాలను ఏర్పాటు చేసిందని ఆయన గుర్తు చేసుకున్నారు. కేసీఆర్ సర్కార్ దళితుల పక్షపాతి అన్నారు. అంతేకాకుండా, తెలంగాణ రాష్ట్ర సెక్రటేరియట్ కు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరును కేసీఆర్ సర్కార్ పెట్టిందని అన్నారు. దళితుల అభ్యున్నతి కోసం పాటుపడి దేశానికే దిక్సూచిగా మారిందని ఆయన తెలిపారు. భారత దేశ స్వపరిపాలన ఆదర్శంగా నిలవాలనే లక్ష్యంగా డా. బాబా సాహెబ్ అంబేద్కర్ దేశ రాజ్యాంగాన్ని తీర్చిదిద్దారని ఆయన పేర్కొన్నారు.ముందుచూపుతో బాబా సాహెబ్ అంబేద్కర్, రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు సాధ్యమైందని అయన పునరుద్ఘాటించారు.అంబేద్కర్ ఆశయాలను తెలంగాణ తొలి ప్రభుత్వం, దళిత బంధు సహా పలు పథకాల రూపంలో అమలు చేసిందని అయన తెలిపారు.హైదరాబాద్ నగరంలో హుస్సేన్ సాగర్ నడిబొడ్డున 125 అడుగుల ఎత్తయిన అంబేద్కర్ విగ్రహాన్ని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కేసీఆర్ సర్కార్ ఆవిష్కరించడం జరిగింది అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చరిత్రలో అంబేద్కర్ నిజమైన అస్తిత్వాన్ని మాయం చేసింది కాంగ్రెస్ పార్టీ - శ్రీరాములు అందెల

కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ ని అడుగడుగునా అవమానించింది - శ్రీరాములు అందెల-రాజ్యాంగాన్ని మార్చే శక్తి ఎవరికీ లేదు - శ్రీరాములు అందెల

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా మాత్రమే కాకుండా సామాజిక సమానత్వం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత నాయకుడని కొనియాడారు. చరిత్రలో అంబేద్కర్ నిజమైన అస్తిత్వాన్ని మాయం చేసింది కాంగ్రెస్ పార్టీ అని, అంబేద్కర్ ప్రగతిశీల ఆలోచనలు, సంఘంలో సమానత్వం, సర్వస్వ న్యాయాన్ని స్థాపించాలన్న లక్ష్యాలను నెహ్రూ నేతృత్వంలో పనిచేసిన కాంగ్రెస్ పాలకులు రెండుసార్లు బాబాసాహెబ్ ను అలంకరించకుండా అర్ధరహిత నిర్ణయాలతో ఆయన ప్రాముఖ్యతను తక్కువ చేశారని, అడుగడుగునా కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ అవమానించారని గుర్తు చేశారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం మార్చే శక్తి ఎవరికీ లేదని అబద్ధపు ప్రచారాలతో కాంగ్రెస్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో అంబేద్కర్ ఆశయాలు సాకారం అవుతున్నాయని, నాడు 1990లో వీపీ సింగ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ కి భారతరత్న ఇస్తే...నేడు నరేంద్ర మోదీ పార్లమెంటులో అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టించారు, అదేవిధంగా ఢిల్లీ తో పాటు అంబేద్కర్ ఉన్న ఐదు ప్రాంతాలను పంచ తీర్థ పేరుతో అభివృద్ధి చేశారని కొనియాడారు. యువత బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనలను తెలుసుకొని సమాజసేవలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కోలన్ శంకర్ రెడ్డి, సీనియర్ నాయకులు సామ సంజీవరెడ్డి, జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు గుర్రం మల్లారెడ్డి, కార్పొరేషన్ మాజీ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, నవారు శ్రీనివాస్ రెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చిత్రం శ్రీనివాస్, కుంటి భాస్కర్, కొంతం సంపత్ రెడ్డి, కళ్లెం లక్ష్మారెడ్డి, జోరాల ప్రభాకర్, రేసు నరసింహారెడ్డి, జగదీశ్వర్ రాజు, సాయి సంతోష్, సైదులు, పద్మజ, నర్మదా, దేశపాక జగన్, మహేందర్ రెడ్డి, మంగాపతి నాయక్, జి మల్లేష్, రావుల మల్లేష్, జంగారెడ్డి, క్యారగారి అరవింద్, బంగారు రాజ్ కుమార్, ఏ.శ్రీనివాస్, ప్రవీణ్ గౌడ్, రాజ్ కుమార్, బి శంకర్ రెడ్డి, సింగయ్య, మల్లెల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం ప్రమాదానికి కారణమైన మైనర్లు....

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



పోలీస్ శాఖ వారు మైనర్ డ్రైవింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి...మధిర పట్టణంలోని పివిఆర్ కళ్యాణ మండపం సమీపంలో తునికిపాడు గ్రామానికి చెందిన ఇద్దరు మైనర్లు డ్రైవింగ్ వల్ల అతివేగంగా ముందు పోతున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడం వల్ల వాహనదారుని కాలు విరిగినట్లు సమాచారం.పోలీస్ శాఖ వారు పలుమార్లు చెప్పినప్పటికీ మైనర్లు వాహనాలు నడపడం ప్రమాదాలకు గురికావడం జరుగుతునే ఉన్నాయి ఇప్పటికైనా అధికారులు ప్రతిరోజు ప్రత్యేక ద్రుష్టి సారించి మైనర్ వాహన డ్రైవర్ల పై కఠిన చర్యలు తీసుకొని ప్రమాదాలకు జరగకుండా చూడాలని వాహనదారులు అధికారులను వేడుకుంటున్నారు.

## జైభీమ్... జైభీమ్ అంటూ నినాదించిన కిచ్చెన్న

- అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి: లక్ష్మారెడ్డి
- తుక్కుగూడ బస్టాండ్ చౌరస్తాలో భీమ్ రావ్ కు ఘననివాళి

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి. శ్రీకాంత్)



డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఇవాళ అంబేద్కర్ 136వ జయంతి సందర్భంగా తుక్కుగూడ బస్టాండ్ చౌరస్తాలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు కేఎల్ఆర్.ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... భారత రాజ్యాంగం వల్లే బడుగు, బలహీన వర్గాలకు రిజర్వేషన్ ఫలాలు అందుతున్నాయని కొనియాడారు.ఆ మహనీయుడు రాసిన సంవిధాన్ వల్ల దేశంలో స్వేచ్ఛ, సమానం, సౌభ్రాతృత్వం వెల్లు విరుస్తున్నాయని గుర్తు చేశారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చే కుట్రను బీజేపీ, ఆర్ఎస్ఎస్ చేస్తోందని కిచ్చెన్నగారు ఆరోపించారు.భీమ్ రావ్ కలలు కన్న దేశం కోసం జైబాపు, జైభీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ అగ్రనాయకత్వం భుజానికి ఎత్తుకుందని గుర్తు చేశారు.దేశ విచ్ఛిన్నకర శక్తులు, మత విద్వేషాలు రెచ్చగొట్టే వారిపై కాంగ్రెస్ కఠినంగా వ్యవహరిస్తోందని కేఎల్ఆర్ అన్నారు.జైభీమ్.. జైభీమ్ అంటూ కేఎల్ఆర్ నినాదించటంతో కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త ఉత్సహం వచ్చింది.ఈ కార్యక్రమంలో తుక్కుగూడ, కందుకూరు, మహేశ్వరం కాంగ్రెస్ నేతల సహా నియోజకవర్గ మాజీ ప్రజాప్రతినిధులు, మహిళా, ఎస్సీ, ఎస్టీ, బీసీ విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మల్లన్న బీరప్పల విగ్రహ ప్రతిష్ట,

ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రామచంద్రపురం ఏప్రిల్ 14,







తెల్లాపూర్ గ్రామంలో ఘణంగా మల్లన్న, బీరప్పాలా విగ్రహ ప్రతిష్టపన,జాతర అంగరంగ వైభవంగా కుర్మ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బి ఆర్ ఎస్ పార్టీ మాజీ మంత్రి శ్రీ తన్నీరు హరీష్ రావు విచ్చేసారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ , రాష్ట్ర కుర్మ సంఘం సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ క్యామ మల్లేశం , తెల్లాపూర్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ శ్రీ లలితా సోమిరెడ్డి , కార్పొరేటర్లు మెట్టు కుమారు యాదవ్, పటాన్చెరువు బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ రెడ్డి , కొలను బాల్ రెడ్డి మాజీ కార్పొరేటర్ తొంటా అంజయ్య, తెల్లాపూర్ మున్సిపాలిటీ బి ఆర్ఎస్ ప్రెసిడెంట్ రాగం దేవయ్యా యాదవ్ , మాజీ కౌన్సిలర్లు, మాజీ కోఆప్షన్ నెంబర్లు, కురుమ సంఘం అధ్యక్షులు మరియు ముఖ్య నాయకులు వివిధ పార్టీల నాయకులు గ్రామ పెద్దలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని.డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన , అదనపు కలెక్టర్ చందర్ జిల్లా గ్రంథాలయ శాఖ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి.

కామారెడ్డి ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్.



భారత రత్న బాబా సాహెబ్ డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధన కోసం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అడుగులు వేస్తుందని, ఎస్సీ వర్గీకరణతో మూడు దశాబ్దాల పోరాట ఆకాంక్షలు నెరవేర్చడమేనని అదనపు కలెక్టర్ చందర్ నాయక్ అన్నారు. సోమవారం డా. బి ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా కామారెడ్డి మున్సిపల్ పరిధి కేంద్రంలోని జిల్లా , అదనపు కలెక్టర్ చందర్ నాయక్ జిల్లా గ్రంధాలయ శాఖ చంద్రకాంత్ రెడ్డి తో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం షెడ్యూలు కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జయంతి ఉత్సవ కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలతో అలంకరించి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు అంబేద్కర్ ఆశయల సాధనకు కృషి చేసి,ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలన్నారు. అందరికీ న్యాయం జరిగేలా అంబేద్కర్ ఆలోచనల స్ఫూర్తితో ముందుకు సాగుతున్నారని, అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే నేడు తాము రిజర్వేషన్ ఫలాలు పదవులను అనుభవిస్తున్నామని చెప్పారు. ఆయన చూపిన మార్గంలో మనమంతా ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారిని రజిత, ఈ.డి ఎస్ సి కార్పొరేషన్ దయానంద్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ప్రేమ్ కుమార్,.... బహుజన సంఘ నాయకులు కొత్తపల్లి మల్లయ్య పాల్గొన్నారు.

# సమసమాజ నిర్మాణమేకాంగ్రెస్ లక్ష్యం: కె.ఎల్.ఆర్

రాజ్యాంగబద్దంగానే ఎస్సీ వర్గీకరణ చేశారు. దళితుడి ఇంట్లో సన్నబియ్యం- సహపంక్తి భోజనం

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)



పేదోడు కూడా కడుపునిండా అన్నం తినేలా సన్నబియ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందన్నారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి.ఇవాళ తుక్కుగూడ మున్సిపాలిటీ మంకాల్ గ్రామంలో దళిత నాయకుడు కప్పల రాజు ఇంట్లో లక్ష్మారెడ్డి సన్నబియ్యం- సహపంక్తి భోజనం చేశారు.సమసమాజం నిర్మాణం- సమాన విద్య- సామాజిక న్యాయం అంబేద్కర్ ఆశయ సాధనకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.సీఎం రేవంత్ రెడ్డి , మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆలోచనతోనే సన్నబియ్యం పేదోడికి అందుతుందన్నారు కేఎల్ఆర్.గత పదేళ్లల్లో కనీసం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేని బీఆర్ఎస్ నాయకులు... ఏడాదిలోనే రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం ఇస్తుంటే విమర్శలు చేయటం తగదన్నారు.ఎస్సీ వర్గీకరణతోనే ఆయా ఉపకులాలకు న్యాయం జరుగుతుందన్నారు కిచ్చెన్నగారు.ఇవాళ్టి నుంచి ఎస్సీ వర్గీకరణ అమలుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు.అంబేద్కర్ జయంతి సందర్భంగా దళిత నాయకుడు రాజు ఇంట్లో సహపంక్తి భోజనం చేయటం సంతోషమన్నారు కేఎల్ఆర్.అంతకు ముందు మంకాల్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు కిచ్చెన్న సహా కాంగ్రెస్ నేతలు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెట్ కమిటీ సభ్యులు, మహిళ నాయకురాళ్లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ సెల్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతివేడుకలలో.పారిజాతనర్సింహారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల బాలాపూర్, బడంగ్ పేట్ లలో భారతరత్న డా. బి ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి సందర్భంగా మాజీ మేయర్ మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించి స్వేచ్ఛ సమానత్వం కోసం పాటుపడిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు అలాంటి మహనీయుని మనం ప్రతిరోజు స్మరించుకునే అవసరం ఉందని ఎన్నో ఏళ్లుగా పెండింగ్ ఉన్న ఎస్సీ వర్గీకరణను చట్టం చేసే దిశగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అడుగులు వేయడం జరిగిందని, అదేవిధంగా బడుగు బలహీన వర్గాలకు సంబంధించిన బిసి రిజర్వేషన్లు సైతం తీసుకువచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అనే విధంగా పరిపాలించడం జరుగుతుందని అన్నారు. ఆ మహనీయుడు రాసిన రాజ్యాంగం మార్చే కుట్ర చేస్తున్న బిజెపి పార్టీపై మనందరం పోరాటం చేయాల్సిన అవసరం ఉందని అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన జై బాపు జైభీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, గుడెపు ఇంద్రసేన, నేనవత్ బాలు నాయక్ నాయకులు సుభాన్ యాదవ్, బలింగని జంగయ్య, క్యారగరి శ్రీధర్, గట్టు బాలకృష్ణ, బొల్లపల్లి కుమార్, టేకుల శశిధర్ రెడ్డి, పుట్టగల్ల జగన్, సుర్ణగంటి విజయ్, సిరిగని సాయి, టేకుల సుధాకర్ రెడ్డి, జెల్ల రమేశ్ గౌడ్, రాము గౌడ్, తిరుమల్, ఇక్కే శ్రీనివాస్, నిరుడు శ్రీరాములు, ఉమేష్, అమృత నాయుడు, మనోహర్, భాను తదితరులు పాల్గొన్నారు.




# వలిగొండలో అంబేద్కర్ 134వ.జయంతి వేడుకలు

వలిగొండ ఏప్రిల్ 14 ప్రజా గొంతుక ప్రతినిధి

వలిగొండ మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను పాత్రికేయులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రభ పడమటి దామోదర్ రెడ్డి ఆంధ్రజ్యోతి దూలం శ్రీనివాస్ ఈనాడు పలుసం మైసయ్య గౌడ్.. కోనపురి శ్రీశైలం సురేష్ పోలే పాక బిక్షపతి రాగిరు మల్లేష్ బాలరాజ్ సంగిశెట్టి క్రిస్టఫర్. తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం.

భారత రాజ్యాంగ పితా అంబేద్కర్, భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన సం.. 1950 జనవరి 26న,



– మన భారత రాజ్యాంగం ఆమోదం తెలిపిన 1949 నవంబర్ 26న, మన భారత రాజ్యాంగం తయారు చేయడానికి( 2 సంవత్సరాల 11 నెలల 18 రోజుల కాల వ్యవధి పట్టింది), గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 (ప్రజా గొంతుక ):బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి మహనీయుడు డాక్టర్. బి.ఆర్.అంబేద్కర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన...ఎన్ హెచ్ పి ఎస్ జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ ప్రపంచ మేధావి భారతరత్న బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మహానీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 134వ జయంతి సందర్భంగా అంబేద్కర్ చౌక్ నందు పెద్ద ఎత్తున పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దామని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా గొంగళ్ళ రంజిత్ కుమార్ మాట్లాడుతూమహనీయుడు భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ మహారాష్ట్రలో రత్నగిరి జిల్లా అంబవాడ గ్రామంలో ఏప్రిల్ 14, 1891న జన్మించారని, భారత స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో ఆయన చేసిన కృషి మరియు అపారమైన పోరాటం కారణంగా అనేక సంవత్సరాలుగా అనేక మంది వ్యక్తులకు స్ఫూర్తిదాయకంగా నిలిచారని, ఆయన ఒక సామాజిక సంస్కర్త, భారతీయ న్యాయవాది, ఆర్థికవేత్త, రాజకీయ నాయకుడు మరియు దేశ చరిత్రలో అత్యంత ప్రభావవంతమైన వ్యక్తులలో అంబేద్కర్ ఒకరని, చట్టపరమైన పత్రం వెనుక మనస్సు ఉన్నందుకు డాక్టర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ పితామహుడిగా ప్రసిద్ధి చెందారని తెలిపారు.న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా, రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహనీయుడు డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూనే దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు అంబేద్కరని, దేశంలో అన్ని మతాలు, తెగలు, దళితులు, గిరిజనులు, వెనుకబడిన కులాలు తదితర వర్గాలకు సమ న్యాయం జరిగేలా, వారి హక్కులకు భంగం వాటిల్లకుండా ఉండేందుకు, సార్వభౌమాధికారాన్నిదక్కించుకొనేందుకు వీలుగా ప్రత్యేకంగా అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రూపొందించారని చెప్పారు. నేడు ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని యావత్ భారతావని ఆయన దేశానికి అందించిన సేవలను మనమందరం గుర్తుంచుకొని అంబేద్కర్ ఆశయాలను కొనసాగించి ఆయన అడుగు జాడల్లో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా నాయకులువెంకట్రాములు,రంగస్వామి, జమ్మన్న,జిల్లా కార్యదర్శి లవన్న,గద్వాల పట్టణ నాయకులు గౌని శ్రీనివాస్ యాదవ్, కార్తీక్, నాగరాజు,ధరూర్ మండల అధ్యక్షులు నెట్టెంపాడు గోవింద్,మల్దకల్ మండల అధ్యక్షులు విష్ణు, గట్టు మండల అధ్యక్షుడు బలరాం నాయుడు,మండల కార్యదర్శులు రాము,కృష్ణ, మండల ఉపాధ్యక్షులు నజుముల్లా,ప్రేమ్ రాజ్, మునెప్ప, మరియు నాయకులు అవనిశ్రీ, కృష్ణ,మల్దకల్, వెంకటేష్,నాగేష్, భూపతి నాయుడు, స్వామి, లక్ష్మన్న, రేణప్ప, కేపీ.రామకృష్ణ, ఇస్మాయిల్, గోపాల్లు తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరం మండల కేంద్రంలో.... ఎమ్మార్పీఎస్.. ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)



తరతరాలకు స్ఫూర్తినిచ్చే దార్శనికత కలిగిన నాయకుడికి గర్వంగా మరియు కృతజ్ఞతతో ఆ మహనీయుని జన్మదినం జరుపుకుందాం. ప్రజలందరికి భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134 వ జయంతి శుభాకాంక్షలు.. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలో పరిధి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతిని పురస్కరించుకొని ఆ మహనీయుని విగ్రహానికి పూలమాలవేసి జయంతి నివాళులర్పించిన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు ఈ సందర్భంగా మహనీయుని స్మరించుకుంటూ మాటల్లో అమూల్యమైన ఉపన్యాసం.."ఆశయాలను ఆచరణలో పెడితే మానవుడే మహనీయుడు అవుతాడు" అనడానికి నిదర్శనం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ న్యాయవాది, ఆర్థిక వేత్త, రాజనీతిజ్ఞుడు, సంఘసంస్కర్త మరియు రాజ్యాంగ నిర్మాత డా: బాబా సాహెబ్ అంబేద్కర్ .,.ఈ సందర్భంగా ఆ మహనీయుని ఆశయాలను స్మరించుకుంటూ ఆయన అడుగుజాడల్లో నడుద్దాం. రాజ్యాంగాన్ని సంరక్షించుకుందాం.తాడిత పీడిత వర్గాలకు... బడుగు బలహీన వర్గాలకు బాసటగా నిలిచిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు.,.. అదేవిధంగా ప్రపంచ విజ్ఞాన శిఖరం. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 32 డిగ్రీలు కలిగి ఉన్నటువంటి ఏకైక మహోన్నత విజ్ఞాన సర్వస్వం అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గట్టగాళ్ళ ప్రశాంత్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మహేశ్వర మండల ఇన్చార్జి బక్కని రవి మాదిగ, ఎమ్మార్పీఎస్ మహేశ్వర మండల అధ్యక్షుడు ఎర్ర గణేష్ మాదిగ, ఎమ్మెస్ పి మండల అధ్యక్షుడు ఎర్ర కృష్ణ మాదిగ ,అర్జున్ మాదిగ , అశోక్ మాదిగ, భాస్కర్ మాదిగ, రమేష్ మాదిగ, ఆంజనేయులు మాదిగ, ఎర్ర రాజు మాదిగ, సుధాకర్ మాదిగ, తొంట రవి మాదిగ,ఎర్ర యాదగిరి మాదిగ,మహేంద్ర మాదిగ, కృష్ణ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి.

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):




చండూరు మండల కేంద్రంలో నేరుమట గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలలో సిఐటియు జిల్లా నాయకులు జెర్రిపోతుల ధనంజయ సోమవారం నేర్మ ట,గ్రామంలో అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ భారత రాజ్యాంగ పితామహుడు అని దేశంలో పేద ,బడుగు, బలహీన వర్గాల రిజర్వేషన్లు కచ్చితంగా ఉండాలని రాజ్యాంగ ముసాయిదాలో చేర్చిన వ్యక్తి అంబేద్కర్ అని ఆయన కొనియాడారు. ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా స్వేచ్ఛ రాజకీయ ఫలాలు అందుకునేలా తీర్చిదిద్దారన్నారు .విద్య, వైద్యం ఉద్యోగాలు ప్రభుత్వ పథకాల్లో రిజర్వేషన్లు ఉన్నాయని కాబట్టి చాలా మంది అభివృద్ధి ఫలాలు అందుకుంటారని ఆయన అన్నారు .దీర్ఘ దృష్టితో దేశ భవిష్యత్తును ఊహించి ,రాజ్యాంగాన్ని రూపొందించి రాజ్యాంగాన్ని రూపొందించిన రూపశిల హక్కుల అంబేద్కర్ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ .వెంకటయ్య ఎస్ .శేఖర్ ,శ్రీహరి కృష్ణయ్య ఏ ,కృష్ణయ్య ,ధనయ్య ,స్వామి ,యాదయ్య, లక్ష్మయ్య ,ఆర్. శ్రీను వెంకటయ్య ,భిక్షం ,ఎం. యాదయ్య ఆర్ ,యాదయ్య ,కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజా గొంతుక

మంగళవారం 15 ఏప్రిల్ 2025

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ జడ్పీటిసి బానోతు కొండ

ప్రజా గొంతుక న్యూస్//బోనకల్ ప్రతినిధి మంద అశోక్





బోనకల్ మండల కేంద్రంలో ఎస్సీ కాలనీకి చెందిన అంతోటి రామారావు-లక్ష్మి దంపతుల కుమార్తె అంతోటి తిరుపతి రాణి రంజిత్ కుమార్ నూతన వధూవరులను ఆశీర్వదించిన బోనకల్ మండల మాజీ జడ్పీటిసి సభ్యులు బానోత్ కొండ ఈ సందర్భంగా నూతన వధూవరులకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా బానోత్ కొండ మాట్లాడుతూ నూతన వధూవరులు ఇద్దరూ అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని నూతన వధూవరులను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మంద హైమావతి టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ నాయకులు తేళ్లూరి రమేష్ అంతోటి రాంబాబు అంతోటి ముత్తుస్వామి ఎమ్మార్పీఎస్ ఖమ్మం జిల్లా నాయకులు మంద అశోక్ (ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్) బానోత్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధార్థ యువజన సంఘం ఆధ్వర్యంలో... అంబేద్కర్ జయంతి వేడుకలు

నివాళులర్పించిన ఎమ్మార్పీఎస్ నాయకులు అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు.
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లామహేశ్వరం నియోజకవర్గ జల్ పల్లి మున్సిపాలిటీ పరిధి జల్ పల్లి గ్రామంలో అంబేద్కర్ చౌరస్తా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు సిద్ధార్థ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన ఎమ్మార్పీఎస్ నాయకులునేడు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నాం అంటే %-% బాబాసాహెబ్ ఇచ్చిన రాజ్యాంగమే ఆధారం.మనకు నేడు కలిగిన హక్కులు, సమానత్వం, స్వేచ్ఛ అన్నీ డా. బి.ఆర్. అంబేద్కర్ అనుసరించిన మార్గదర్శకాల ఫలితమే.మానవుడికి మానవుడు దాసుడు కాదు అని విప్లవాత్మకంగా ప్రకటించిన అంబేద్కర్. నాటి భిన్నత భావాల సమాజంలో సమానత్వ విత్తనం వేశారు.రాజ్యాంగ రూపకర్తగా%ౌ% స్వేచ్ఛకు అర్థం చెప్పిన మహానుభావుడు భారత రాజ్యాంగంలో వ్యక్తిగత స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి మూల సూత్రాలు ఆయన చేతివృత్తులు.అస్పృశ్యతను నిషేధించి, ప్రతి పౌరుడికి హక్కుల గౌరవాన్ని కల్పించిన దార్శనికుడు.స్త్రీల సమానత్వానికి బడుగు వాణీ,హిందూ కోడ్ బిల్లుతో విడాకులు, వారసత్వ హక్కులు, విద్య హక్కులను చట్టబద్ధం చేసి మహిళలకు న్యాయం అందించాడు.జాతి గోడలు కూల్చిన యోధుడుమహాడ్, కాలార్ వంటి సత్యాగ్రహాలు సామాజిక చైతన్యానికి నాంది పలికాయి.మతం మనిషిని మానవతా దృష్టితో చూడాలనే సందేశాన్ని సమాజంలో నాటాడు.విద్యే శక్తి అన్న సందేశంతో మార్పు తెచ్చిన స్ఫూర్తి,పాఠశాలలు, కళాశాలలు స్థాపించి విద్య ద్వారా సామాజిక చైతన్యాన్ని కలిగించాడు.ఆర్థిక పరిపక్వతకు అడుగులేసిన ఆర్థిక నిపుణుడు,%=దీ×% స్థాపనలో కీలక పాత్ర పోషించి, ఆర్థిక స్వాతంత్ర్యానికి గీతలేశాడు.అంబేద్కర్ స్వప్నించిన భారతం అంటే జాతి, మతం, లింగ భేదాలు లేని సమాజం అది సాధ్యమవుతుంది.మనం ఒక్కోరోజు ఆయన సిద్ధాంతాలను పాటించాలి.బాబాసాహెబ్ ఆలోచనలు నేటికీ సజీవం.సమాజంలో ఆయన చేసిన సేవలు విస్తృత పరచి చైతన్యం కలిగించండి.మార్పుకు మూలం అవ్వాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ...జై భీమ్! జై భారత్!

## ఆల్ పెన్షనర్స్ కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు.

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెంజిల్లా






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలోని పాత ఎల్ఐసి ఆఫీసు ఎదురుగా ఉన్న ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కార్యాలయంలో ముందుగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు ,మాదిరెడ్డి రామ్మోహనరావు, కె ఎస్ ఎల్ వి ప్రసాద చంద్ర సుబ్బయ్య చౌదరి ,ఎస్ రాజబాబు,టి శివప్రసాద్,విష్ణు మొలకల సుబ్రహ్మణ్యం, రవణ,తదితరులు పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు.రిటైర్డ్ ఉద్యోగులు అందరూ చిత్రపటానికి పూలు చల్లి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం జరిగిన సమావేశంలో అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఈరోజు ఆ మహనీయుని జన్మదిన వేడుకలు నిర్వహించుకోవడం మన అదృష్టం అని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భీమ్రావు రామ్ జీ అంబేద్కర్ ప్రముఖ న్యాయవాది అని ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘసంస్కర్త, బౌద్ధ కార్యకర్త, తత్వవేత్త, చరిత్రకారుడు, వక్త, రచయిత, పండితుడు, సంపాదకుడు కూడా. విదేశాలలో ఆర్థిక శాస్త్రంలో డాక్టర్ పట్టా పొందిన మొదటి భారతీయుడే కాదు ఆర్థిక శాస్త్రంలో మొదటి పీహెచ్డీ దక్షిణాసియాలో ఆర్థిక శాస్త్రంలో మొదటి డబుల్ డాక్టరేట్ హోల్డర్ కూడా అంబేద్కరే ప్రపంచ ప్రతిష్టాత్మక సంస్థల నుండి 32 డిగ్రీలు పొందిన అసమాన మేధావి, అంటరానితనం,కులం నిర్మూలనకు విశేష కృషి చేశారు.భారత రాజ్యాంగ శిల్పి, అంబేద్కర్ చేసిన విశిష్ట కృషికి భారత సమాజం అతని పుట్టిన రోజును అంబేద్కర్ జయంతిగా 1891 ఏప్రిల్14 .అంబేద్కర్ జయంతిని జరుపుకుంటున్నామని అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు తెలియజేశారు,ఈ సమావేశంలో బాబాసాహెబ్ అంబేద్కర్ ని గూర్చి క్లుప్తంగా మాదిరెడ్డి రామ్మోహనరావు, చంద్ర సుబ్బయ్య చౌదరి,ఎస్ రాజబాబు,జి మురళీకృష్ణ,రవణ, దుర్గాప్రసాద్, నరసింహారావు తదితరులు ప్రసంగించారు,ఈ కార్యక్రమంలో డి తిరుమలరావు,ఎం.కిషన్ రావు,చుక్కా రాంబాబు,కన్నయ్యలాల్,తదితరులు పాల్గొన్నారు.అనంతరం స్వీట్స్ పంపిణీ పంచారు.

## బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన ఎమ్మెల్యేసబితా ఇంద్రారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూర్ మండల పరిధిలోని కొత్తూర్ జంక్షన్ వద్ద బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఆయన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రూపుదిద్దిన మహనీయులు. పేరు చిరస్థాయిగా నిలిపేందుకు గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ సెక్రటేరియట్‌కు ఆయన బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టారు. ఎవరి దగ్గర చెయ్యి చాపొద్దు అనే ఉద్దేశంతో దళిత బంధు పథకం తీసుకొచ్చారు అని అన్నారు.రాజకీయంగా నష్టపోతాం అని తెలిసి కూడా కేసీఆర్ దళితులు బాగుపడాలని ఈ పథకం తీసుకొచ్చారని అన్నారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో పెట్టిన విధంగా ఒక్కో దళిత కుటుంబానికి 12 లక్షలు ఇవ్వాలని డిమాండ్ డిమాండ్ చేశారు.ప్రపంచంలోనే అతి పెద్ద 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మించారు కానీ, నేటి ప్రభుత్వం గేట్లు మూసి ప్రజలకు దర్శనాన్ని నిరాకరించింది. నిన్న ప్రభుత్వాన్ని బిఆర్ఎస్ నేతలు ప్రశ్నించగానే గేట్లు తెరచడం జరిగింది. ఇది అత్యంత దురదృష్టకరం. ఈ ప్రభుత్వం ప్రజలకు మేలు చేసే దిశగా పనిచేయాలని, బాబాసాహెబ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని కోరుతున్నాను," అని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మన్నె జయేందర్ ముదిరాజ్,పీఏసీఎస్ చైర్మన్ చంద్రశేఖర్,సీనియర్ నాయకుడు కాకి దశరథ,బడంగపేట్ పార్టీ అధ్యక్షుడు రాం రెడ్డి,కార్యక్రమ నిర్వాహకులు సామయ్య,పొట్టి ఆనంద్,జైపాల్,ఇందిరా దేవేందర్,మండల కృష్ణ,సురేష్ ,వెంకటేష్,నర్సింహ,నవీన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మేఘనాథ్ రెడ్డి,ప్రకాష్ రెడ్డి,దీక్షిత్ రెడ్డి,దామోదర్ గౌడ్ మాజీ సర్పంచులు జంగయ్య,శ్రీహరి,శ్రీనివాస్ ,ఆర్ యాదయ్య,రామకృష్ణ,ఆలీ,అశోక్,శ్రీధర్,రామాంజనేయులు,మనోహర్,వెంకటేష్ గౌడ్,ఉదయ్,రాజు,మల్లేష్,శ్రీధర్ మరియు వివిధ గ్రామాలకు చెందిన అంబేద్కర్ యువజన సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి.

మల్దకల్ మండల కేంద్రంలో, గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 (ప్రజా గొంతుక):

గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో అంబేద్కర్135వ జయంతిని ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ జయంతి వేడుకలు అంబేద్కర్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా పాల్గొన్న మాజీ ఎంపీపీ గోవింద్ మాట్లాడుతూ అంబేద్కర్ గారి ఆశయాలు వారి త్యాగ ఫలాలు మన భారతదేశంలో ప్రతి ఒక్కరికి అందాలని వారి కృషిని కొనియాడారు.అదేవిధంగా మల్దకల్ మండల ఎంపీడీవో రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగం కోసం ఎన్నో రాత్రులు ఎన్నో సంవత్సరాలు తీవ్రంగా శ్రమించి, కష్టించి మన దేశ ప్రజలందరి కోసం రాజ్యాంగం రాసిన అంబేద్కర్ ఎంతో గొప్పవారు అని వారు చేసిన సేవలను కొనియాడుతూ న్యాయ శాఖ మంత్రిగా చేసిన అంబేద్కర్ ని ఇకముందు కూడా మనం స్మరించుకుందాంఅనితెలియజేశారు.ఈ సందర్భంగా అంబేద్కర్ సేవలను కొనియాడుతూ అంబేద్కర్ గారి పాటలను కళాబృందం అయినటువంటి మద్దెలబండ మాజీ సర్పంచ్ తిమ్మప్ప అలాగే మల్దకల్ మండల ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకుడు అమృత్ కుమార్ మెలిగిరి ప్రసంగి, వజ్రమ్మ ,పద్మ తదితరులు తమ పాటలతో వచ్చిన అతిథులను అలరించారు.అదేవిధంగా ఈ యొక్క కార్యక్రమంలో అంబేద్కర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు బంటు ప్రవీణ్, ఉపాధ్యక్షుడు కే. వెంకటన్న ప్రధాన కార్యదర్శి శీను, కార్యదర్శి అవినాష్, కోశాధికారి రంజిత్ తో పాటు మల్దకల్ ఎంపీఓ మల్దకల్ గ్రామ పంచాయతీ సెక్రెటరీ తిరుమలయ్య, అలాగే మల్దకల్ మండల ఎంపీడీవో సిబ్బంది, చర్ల గార్లపాడు గ్రామపంచాయతీ పంచాయతీ సెక్రెటరీ అదే విధంగా కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు మాజీ ఎంపిటిసి రాముడు, మాజీ ఉపసర్పంచ్ సికిన మల్దకల్, మాజీ వార్డ్ మెంబర్స్ గంగన్న, ఆర్ బాలన్న, కొండపాక ఏసేపు, చిన్న కర్రెప్ప, శ్రీ హర్షిత టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ రాజశేఖర్, సుబ్బారావు, టోక్కు చిన్నయ్య,రత్నం, కొండపాగు సుధాకర్, నవీన్, దానియేలు, భంగి నరసింహులు, పెద్దమాల్ బుజ్జన్న, రాంపోగు తిమ్మప్ప, ఇశ్రాయేలు దేవరాజు, మంగంపేట గోపాల్, చిన్న సత్యన్నలు తదితరులు పాల్గొన్నారు.




## అంబేద్కర్ జయంతి (14ఏప్రిల్ )

ప్రపంచ మేధావి,భారత రాజ్యాంగ నిర్మాత,భారత రత్న .అంబేద్కర్ గురించి తప్పక తెలుసుకోవాల్సిన అంశాలు...(దయచేసి చదవండి - భావితరాలకు తెలియజేయండి) జీవన చిత్రం



??? మొక్షగుండం విశ్వేశ్వరయ్య, నెహ్రూ, పటేల్ ల వల్లనే ఇవన్నీ సాధ్యమైనాయంటూ బాబాసాహెబ్ పేరు కూడా తలవవు ఈ ప్రభుత్వాలు.???

? బాబాసాహెబ్-నిరుద్యోగం-స్వయం వికాసం ?

?? ఇప్పుడు నిరుద్యోగులకు అత్యంత సహాయకరంగా నిలుస్తున్న "ఎంప్లాయిమెంట్ ఎక్సచేంజీలు" (%జుఎజూశ్రీశీవవఎవత్ వఞఎష్ఠుఅస్త్రవ%) బాబాసాహెబ్ స్థాపించినవే.

?? భారత దేశంలో సాంకేతిక విద్య అందుబాటులో లేని కారణంగా నిరుద్యోగులను యూనిట్ గా చేసుకుని %ఌ×% లాంటి సంస్థలు ఏర్పాటు చేసి అవసరం అయితే వారిని విదేశాలకు పంపి శిక్షణ ఇప్పించాలని ప్రతిపాదించారు బాబాసాహెబ్.

? భారతదేశ ఆర్థిక ప్రగతికి బాబాసాహెబ్ కృషి ?

?? రెండవ ప్రపంచ యుద్ధం సమయానికి ఆర్థికంగా పూర్తిగా దెబ్బతిన్న భారతదేశాన్ని మళ్ళీ పునర్నించే ప్రయత్నంలో భాగంగా నియమించిన %=వఱశీఅర్‌తీబఛ్తీఱశీఅ జశీఎఎఱవవ శీట జశీబఅఛఎశ్రీ% లో బాబాసాహెబ్ సభ్యులుగా ఉన్నారు.నీటిపారుదల మరియు విద్యుత్తుత్పత్తి ద్వారా ఆర్థిక ప్రగతికి బాటలు వేసారు.?? ఇప్పటిదాకా నివేదికలు సమర్పించిన 13 ఆర్థిక సంఘాల (%ఖీఱఅఱఅవఎవ జశీఎఎఱంంఱశీఅం%) నివేదికలు కూడా బాబాసాహెబ్ %ూష్ట్రన్ థ్రవంఱం% అయిన "%ఉష్ట్రవ జుజశీశ్రీబ్‌ఱశీఅ శీట ూతీశీఙఱఅఎఱఞ్రీ ఖీఱఅఱఅఎవ ఱఅ దీతీఱఅష్ట్ర ×అఎఱఖ%" నుండి సేకరించినవే.?? ప్రపంచ ఆర్థిక వ్యవస్థలను ఘోరంగా దెబ్బ తీస్తున్న ఆర్థిక మాంద్యాలు కూడా భారతదేశాన్ని ప్రభావితం చేయలేక పోవడానికి ముఖ్య కారణం అయిన రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా స్థాపన పూర్తిగా బాబాసాహెబ్ కృషి ఫలితమే.రిజర్వు బ్యాంకు స్థాపన కోసం ఏర్పాటు చేసిన హల్టన్ అండ్ యంగ్ కమీషన్ పూర్తిగా బాబాసాహెబ్ రాసిన "%ఉష్ట్రవ ూతీశీఎశ్రీవఎ శీట్ ష్ట్రవ =బజూవవ - ఱ%'%ం శీతీఱన్ట్రఱఅ ఖఅఎ ఱ%'%ం ఎశీశ్రీబ్‌ఱశీఅ%." ని అనుసరించింది.

??? మరి ఈనాడు చూస్తే కరెన్సీ నోటు మీద గాంధీ బొమ్మ మరియు బ్యాంకుల్లో రవీంద్రనాద్ ఠాగోర్ ల ప్రవచనాలే కనిపిస్తాయి.నిజానికి వీరి ఇద్దరి సహకారం శూన్యం.

? బాబాసాహెబ్ - హేతువాదం - సామాజిక ఉద్యమాలు ?

## తాళ్లూరి డేవిడ్ ఆధ్వర్యంలో డా. బాబాసాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



బోనకల్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా తాళ్లూరి డేవిడ్ మాట్లాడుతూ ఆర్థికవేత్త న్యాయ గోవిందుడు రాజానీతిజ్ఞుడు అంటరానితనం విపక్షాలపై అలుపెరగని పోరాటం చేసిన మహనీయులు భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత దేశ ప్రజలందరూ కుల మత ప్రాంత వర్గ వర్ణ లింగ భేదాలు లేకుండా అందరూ సమానంగా ఎదగటానికి కావలసిన అన్ని అవకాశాలు సృష్టించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బోనకల్ మండలం నాయకులు సజ్జనపు శీను మండల నాయకులు సంఘపు నరేంద్ర ఎస్ కె అబ్జల్ చింతకాని మండల నాయకులు ఎస్ కె హమీద్ జగదీష్ కార్మిక సంఘాలు తదితరు పాల్గొన్నారు.

## అంబేద్కర్ చిత్రం వేసిన రామకోటి రామరాజు

బియ్యం గింజలతో అంబేద్కర్ అద్భుతం




అంబేద్కర్ 134 వ జయంతిని పురస్కరించుకుని సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు బియ్యం గింజలను ఉపయోగించి అద్భుతంగా అంబేద్కర్ చిత్రాన్ని చిత్రించి సోమవారం నాడు రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి ఘన నివాలు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంటరానితనం, వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసి, అస్తిత్వ ఉద్యమాలకు దశదిశలను చూపిన స్ఫూర్తి ప్రదాత అంబేద్కర్ అన్నారు. భారత ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వ వ్యాప్తం చేసిన మహోన్నత కీర్తి శిఖరం డాక్టర్. అంబేద్కర్ అని అన్నారు.

## భావితరాలకు ఆదర్శప్రాయుడు డా. బిఆర్. అంబేద్కర్

నవ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14( ప్రజా గొంతుక):



గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా దగ్గర భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని మల్దకల్ మండల అధ్యక్షులు తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన బిజెపి నాయకులు..ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ...దేశానికి స్వతంత్రం సిద్ధించిన అనంతరం భారతదే శమంతా ఉత్సవాలు చూసు కుంటుంటే నా దేశానికి ఒక ప్రత్యేకమైనటువంటి రాజ్యాంగం కావాలని ఆలోచించినటువంటి గొప్ప మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రస్తుత కాలంలో యువత అందరూ కూడా భారత రాజ్యాంగ నిర్మాత అయినటువంటి అంబేద్కర్ స్ఫూర్తిగా తీసుకొని సమాజానికి మేలు చేసే విధంగా నడుచుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా కిషాన్ మోర్చ అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ రెడ్డప్ప, మాజీ సర్పంచ్ దామ నాగరాజ్, వాసు రెడ్డి, కృష్ణ రెడ్డి, దర్పెల్లి, ఎసి. మోర్చ అధ్యక్షులు కిషోర్, దామ వెంకటేష్, బలరాములు, రమేష్, లక్ష్మణ, నర్సింహులు, శివ ప్రసాద్, రంగస్వామి,శ్రీను,తిమ్మప్ప,గోవింద్,రామాంజనేయులు, సంజీవులు తదితరులు ఉన్నారు.

## మేడపల్లి రాంపూర్ జంట గ్రామంలోఅంబేద్కర్ జయంతి వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ నల్లబెల్లి



డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా మేడపల్లి రాంపూర్ జంట గ్రామంలో జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాకతీయ విద్యాసంస్థల డైరెక్టరు మెడవరుపు కమలాకరు విచ్చేసి విగ్రహానికి పూలమాలవేసిన అనంతరం కేకు కటింగ్ చేసి పండ్లు పంపిణీ చేశారు సంఘ అధ్యక్షులు మామిడిపెల్లి సంపత్ మాట్లాడుతూ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహా మేధావి ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడుస్తూ రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలు యువకులు పిల్లలు మరియు అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు

## లెంకలపల్లి గ్రామంలో అంబేద్కర్ జయంతి అంగరంగ వైభవంగా జయంతి.

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):



మర్రిగూడ మండలం లెంకలపల్లి గ్రామంలో 134వ అంబేద్కర్ జయంతి సందర్భంగా మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళు లర్పించారు ,అదేవిధంగా గ్రామ శాఖ అధ్యక్షులు యాదయ్య కలిసి నివాళులర్పించడం జరిగింది. శ్రీనివాస్ మాట్లాడుతూ అంబేద్కర్ మహారాష్ట్ర లో రత్నగిరి జిల్లా అమ్మవాడ గ్రామంలో ఏప్రిల్ 14 ,1891న, జన్మించారని భారత స్వాతంత్ర ఉద్యమసమయంలో ఆయన చేసిన కృషి మరియు అపారమైన పోరాటం అనేక సంవత్సరాలుగా పోరాటం చేశారు న్యాయవాదిగా ఆర్థికవేత్తగా సామాజిక సంస్కర్తగా రాజ్యాంగ నిర్మాతగా భారతీయ గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయి మహనీయుడు భీమ్ రావు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ దళితులు మహిళలు కార్మికుల కోసం అలుపెరగని పోరాటం చేసిన యోధుడు అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వచ్చి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు రామదాసు శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఏర్పుల యాదయ్య, ఈసారపు లింగస్వామి , ఏ. (కృష్ణ టైలర్ )ఏర్పులనరసింహ (డబ్బా), మాజీ ఎంపీటీసీ ఏర్పుల శ్రీశైలం,శంకర్ మేతరి, మాన్పాటి యాదయ్య లారెన్స్, పాక కిరణ్, బుర్కల లక్ష్మయ్య, కర్నాటి నాగరాజ్, అయితే గోని నరసింహ,శ్రీశైలం, ఏ రమేష్,వరికుప్పల ఇద్దయా, డప్పు రమేష్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## జాతి గోడలు కూల్చిన యోధుడు... అంబేద్కర్

– గొప్ప సామాజిక సంస్కర్త, రాజనీతిజ్ఞుడు, ఆర్థిక వేత్త, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పెద్దపులి నాగారం గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళులు అర్పించిన మాజీ వార్డు సభ్యులు బూర్గుల రాజు

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో... మాజీ వార్డు సభ్యులు బూర్గుల రాజు ఆధ్వర్యంలో... అంబేద్కర్ జయంతి వేడుకలుభారతదేశ గొప్ప సామాజిక సంస్కర్త, రాజనీతజ్ఞుడు, ఆర్థిక వేత, భారత రాజ్యాంగ నిర్మాత, స్వతంత్ర భారతదేశపు తొలి చట్ట మంత్రి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, ఆయన జీవన విధానం నేటితరం నాయకులకు ఆదర్శనీయమని మాజీ వార్డు సభ్యులు బూర్గుల రాజు అన్నారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతినీ పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు. మధ్యప్రదేశ్ లోని మౌ అనే గ్రామంలో సాధారణ కుటుంబంలో జన్మించిన ఆయన కొలంబియా విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యను అభ్యసించి దేశ రాజ్యాంగాన్ని లిఖించే స్థాయికి ఎదిగారని చెప్పారు. శిక్షణ పొందండి– సంఘటితం కండి, మనమందరం సమానమే– సమాన హక్కులు ఉండాలి అనే నినాదాలతో దళిత బహుజన జాతిని జాగృతం చేసి, అన్ని రంగాలలో రాణించే విధంగా చైతన్య పరిచ్చారని అభిప్రాయపడ్డారు. ఆయన రచించిన రాజ్యాంగమే దేశానికి దిక్సూచి అయిందని, రాజ్యాంగ ఫలాలను దళిత బహుజనులు అనుభవించినప్పుడే ఆయన ఆశయ సాధనకు నిజమైన ఫలితం దక్కుతుందని అన్నారు. ఆయన అనుసరించిన విధానం, ఎదిగిన తీరు మనందరికీ ఆదర్శనీయమని, అన్ని వర్గాల ప్రజలు ఆయన సూచించిన మార్గంలో పయనించాలని ఆకాంక్షించారు.

## .అగ్ని మాపక వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ.

గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14( ప్రజా గొంతుక):



గద్వాల, ఏప్రిల్ 14 నుండి 20 తేది వరకు నిర్వహించే అగ్నిమపక వారోత్సవలను పురస్కరించుకొని గద్వాల డీస్పీ మొగులయ్య పోస్టర్ ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా డీస్పీ మొగులయ్య అగ్ని ప్రమాదాల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని, అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే అగ్ని మాపక శాఖ టోల్ ఫ్రీ నెంబర్ 101 కి కాల్ చెయ్యాలని సూచించారు. పోస్టర్ ఆవిష్కరణలో పాల్గొన్న గద్వాల డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ వి. అశోక్ ఈ వారోత్సవాలలో ప్రజలు పాల్గొని అగ్ని ప్రమాదాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ఎం. రాకేష్, గద్వాల్ ఫైర్ స్టేషన్ సిబ్బంది వెంకటయ్య, ఎండి. గౌస్ పాషా, ఆనంద్, లక్ష్మన్న నాయుడు, సందీప్, మహేందర్, రవి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## కొండారెడ్డిపల్లి గ్రామ ప్రజలకు అంబేద్కర్ 135వ జయంతి శుభాకాంక్షలు

ఆశయాలను ఆచరణలో..పెడితే..మానవుడే మహనీయుడవుతాడు...

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



ఇదే అంబేద్కర్ నమ్మిన సిద్ధాంతంనేడు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని నేను విగ్రహాలలో లేను..పుస్తకాలలో ఉన్నాను.నా ఆశయాలు అర్థం కావాలంటే పుస్తకాలు చదవండి అని అన్న ఆ మహానేత మాటలను స్మరించుకుంటూ... డాక్టర్ భీంరావ్ రాంజీ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14తేదీన మధ్యప్రదేశ్ లో జన్మించారు.మహారాష్ట్ర లోని సతారా లో ప్రాథమిక విద్యను అభ్యసించాడు. 32డిగ్రీలు పూర్తి చేసిన ఘనత బిఆర్ అంబేద్కర్ ది. ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయనేత, సంఘసంస్కర్త అదేవిధంగా అంటరానితనం, కులనిర్మూలన కోసం ఎంతగానో కృషి చేసిన మహనీయుడు .స్వతంత్ర భారతదేశ మొట్టమొదటి కేంద్రన్యాయశాఖ మంత్రిగాసేవలందించిన,రాజ్యాంగ రూప శిల్పి.1956లోబౌద్ధమతం స్వీకరించాడు.మానవ ఉనికి యొక్క అంతిమ లక్ష్యం మనస్సుని పెంపొంద్దించుకోవడమేఅని అంబేద్కర్ అన్నారుఇట్లు.మీరాజు కారోబార్

## అంబేద్కర్ జయంతి వేడుకల్లో కాసాని వీరేష్ ముదిరాజ్

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



రాజీవ్ గాంధీ నగర్ కాలనీ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా రాజీవ్ గాంధీ నగర్ కమిటి ఆహ్వానం మేరకు అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి జయంతి ఉత్సవాలలో పాల్గొన్న ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కాసాని వీరేశ్ ముదిరాజ్, పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్ కాసాని సుధాకర్, చంద్రగిరి సతీష్ పార్టీ యూత్ అధ్యకులు ప్రవీణ్ గౌడ్, ఖాదర్, ముద్దసాని మహేందర్, పార్టీ ఎన్ ఏం సీ మైనారిటీ ఉపాధ్యాకులు మహమ్మద్ సలీం , చెన్న కేశవ్, మల్లేష్, మరియు అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయం కు దీప ఆరాధన నూనె దాత

ప్రజా గొంతుక ఏప్రిల్ 14 డివిజన్ ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

సోమవారం రోజున ఎల్లంకి వాస్తవ్యులు ఇడం శ్రీనివాసులు ధర్మపత్ని: రాధా దేవస్థానంలో నిత్య దీపారాధన కొరకు 5116/- విలువ గల దీపం నూనెను దేవస్థానం కమిటీ వారికి అందజేశారు. సందర్భంగా దేవస్థానం కమిటీ వారు శ్రీ హనుమాన్ అభయము ఉండాలని రమా సహిత సత్యనారాయణ స్వామి అభయం ఉండాలని దేవాలయ కమిటీ కోరారు దేవాలయ కమిటీ సభ్యులు సిరందాసు వెంకటేశ్వర్లు, ముసిని రమేషు, ఇడం రవి, అప్పం అజయ్, గుండు కృష్ణ, ఏలే ముత్యాలు, కుక్క డాల మార్ కొండయ్య, వనం సాంబయ్య ,ఆలయ పూజారి, తదితరులు పాల్గొన్నారు



ప్రజా గొంతుక
మంగళవారం 15 ఏప్రిల్ 2025

# అన్నదానమే మానవ సేవ సమాజ సహాయక సేవలో షేక్ సత్తార్ సాహెబ్

ప్రజాగొంతుక (హైదరాబాద్ ప్రతినిదిఏప్రిల్ 14)




దూదేకుల సంగం జాతీయ అధ్యక్షులు షేక్ సత్తార్ సాబ్ గారి,మనవడు చిరంజీవి షేక్ రెహ్మాన్ పుట్టినరోజు సందర్భంగా మా సహాయ సేవా కార్యక్రమాల్లో భాగంగా అల్లాహు తలా కల్పించిన అవకాశంతో విజయనగర్ కాలని ప్రభుత్వ హైస్కూల్ లోని సుమారు 65 - 70 నిరుపేద, అనాధ విద్యార్థులకు భోజనం, పండ్లు, కేక్ దానం చేయడం జరిగినది.ఈ అన్నదాన కార్యక్రమంలో నాటి బాటు అనాధ హాస్టల్ ఉద్యోగి, నరసింహ, షేక్ కాజావలి తదితరులు పాల్గొనడం జరిగినది.

# నవభారత వికాసానికి బాటలు వేసిన దార్శనికుడు.

డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్- అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాన్ని అంకితం చేశారు
- మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హపీజ్ మోల్సాబ్- మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు
- నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు ప్రజాగొంతుక (మెదక్ ప్రతి నిదిఏప్రిల్ 14)

రాజ్యాంగ నిర్మాత, సామాజిక సంస్కర్త డా. బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మెదక్ పట్టణ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ సమాజంలో నిరుపేద, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ తన జీవితాన్ని అంకితం చేశారని ఆయన కొనియాడారు. అనంతరం మెదక్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హపీజ్ మోల్సాబ్ మాట్లాడుతూ రాజ్యాంగ పితామహుడు డా. భీంరావ్ అంబేద్కర్ అని ఆయన అన్నారు. స్వాతంత్ర్యం తరువాత దేశాన్ని సరైన దిశలో ముందుకు తీసుకెళ్ళడంలో ఆయన పాత్ర మరువలేనిదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జ పవన్, తాజా మాజీ కౌన్సిలర్ దొంతి లక్ష్మి ముత్యం గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ మేడి మధుసూదన్ రావు, హరిత, జ్యోతి క్రిష్ణ, దాయర రవి, రాగి అశోక్, యువజన కాంగ్రెస్ నాయకులు భరత్ గౌడ్, సుభాష్ చంద్రబోస్, రమేశ్ గౌడ్, మంగ మోహన్ గౌడ్, గూడూరి అరవింద్, గాడి రమేశ్, ఉమర్, నాగరాజు, యండి సూఫి, గూడూరి క్రిష్ణ, లల్లూ, ముజాంబిల్, సలీం లతో పాటు తదితరులు పాల్గోన్నారు.



# బి.ఆర్ అంబేద్కర్ అందరివాడు - డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వష జయంతి సందర్భంగా నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహానికి భారతీయ జనతా పార్టీ నర్సంపేట నియోజకవర్గ నాయకులతో కలిసి వెళ్లి పూలమాల వేసి నివాళులు అర్పించిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అనంతరం రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని గౌరవించింది భారతీయ జనతా పార్టీ అంబేద్కర్ ఆశయాలను సహకారం చేయడం కోసం బడుగు బలహీన వర్గాలకు చెందిన వారిని భారతదేశంలో అత్యున్నత స్థానంలో కూర్చోబెట్టడం జరిగిందని గుర్తుచేశారు. అంబేద్కర్ ఆలోచన విధానాలతో భారతదేశ ముందుకు వెళ్లాలని పార్లమెంట్ సెంట్రల్ హాల్లో అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేయడం జరిగింది అని తెలియజేశారు. అంబేద్కర్ ఒక బడుగు బలహీన వర్గాలకే కాకుండా అన్ని కులాలు అన్ని మతాలు అన్ని వర్గాలకు చెందినవారని తెలియజేశారు. ఈ దేశంలో అంబేద్కర్ ఆలోచన విధానంతో, మరియు వారి ఆశయాలను సహకారం చేయడం కోసం భారతీయ జనతా పార్టీ ఎప్పటికీ పనిచేస్తుందని తెలియజేశారు.అనంతరం ప్రభుత్వ ఆసుపత్రులు పండ్లు పంపిణీ చేశారు కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు

# డా,బిఅర్ అంబేద్కర్ ఆశయాలను సాధిస్తాం

" గోశిక కరుణాకర్ సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి
ప్రజా గొంతుక న్యూస్/సీజౌటుప్పల్




భారత రాజ్యాంగ రూపకర్త. బడుగు బలహీన వర్గాల. అభ్యున్నతికి అలుపెరుగని కృషి చేసిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా.భారత కమ్యూనిస్టు పార్టీ( మార్క్సిస్టు) సిపిఎం చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్ మాట్లాడుతూ దేశంలోని అన్ని వర్గాల వారికి ఆర్థిక సామాజిక. న్యాయ. రాజకీయ. రంగాల్లో సమన్యాయం ఉండాలని ఆకాంక్షించి భావితరాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని అతిపెద్ద రాజ్యాంగాన్ని రచించి మనకు అందించిన మహా పురుషుడు సాహితీవేత్త.అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్ మాట్లాడుతూ. భారతదేశ రాజ్యాంగ నిర్మాత. భారతరత్న.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ పలాలను దేశంలోని అన్ని వర్గాలకు అందే విధంగా చూడాల్సిన బాధ్యత భారత దేశ ప్రతి పౌరుని మీద ఉందన్నారు.అంబేద్కర్ కలలు గన్న అసమానతలు లేని సమ సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన కు డివైఎఫ్ఐ సభ్యులు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఎండి. పాషా. అవ్వారీ రామేశ్వరి. నాయకులు బండారు నరసింహ. దండా అరుణ్ కుమార్ .ఎండి ఖయ్యూం. ఉష్కాగుల శ్రీనివాస్ .బత్తుల దాసు. బోదాసు నరేష్. బాతరాజు దశరథ. కృష్ణ. బొడ్డు అంజిరెడ్డి .బండారు విక్రమ్. చికూరు ఈ దయ. దాసరి ప్రకాష్ .బోయ యాదయ్య. తదితరులు పాల్గొన్నారు

# మండల దళిత సంఘం ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి

దళిత సంఘం అధ్యక్షులు కర్రె భరత్ కుమార్,కార్యదర్శి గుండుమల పెద్ద నర్సింలు
కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల):





వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో మండల దళిత యువశక్తి యువజన సంఘం అధ్యక్షులు కర్రె భరత్ కుమార్,ప్రధాన కార్యదర్శి గుండుమల్ల పెద్ద నర్సింలు ఆధ్వర్యంలో ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్. అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని సంఘం సభ్యులతో ఘనంగా నిర్వహించారు.అంగరంగ వైభవంగా అంబేద్కర్ విగ్రహానికి పలువురు ముఖ్య నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు కర్రె భరత్ కుమార్,ప్రధాన కార్యదర్శి గుండుమల్ల పెద్ద నర్సింలు మాట్లాడుతూ ఈ దేశానికి దశ దిశను నిర్దేశిస్తూ భారత రాజ్యాంగం రాసిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు.దేశంలో అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పిస్తూ రాజ్యాంగం రాశారని కొనియాడారు.ఇది ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం అన్నారు.ప్రజాస్వామ్య,లౌకిక,గణతంత్ర రాజ్యాంగాన్ని అంబేద్కర్ రాయగా దాన్ని వక్రీకరించే కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు.ప్రజాస్వా వాదులు అంబేద్కర్ జయంతి రోజున సెక్యులర్ రాజ్యాంగాన్ని రక్షించేందుకు ప్రతిన పూనాలన్నారు.ఈ కార్యక్రమంలో దళిత సంఘాల సలహాదారులు అడ్వాకెట్ రాములు,సొసైటీ చైర్మన్ కనకం మొగులయ్య,కరణం ప్రహ్లాద్ రావు,డిసిసి ఉపాధ్యక్షులు బొలసని భీంరెడ్డి,మార్కెట్ చైర్మన్ ఆంజనేయులు,మాజీ ఎంపీటీసీ ఆనందం,మాజీ అధ్యక్షులు తుప్పలి వెంకటేశం,మాజీ కార్యదర్శి బైండ్ల బాలకృష్ణ రావు,మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య గౌడ్,జానకిరామ్ చౌహన్,కృష్ణా రెడ్డి,హరికృష్ణ,మాజీ ఎంపీటీసీ మాలే కృష్ణయ్య గౌడ్,గణపురం బచ్చిరెడ్డి,గోపాల్ నాయక్,ఎంఆర్పీఎస్ మాజీ అధ్యక్షులు నాగని వెంకట్ రాములు,ఎర్రం రాములు,ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్,బీజేపీ మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్,బైండ్ల రామచందర్,కామునిపల్లి వెంకటేష్,జెట్టిగల్ల వెంకట్,బిచ్చయ్య,బాబు,వెంకటయ్య,వెంకట్,నాగని ఆంజనేయులు,భీం భాస్కర్,వినోద్, శ్రీనివాస్,మొగులయ్య, వెంకట్,యాదగిరి,రవి,వెంకట్,కొడుదుటి బాను,జానీ,దొమ్మ శ్రీను, శ్రీను,మురళి,మహేష్,గణేష్,వివిధ గ్రామ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ స్ఫూర్తితో రాజ్యాంగ పరిరక్షణ కోసం ఉద్యమించాలి

ఎండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాల బిబిబిఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని, భారత రాజ్యాంగాన్ని కాపాడాలని, పెండింగ్ లో ఉన్న 5400 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు డిమాండ్ చేశారు.సోమవారం రోజున చౌటుప్పల్ మండల కేంద్రంలో కందాల రంగారెడ్డి భవనంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని నిర్వహించడం జరిగింది, అంబేద్కర్ చిత్రపటం నివాళులు అర్పించి, అనంతరం ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల కమిటీ సమావేశం, మండల అధ్యక్షులు ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు హాజరై మాట్లాడుతూ రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని,అంబేద్కర్ స్ఫూర్తిని తీసుకొని రాజ్యాంగ పరిరక్షణ కోసం కృషి చేయాలని, భారత రాజ్యాంగాన్ని కాపాడాలని, బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారం వచ్చిన తర్వాత రాజ్యాంగాన్ని పూర్తిగా మార్చాలని కుట్ర చేస్తుందని అన్నారు మన దేశం భిన్నత్వంలో ఏకత్వం కావున దేశంలో అనేక కులాల , మతాల,ప్రాంతాల ప్రజలు ఉన్నారని, బిజెపి ప్రభుత్వం కులాల మధ్య చిచ్చుపెట్టి మత కలహాలు సృష్టిస్తుందని ఒకే దేశం ఒకే భాష ఉండే విధంగా ప్రయత్నం చేస్తుందని ఈ కుట్రను విద్యార్థి లోకం అంతా వ్యతిరేకించాలని అదేవిధంగా మూడు సంవత్సరాల నుంచి పెండింగ్లో ఉన్నటువంటి 5400 కోట్ల స్కాలర్షిప్లు విడుదల కాగా విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితి నెలకొందని స్కాలర్షిప్ లో విడుదల చేయక ప్రైవేటు డిగ్రీ అధ్యాపకులు డిగ్రీ పరీక్షలను బహిష్కరిస్తున్నారని ప్రభుత్వం వెంటనే పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేసి విద్యార్థులకు ఆటంకం కాకుండా చూడాలని అన్నారు అదేవిధంగా రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించాలని ,చౌటుప్పలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల హామీని నెరవేర్చాలని అన్నారు అంబేద్కర్ స్ఫూర్తిని తీసుకొని విద్యార్థులు పోరాటాలకు రావాలని సూచించారు ఈ సమావేశానికి ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తీగుళ్ల శ్రీనివాస్ మాజీ ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు పల్లె శివకుమార్, బర్రె రాజు మండల ఉపాధ్యక్షులు రుద్రగోని మధు, ఈరిగి వరుణ్ తేజ, బండారి విక్రమ్ మండల నాయకులు చింతల మణికంఠ, చీమకాండ్ల కిషోర్ వంశీ,పవన్ తదితరులు పాల్గొన్నారు.



## అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెంజిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచల మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం ముఖ్యఅతిథిగా పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రజా సేవకులు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదగా ప్రారంభించడం జరిగింది. మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అన్నదానం చేయడం చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుని సేవా సంఘ నాయకులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకుకృషిచేయాలి

మాజీ జెడ్పీటీసీ వంగాల-రమాదేవి నారాయణరెడ్డి ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట ఏప్రిల్ 14 :



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి వంగాల రమాదేవి నారాయణరెడ్డి హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగంతో పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు పరితపించిన మహానుభావుడని కొనియాడారు ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం పోరాడిన మేధావి అంబేద్కర్ అని అన్నారు. ఆయన అడుగుజాడల్లో నడవాలని సామాజిక అభివృద్ధికి పాటుపడాలని కోరారు బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం దేశ భవిష్యత్తుకు దిక్సూచిగా మారిందన్నారు. సమాజంలోని సామాజిక అసమానతలను తొలగించి అణగారిన వర్గాలకు సమన్యాయం అందించాలనే లక్ష్యంతో అంబేద్కర్ భారత రాజ్యాంగంలో అనేక అంశాలకు చోటు కల్పించారన్నారు అక్షరమే ఆయుధంగా ఉన్నత శిఖరాలను అధిరోహించిన విద్యా కుసుమం అసమానతలు, అంటరానితనం నిర్మూలనకై అహర్నిశలు పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త అంబేద్కర్ అని కొనియాడారు తరతరాల భవిష్యత్తుకై రాజ్యాంగం ద్వారా బలమైన పునాది వేసిన అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగాలని అన్నారు అనంతరం మండలంలోనీ గ్రామపంచాయతీ సిబ్బందికి దుస్తులను పంపిణీ చేశారు కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు అరికిల్ల దేవయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు తుడుం వెంకటేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ స్టీరింగ్ కమిటీ చైర్మన్ ముక్కర ముకేష్, ఎమ్మార్పీఎస్ గ్రామల అధ్యక్షులు మామిడి తిరుపతి, పోతుగంటి సాంబరాజు, మాదిగ, మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి,శాయంపేట మాజీ సర్పంచ్ వలపదాసు చంద్రమౌళి, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ మారపల్లి నందం,మాజీ ఉపసర్పంచ్ దైనంపల్లి సుమన్, పిఏసిస్ డైరెక్టర్ బగ్గి రమేష్, మాజీ సర్పంచ్ అరికెళ్ల ప్రసాద్,మాజీ ఎంపీటీసీ గడిపే విజయ్, గౌస్, తోకల సమ్మిరెడ్డి, గాజె రాజేందర్, కొమ్ముల శివ, నాయకులు పసుల ప్రవీణ్,దైనంపల్లి సుమన్, కొమ్ముల సంతోష్ మరియు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయానికి నిజమైన నివాళి బహుజనుల అధికారమే దొడ్డి శ్రీనివాస్

షాద్‌నగర్‌లో బీఎస్పీ ఆధ్వర్యంలో ఘనంగా 134వ జయంతి వేడుకలు
మన సాక్షి గొంతుక/రంగారెడ్డి జిల్లా బ్యూరో





షాద్‌నగర్, ఏప్రిల్ 14 (ప్రజా గొంతుక) %-% భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారి ఆశయాలు సాకారం కావాలంటే బహుజనులు అధికారంలోకి రావాల్సిందేనని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ దొడ్డి శ్రీనివాస్ అన్నారు. షాద్‌నగర్ నియోజకవర్గంలో బీఎస్పీ ఆధ్వర్యంలో అంబేద్కర్ 134వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు నియోజకవర్గ అధ్యక్షుడు సొంటె శ్రీనివాస్ నేతృత్వంలో జరగగా, ముఖ్య అతిథులుగా దొడ్డి శ్రీనివాస్, నియోజకవర్గ ఇంచార్జ్ గుండేటి నర్సింలు పాల్గొన్నారు. "బీఎస్పీ పుట్టుకే అంబేద్కర్ ఆశయాల కోసం"ఈ సందర్భంగా దొడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ, "డాక్టర్ అంబేద్కర్ పుట్టిన రోజునే బహుజనుల న్యాయ సాధన కోసం బీఎస్పీ అనే వేదిక ఏర్పడింది. ఇది దళితులు, బీసీలు, మత మైనార్టీలకు సమాన హక్కులు కల్పించే ఉద్యమ వేదిక" అని తెలిపారు. "దళారీ శక్తులను వెరేయ్యాలి"అంబేద్కర్ పేరు చెప్పుకుంటూ అగ్రకుల అధికారాన్ని నిలబెట్టే రాజకీయ దళారులను ఎరిపారేయాలని పిలుపునిచ్చారు. మతతత్వ శక్తులను అరికట్టాలంటే బీఎస్పీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. "కాంగ్రెస్, బీజేపీలు పరస్పరంగా మారుతూ బహుజనులను మోసం చేస్తున్నాయి" అని విమర్శించారు. "అంబేద్కర్ భావజాలాన్ని ముందుకు తీసుకెళ్లుదాం"బహుజన యువత, బీసీ సంఘాలు, మైనారిటీ వర్గాలు బీఎస్పీతో కలిసి రావాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఆశయాలను కార్యరూపంలో నిలపాలంటే సమైక్యతే మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షులు మణుగూరు రాంప్రసాద్ గౌడ్, ప్రధాన కార్యదర్శి తుప్పరి కుమార్, సోషల్ మీడియా ఇంచార్జ్ కొండేటి మహేందర్, ఫరూక్‌నగర్ మండల అధ్యక్షుడు శివగల ఆంజనేయులు, షాద్‌నగర్ మున్సిపాలిటీ అధ్యక్షులు నీరటి రాజు, బీఎస్పీ సీనియర్ నాయకులు జి.ఆశీర్వాదం, పి.నర్సింలు, చంద్రయ్య సార్, యువ నాయకులు కొండేటి శరత్ చమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎక్లాస్ ఖాన్ పేటలో అంగరంగా వైభవంగాఏడుకొండలస్వామి కళ్యాణం

శ్రీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా ఎ మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ కుటుంబ ఆధ్వర్యంప్రజా గొంతుక/



రంగారెడ్డి జిల్లా, షాద్‌నగర్ నియోజకవర్గంలోని కేశంపేట మండలం, ఎక్లాస్ ఖాన్‌పేట గ్రామంలో శ్రీశ్రీశ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ బ్రహ్మోత్సవాల్లో ముఖ్యమైన ఘట్టంగా ఉన్న కళ్యాణ మహోత్సవం సోమవారం ఘనంగా జరిగిందిఈ కార్యక్రమాన్ని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్, ఆయన కుమారులు వై. రవీందర్ యాదవ్, మురళీకృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కలియుగ ప్రత్యక్షదైవమైన వెంకటేశ్వరస్వామి కళ్యాణాన్ని ప్రముఖ పండితుడు రేపల్లె రాజు శర్మ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. "లోక కళ్యాణం కోసమే ఈ కళ్యాణం" ఎ వై. అంజయ్య యాదవ్ఈ సందర్భంగా మాట్లాడిన వై. అంజయ్య యాదవ్, భగవంతుడి కృపతో వేలాదిగా భక్తులు ఈ బ్రహ్మోత్సవాలకు తరలివచ్చారని, ఇది తమ కుటుంబానికి ఒక గొప్ప ఆశీర్వాదంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ఆధ్యాత్మిక పదాలకు అర్థాలు మార్చకండి ఎ రేవల్లి రాజు శర్మఆధ్యాత్మిక పదాలను వక్రీకరించడం, దురుద్దేశంతో వాడటం సరికాదని ఆధ్యాత్మికవేత్త రేవల్లి రాజు శర్మ హెచ్చరించారు. గోవింద, శతగోపం వంటి పదాలకు అసలైన అర్థాన్ని భక్తులకు వివరించారు. ప్రముఖులకు ఘన సన్మానం కళ్యాణ మహోత్సవానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు, పాతూరి వెంకట్రావు, జర్నలిస్టులు లట్టుపల్లి మోహన్ రెడ్డి, ఎండి ఖాజా పాషా (%ఖా%), న్యాయవాది కంచి రాజగోపాల్ తదితరులను ఘనంగా సన్మానించారు. నియోజకవర్గంలోని కొత్తూరు, కేశంపేట, నందిగామ, ఫరూక్‌నగర్ సహా అనేక ప్రాంతాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# షాద్‌నగర్‌లో అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహణ

డాక్టర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా మోదీ పాలన %-% బీజేపీ నేతలు. అంబేద్కర్ విగ్రహానికి బీజేపీ నేతల నివాళులు
. అవమానాల మధ్యంచే రాజ్యాంగ రూపకర్తగా అంబేద్కర్ ఎదుగుదలకి నివాళి. చదువు తోనే ప్రపంచ మేధావిగా అంబేద్కర్ %-% యెంకనోళ్ళ వెంకటేష్
. అంబేద్కర్ ఐదు స్మారక స్థలాల అభివృద్ధి బీజేపీ ప్రత్యేక కృషి. బీజేపీనే అంబేద్కర్ ఆశయాలకు వాస్తవ కర్త %-% అందే బాబయ్య
షాద్‌నగర్, ఏప్రిల్ 14:ప్రజా గొంతుక న్యూస్)



షాద్ నగర్ లో భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని, షాద్‌నగర్ ముఖ్య కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి బీజేపీ పట్టణ అధ్యక్షుడు కోరమోని హరిభూషణ్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ షాద్‌నగర్ నియోజకవర్గ ఇంచార్జి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య గారు హాజరయ్యారు. ఆయనతో పాటు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, శేరి విష్ణు వర్ధన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, వంశీ కృష్ణ, యెంకనోళ్ల వెంకటేష్, ప్రశాంత్ ముదిరాజ్, చెట్ల వెంకటేష్, మల్చలం మురళీ, విట్యాల నర్సింహ, గంగాపూరి సురేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అందే బాబయ్య మాట్లాడుతూ, "అణగారిన వర్గాల అభివృద్ధి కోసం అంబేద్కర్ అలుపెరుగని పోరాటం చేశారు. అవమానాల మధ్య పుట్టి, చదువు సాధనతో భారత రాజ్యాంగ రూపకర్తగా అవతరించారు. వారి ఆశయాలకు అనుగుణంగా ప్రధాని నరేంద్ర మోదీ గారు రాజ్యాంగబద్ధంగా దేశాన్ని పాలిస్తున్నారు. అంబేద్కర్‌కు భారతరత్న ఇచ్చినది, పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో విగ్రహం ఏర్పాటు చేసినది బీజేపీనే," అన్నారు. బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యెంకనోళ్ల వెంకటేష్ మాట్లాడుతూ, "చదువు ఉంటే పేదోడైనా ప్రపంచ మేధవి అవతరించగలడని డాక్టర్ అంబేద్కర్ నిరూపించారు. సమానత్వం, స్వేచ్ఛ కోసం ఆయన చేసిన పోరాటం అందరికీ మార్గదర్శకం. అంబేద్కర్ ఆశయాలను పాటిస్తూ, అయన రచించిన రాజ్యాంగానికి లోబడి ప్రధాని మోదీ పాలన సాగిస్తున్నారు," అని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలనుఅమలుపరచడంలో బీజేపీ పార్టీ ముందుందని ఆయన వివరించారు. అంబేద్కర్ ఐదు స్థలాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయడమే కాక, మ్యూజియంలు, స్మారక చిహ్నాల ద్వారా ఆయన జీవితాన్ని సమాజానికి పరిచయం చేయడంలో బీజేపీ ప్రభుత్వం విశేష పాత్ర పోషించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బోయ కుర్మయ్య, శ్రీనివాస్ చారి, ఇస్నాతి శ్రీనివాస్, హరీష్ ముదిరాజ్, రమణ, జంబుల నర్సింహా, రంగన్న గౌడ్, బి. మల్లేష్, శ్రీరామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా అంబేద్కర్ జయంతి మర్రిగూడ మండలంలో.

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పోలే మల్లయ్య):



మర్రిగూడెం మండల కేంద్రంలో మర్రిగూడ ఎర్రగాండ్లపల్లి ఇందుర్తి గ్రామాలలో ఆ మహనీయుని విగ్రహానికి అంబేద్కర్ సంఘాల మరియు వివిధ సంఘాల నాయకులతో కలిసి మర్రిగూడ మండల అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్ అంబేద్కర్ కు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో రాందాస్ శ్రీనివాస్ బ్లాక్ కాంగ్రెస్ ఎన్నమనేని రవీందర్ రావు, మాజీ జెడ్పిటిసి మేతరి యాదయ్య ,సీనియర్ మండల నాయకులు అంబేద్కర్ గురించి మర్రిగూడమండలంలో ఎన్నో పోరాటాలు చేసిన మహనీయుడు,మహేశ్వరం సతీష్ ,మాల్ మార్కెట్ డైరెక్టర్ జముల వెంకటేష్ గౌడ్ మాజీ సర్పంచ్ మాడం శాంతమ్మ వెంకటయ్య ,జంగిలి ప్రసన్న రవి ,మాజీ ఎంపీటీసీలు వెంకట పేట బాలయ్య, ఏర్పుల శ్రీశైలం, పగడాల లింగయ్య, మండల నాయకులు ఎలిమినేటి సత్తిరెడ్డి, మేతర్ శంకర్, ఆర్ రాములు ,సి.హెచ్ రవి, ఇందుర్తి నరసింహ ,షరీఫుద్దీన్, గొట్టిముక్కుల ప్రకాష్ ,కే .జంగయ్య ,గార వెంకటేష్ ,సి. యాదయ్య ,ఎం శ్రీనివాస్ ఎం మహేష్ గౌడ్ భిక్షమాచారి తదితరులు పాల్గొన్నారు.

# రామాజీపేట లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్



రాయికల్ మండలంలోని రామాజీపేట గ్రామంలో ప్రపంచ మేధావి భారత రత్న డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలను అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యూత్ సంఘాల నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ కోరింది ప్రజాస్వామిక పంథా, ఆశించింది ఆర్థిక సామాజిక రాజకీయ సమానత్వం అన్నారు. నైతిక విలువలతో కూడిన శాంతియుత ప్రజాజీవనం స్వతంత్ర సమానత్వం ప్రాతిపదికలుగా భారతీయ సమాజాన్ని పునర్ నిర్మించాలన్నదే ఆశయమని అంబేద్కర్ జీవితం సమకాలిక సమాజానికి, ముఖ్యంగా యువతరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు ఆకుల మహేష్ అన్నపూరం సత్యం గౌడ్ వట్టి మల్ల శ్రీనివాస్ భోయిని నరేందర్ డిష్ నరసయ్య అంబేద్కర్ యువ సేన యూత్ అధ్యక్షులు బెక్కం వెంకటేష్ ,నల్ల నరేందర్, కంఠపెల్లిశేఖర్,రాజశేఖర్,రాజేష్,సుకుమార్,చందు,రాజేష్,గంగారెడ్డి,సుకుమార్,సుధాకర్,సు దర్శన్, గంగాధర్,రాజలింగం,గంగారాజం, బాజయ్య, రాకేష్,,సుమంత్,వంశీ,రవి, తదితరులు పాల్గొన్నారు



# శ్రీగురు లోకామసంద్ మహారాజ్ బావోజీ బ్రహ్మోత్సవ వేడుకలు

హాజరైన కాట్రావత్ హంక్య నాయక్,లోక్య నాయక్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

కొడంగల్ నియోజకవర్గం కొత్తపల్లి మండలంలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో శ్రీ గురు లోకామసంద్ మహారాజ్ బావోజీ జాతర 2025 సంవత్సర బ్రహ్మోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా కాట్రావత్ కుటుంబ సభ్యుల హంక్య నాయక్,లోక్య నాయక్ ల దంపతులు హాజరయ్యారు.బావోజీ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాట్రావత్ రంజిత్ రాథోడ్, కాట్రావత్ కుటుంబ సభ్యులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి జెండా ఆవిష్కరణ చేసిన తడక సురేఖ

అంబేద్కర్ ఫోటోకు పూలమాలలు వేసి ఘన నివాళులు
ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం లో భాగంగా చౌటుప్పల్ మున్సిపల్ పరిధి లోని 19.వ వార్డు పరిధిలోని భారత్ నగర్ లో మహిళామోర్చ నాయకురాలు తడక సురేఖ భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరణ చేయడం జరిగినది.అనంతరం అంబేద్కర్134 వ జయంతి సందర్భంగా పూలమాల వేయడం జరిగినది మరియు స్వచ్ఛ్ భారత్ కార్యక్రమము నిర్వహించడం జరిగినది.కార్యక్రమములో దూడల భిక్షం రమణ గోని శంకర్ కంచర్ల గోవర్ధన్ రెడ్డి పోలోజు శ్రీధర్ బాబు ముత్యాల బూపాల్ రెడ్డి దాసోజు భిక్షచారి వనం ధనంజయగౌడ్ పురుషోత్తం ఉడుగు వెంకటేశం కాసుల వెంకటేశం మరగని గణేష్ గౌడ్ నీరట మాలిగే రవి పాశం భరత్ పోలోజు రామాచారి కదిరే బలయ్య రాజాపేట అశోక్ గౌడ్ ధనుంజయ చింతకింది సంపత్ లింగస్వామి మొగులయ్య గౌడ్ నరహరి తడక ప్రమీల కేతమ్మ ముత్తమ్మ సత్యమ్మ వివిధ పదాధికారులు సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గొప్ప సామాజిక సంస్కర్త, రాజనీతిజ్ఞుడు, ఆర్థిక వేత్త, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ ఎక్లాస్ ఖాన్ పేట గ్రామంలో అంబేద్కర్ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు నివాళులర్పించిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మన సాక్షి గొంతుక/షాద్ నగర్



భారతదేశ గొప్ప సామాజిక సంస్కర్త, రాజనీతిజ్ఞుడు, ఆర్థిక వేత్త, భారత రాజ్యాంగ నిర్మాత, స్వతంత్ర భారతదేశపు తొలి చట్ట మంత్రి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, ఆయన జీవన విధానం నేటితరం నాయకులకు ఆదర్శనీయమని మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్ అన్నారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎక్లాస్ ఖాన్ పేట గ్రామంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు. మధ్యప్రదేశ్ లోని మౌ అనే గ్రామంలో సాధారణ కుటుంబంలో జన్మించిన ఆయన కొలంబియా విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యను అభ్యసించి దేశ రాజ్యాంగాన్ని లిఖించే స్థాయికి ఎదిగారని చెప్పారు. శిక్షణ పొందండి- సంఘటితం కండి, మనమందరం సమానమే- సమాన హక్కులు ఉండాలి అనే నినాదాలతో దళిత బహుజన జాతిని జాగృతం చేసి, అన్ని రంగాలలో రాణించే విధంగా చైతన్య పరిచ్చారని అభిప్రాయపడ్డారు. ఆయన రచించిన రాజ్యాంగమే దేశానికి దిక్సూచి అయిందని, రాజ్యాంగ ఫలాలను దళిత బహుజనులు అనుభవించినప్పుడే ఆయన ఆశయ సాధనకు నిజమైన ఫలితం దక్కుతుందని అన్నారు. ఆయన అనుసరించిన విధానం, ఎదిగిన తీరు మనందరికీ ఆదర్శనీయమని, అన్ని వర్గాల ప్రజలు ఆయన సూచించిన మార్గంలో పయనించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా డా.బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు

సామాజిక అసమానతల నిర్మూలనకు కృషి చేసిన సంస్కర్త బీఆర్.అంబేద్కర్
టీజేపీ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు షేక్ సైదాలిప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్





సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని టీజేపీ ప్రెస్ క్లబ్ నందు సోమవారం తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా ఆధ్వర్యంలో డా. బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం అధ్యక్షుడు షేక్ సైదా మాట్లాడుతూ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14న ఒక పేద మహార్ కుటుంబంలో జన్మించి చిన్ననాటి నుండి తనను విద్యకు ఎంతమంది దూరం చేయాలని ప్రయత్నాలు చేసినా ఉన్నత విద్యతోనే దేన్నైనా సాధించగలమన్న ధైర్యంతో ముందుకు సాగుతూ ప్రపంచంలోనే అత్యున్నత విద్యను అభ్యసించి భారతదేశం పేరు చరిత్రలో లిఖించేలా అత్యున్నత శిఖరాలకు చేర్చిన ఘనుడు అంబేద్కర్ అన్నారు. ప్రముఖ రాజకీయ నాయకుడు తత్వవేత్త, రచయిత, ఆర్థికవేత్త, న్యాయనిపుణుడు, బహుభాషావేత్త, తత్వశాస్త్ర పండితుడు, సంఘ సంస్కర్త, భారతదేశంలో అంటరానితనం సామాజిక అసమానత నిర్మూలనకు తన జీవితాన్ని అంకితం చేశారన్నారు భారతదేశంలోని దళితులు,వెనుకబడిన తరగతుల దూతగా ప్రజలు ఆయనను బాబాసాహెబ్ అని పిలిచేవారని భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో బాబాసాహెబ్ అత్యంత ముఖ్యమైన పాత్ర పోషించారని అందుకే ఆయనను రాజ్యాంగ పితామహుడని కూడా పిలుస్తారన్నారు.బాబాసాహెబ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీజేపీ సూర్యాపేట జిల్లా కమిటీ సభ్యులు షేక్ నవాబ్ జానీ, నందిగామ నాగేంద్ర కుమార్ , కొత్తపల్లి మధుసూదన్,కొల్లోజు నాగేంద్ర చారి,కొత్తపల్లి కుమార్ మరియు మ్యారేజ్ బ్యూరో షేక్ మజీద్ పాల్గొన్నారు

# ప్రతి విద్యార్థికి విద్యతో పాటు సంస్కారం ఎంతో అవసరం

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





వనవాసీలో ఘణంగా ఆర్ కే జన్మదిన వేడుకలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని ప్రతి విద్యార్థికి విద్యతో పాటు సంస్కారం ఎంతో ముఖ్యమని వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్థి నిలయ కమిటీ అధ్యక్షుడు తాటి పాపారావు అన్నారు.చర్లకు చెందిన ఆర్ కే పెస్టిసైడ్స్ %ం% సీడ్స్ యజమాని దేవభక్తుని రామకృష్ణ జన్మదినం సందర్భంగా ఆయన సన్నిహితులు మాచవరపు బాలు, బందారు భరణి, కజ్జం బాస్కర్,మాగంటి నాగేంద్ర,కోరం ముత్యాలరావు లు వనవాసీ కొమరం భీం విద్యార్థి నిలయం కు 50 కేజీల బియ్యం,భోజన ఏర్పాట్లు చేసి స్వీట్స్, పండ్లను అందచేసారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో శోభనీబాబు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు క్రమ శిక్షణతో చదివి ఉన్నత స్థితికి చేరడం ద్వారానే దాతలు అందించిన వితరణలకు సార్థకత చేకూరుతుందని అన్నారు.దేశం ఆహార కొరత లేదని కేవలం విద్యా కొరతే ఉన్నదని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ పేద విద్యార్థులు విద్యనభ్యసించి ఉన్నత స్థితికి చేరుకోవడంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఒక పేద విద్యార్థి చదివి జీవితంలో స్థిర పడితే ఆ కుటుంబంలోని భవితరాలు వృద్ధిలోకి వస్తాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సేవాభావం కలిగి ఉండి పేద విద్యార్థుల విద్యాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.ఆర్ కే సీడ్స్ యజమాని రామకృష్ణ తమ తండ్రి జ్ఞాపకార్థం గత ఏడాది వనవాసీ విద్యార్థులకు కూలర్లను అందించిన విషయం గుర్తుచేసారు.ఇప్పుడు ఆయన సన్నిహితులు బియ్యం, భోజన ఏర్పాట్లు చేయడం అభినందనీయమన్నారు. వనవాసీ కమిటీ తరఫున దాతలకు ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో వనవాసీ చర్ల ప్రఖండ ప్రముఖ్ గొంది శోభన్‌బాబు,నిలయ కమిటీ ఉపాధ్యక్షులు జవ్వాది మురళీకృష్ణ,కోశాధికారి వేములపల్లి ప్రవీణ్ బాబు,సహ కార్యదర్శి గోగికార్ రాంలక్ష్మణ్,నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి పాల్గొన్నారు.

# దళితులకు ఇచ్చిన హామీ మర్చిపోయిన రేవంత్ సర్కార్

బాబాసాహెబ్ అంబేద్కర్ కు వినమ్రతా నివాళి అర్పించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లామహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండలం కొత్తగూడా చౌరస్తాలో బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని, ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా మరిచింది. గత ప్రభుత్వంలో దళిత బంధు పథకం ద్వారా దళితవారీగా 10 లక్షల రూపాయలు దళితులకు వ్యాపార నిమిత్తం మంజూరు చేయడం జరిగింది. దళితవారీగా అందరికీ ఇవ్వాలని ఉద్దేశించాం. కానీ ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం పది లక్షలు నుండి 12 లక్షలు ఇస్తామని చెప్పినా, 16 నెలలు గడిచిన దళితులకు ఇచ్చిన హామీ దిక్కు దివానా లేదని అంబేద్కర్ జయంతి నాటికి ఒక్కరికి కూడా సహాయం అందలేదు," అని పేర్కొన్నారు. "ప్రభుత్వం బాబాసాహెబ్ ఆశయాలను గౌరవించాలంటే మాటలకే పరిమితం కాకుండా వాటిని కార్యరూపంలో పెట్టాలి. ప్రజలను మోసం చేయకుండా ఇచ్చిన హామీలను నెరవేర్చాలి," అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, ఏప్రిల్ 14:



భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్మరించుకుంటూ మెదక్ జిల్లా శివంపేట మండలంలోని చెన్నాపూర్ గ్రామంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి, మిఠాయిలు పంచుకొని ఘనంగా జయంతి ఉత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతాపార్టీ మండల అధ్యక్షులు పెద్దపులి రవి , బీజేపీ యువ నాయకులు అశోక్ సాదుల , బీజేపీ మెదక్ జిల్లా ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షులు ఎరుకల భిక్షపతి , మాజీ సర్పంచ్ భారతి భిక్షపతి , బీజేపీ నాయకులు మహేష్ యాదవ్ , కుమార్, యాదగిరి, సాయి కుమార్, శేఖర్, మహేష్ అంబేద్కర్ సంఘం నాయకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# డా. బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతిని ఘనంగా నిర్వహించిన పెద్దతూప్ర గ్రామ ప్రజలు

ప్రజా గొంతుక/ శంషాబాద్ మండలంలోని

పెద్దతూప్ర గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మైల విద్యాచరణ్, నేతృత్వంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శంషాబాద్ మండల మాజీ ఎంపీపీ శ్రీమతి దిద్యాల జయమ్మ శ్రీనివాస్ గారు హాజరై, అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, ఘన నివాళులు అర్పించారు. ఈ వేడుకలో మాజీ ఉప సర్పంచ్ సెగు అశోక్, మాజీ వార్డు సభ్యులు టి.దాస్, పాక్స్ డైరెక్టర్ డి.గౌతమ్ కుమార్, గ్రామ మాజీ అధ్యక్షుడు డి.నరసింహా, ఎన్.కృష్ణ, ఎన్.శ్రీచరణ్, సి.దాస్, ఎన్.చెన్నకేశవ్, ఎన్.మహేష్, ఎం.రాములు, సి.రాజు, కె.ప్రభాకర్, ఎన్.నర్సింహా, ఎన్.అశోక్, బి.నగేష్, ఎన్.వంశీ, ఎం.కరుణాకర్, ఎన్.రవి, టి.రాఘవేంద్ర, ఎం.పవన్, ఎన్.విజయ్, ఎన్.నరసింహా తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలు స్ఫూర్తిగా... సమాజానికి సేవ చేస్తామన్న సంకల్పంతో ఈ వేడుకలు జరిపారు



# భీమనపల్లి గ్రామంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా టిడిపి మండల అధ్యక్షుడు దోమల వెంకన్న

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):

భీమనపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు దోమల వెంకన్న అంబేద్కర్ కు పూలమాలలు వేసి నివాళులర్పించారు .ఆయన మాట్లాడుతూ 134వ, జయంతి అంగరంగ వైభవంగా అంబేద్కర్ జయంతి జరుపుకోవడం జరిగిందని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14వ తేదీన మధ్యప్రదేశ్లో జన్మించారు .మహారాష్ట్రలోని సతారా లో ప్రాథమిక విద్యను అభ్యసించాడు, 32 వ డిగ్రీలు పూర్తి చేసిన ఘనత డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ ది అన్నారు. ఈ క్రమంలో సయ్యద్ మోహిన్ పాషా, శేఖర్ గుప్తా ,కర్నాటి సత్తయ్య గౌడ్ ,దోటి పరమేష్ యాదవ్, రవి గౌడ్ విరేష్ గౌడ్ ,ఎల్లపల్లి మారయ్య ,కే .నరసింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రజా పాలనకు దిక్సూచి

పార్లమెంటరీ కాంగ్రెస్ నేత కోగురు పురుషోత్తం రెడ్డి
కొందుర్గు, ఏప్రిల్ 14(ప్రజా గొంతుక)

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్. అంబేద్కర్ 135వ జయంతిని సందర్భంగా కొందుర్గు మండలకేంద్రంలో మరియు రేగడిచిల్కమర్రి గ్రామంలో ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పార్లమెంటరీ కాంగ్రెస్ నేత కోగురు పురుషోత్తం రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "డాక్టర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రజా పాలనకు మార్గదర్శకంగా నిలుస్తోంది. విద్యార్థులు ఆయన జీవిత చరిత్రను అధ్యయనం చేసి సమసమాజ నిర్మాణం కోసం కృషి చేయాలి. విద్యాభివృద్ధి, సమానత్వం, న్యాయం కోసం బాబా సాహెబ్ ఆశయాలను ఆచరణలోకి తేవాలి" అని తెలిపారు."భారతదేశ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహానేత అంబేద్కర్. ఆయనకు భారతరత్న లాంటి గౌరవం రావటం భారత ప్రజల గర్వకారణం" అని పురుషోత్తం రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో మండలంలోని కాంగ్రెస్ నాయకులు,గౌనె.వీరేందర్ రెడ్డి గ్రామ పెద్దలు, విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# నక్షత్ర మరియు నివాన్స్ ల సాంప్రదాయ వస్త్రాలంకరణ (ఓణి మరియు పంచె కట్టు) వేడుకలో పాల్గొన్న టీజేఏ సూర్యాపేట జిల్లా కమిటీ సభ్యులు

ప్రజా గొంతుక న్యూస్ హుజూర్నగర్

నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎం ఎన్ ఆర్ గార్డెన్స్ నందు ఆదివారం రాత్రి వైభవంగా జరిగిన శ్మందడి కల్పన -నాగార్జున రెడ్డి (హుజూర్ నగర్ తహసీల్దార్) పుత్రిక నక్షత్ర మరియు పుత్రుడు నివాన్స్ ల సాంప్రదాయ వస్త్రాలంకరణ (ఓణి మరియు పంచె కట్టు) వేడుకలో తెలంగాణ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (టీజేఏ) సూర్యాపేట జిల్లా అధ్యక్షులు షేక్ సైదా,కమిటీ సభ్యులు షేక్ నవాబ్ జాని, నందిగామ నాగేంద్ర కుమార్, కొత్తపల్లి మధు సూదన్, భీమపంగు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని చిరంజీవులను ఆశీర్వదించారు.

# గీత కార్మికులందరికీ తక్షణమే సేఫ్టీ మోకులు అందించాలి

రాగిర్ కృష్ణయ్య కేజీ కేఎస్ జిల్లా అధ్యక్షులు
ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో కల్లుగీత వృత్తిలో కల్లుగీత కార్మికులకు జరుగుతున్న ప్రమాదాలు నివారించడం కోసం తక్షణమే వృత్తి చేస్తున్న గీతా కార్మికులందరికీ కాటమయ్య రక్షణ కవచం కిట్టులను అందించాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రాగిర్ కృష్ణయ్య ప్రభుత్వాన్ని కోరారు. తేదీ. 14.04.2025 రోజున చౌటుప్పల్ మండలం ఎల్లగిరి గ్రామానికి చెందిన గీత కార్మికుడు ఆదివారం రోజున తాటి చెట్టు పై నుండి కింద పడి తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్న గీత కార్మికుడు మారగోని పెద్ద అంజయ్య గౌడ్ ను సోమవారంనాడు కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రాగిర్ కృష్ణయ్య. జిల్లా ఉపాధ్యక్షులు భత్తుల లక్ష్మయ్య. మండల అధ్యక్షులు మారగోని అశోక్ తదితరులు కలిసి అతడిని పరామర్శించి ఈ సందర్భంగా మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో ఇటీవల కల్లు గీత వృత్తిలో ప్రమాదాలు పెరిగాయని గీతా కార్మికులు మరణించడం గాయపడడం జరుగుతుందని గాయపడిన మృతి చెందిన వారికి రావాల్సిన ఎక్స్ గ్రేషియాల్ జిల్లాలో 79 మందికి రెండు కోట్ల 77 లక్షల రూపాయలు రావాల్సి ఉందని వాటిని ఇవ్వడం కోసం నిధులు ప్రభుత్వం విడుదల చేసి బాధితులకు తక్షణమే ప్రభుత్వం అందించాలని కోరారు.

# ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి రావాలని పాదయాత్ర

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్




మునుగోడు ముద్దుబిడ్డ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి రావాలని అధిష్టానం వెంటనే మునుగోడు ప్రజల కోరికే కాకుండా యావత్తు తెలంగాణ ప్రజల రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి రావాలని కోరిక నెరవేర్చాలని చౌటుప్పల్ మండల లోని ఆందోల్ మైసమ్మ దేవాలయం నుండి చెరువుగట్టు దేవాలయం వరకు పాదయాత్ర చేస్తున్నటువంటి చౌటుప్పల పట్టణ కేంద్రానికి చెందిన బోధన యాదగిరిని చౌటుప్పల మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ చెరుకు పాలు ఇచ్చి సేద తీర్చి తర్వాత శాలువా పూలమాలతో సన్మానించి తన ప్రగాఢ విశ్వాసంతో రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి రావాలని పాదయాత్ర చేస్తున్న సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి కాంగ్రెస్ పార్టీ నాయకులు13వ వార్డు పాక చిరంజీవి మరియు మైలారం రాఘవేంద్ర, ఉడతల నరసింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన దుగ్గొండి మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్134 జయంతి సందర్భంగా దుగ్గొండి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వెంకటాపురం గ్రామం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రల బాబు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్లు చిన్నూరి కిరణ్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఇంగ రామారావు దంజా నాయక్ వెంకటపురం మాజీ సర్పంచ్ ఇంగోలి రాజేశ్వరరావు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొగాకు వెంకటేశ్వర్లు గౌడ్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మాదాసి సాంబయ్య నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏడాకుల రమణారెడ్డి మండల ఉపాధ్యక్షుడు మాటేటి రవి మండల నాయకులు మట్ట రాజు,సుక్క రమేష్,పొగాకు దేవేందర్, బండారి ప్రకాష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పొదిల నరేష్ యూత్ అధ్యక్షుడు కొత్తకొండ రవి వర్మ బ్లాక్ యూత్ అధ్యక్షుడు బొమ్మినేని భరత్ రెడ్డి యువజన ప్రధాన కార్యదర్శి గోరుకొట్టు నవీన్, యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ సుకుని నాగరాజ్, మండల యువజన నాయకులు కోరే రాజేష్, అమ్మ రోహిత్, పొగాకు రాజేష్,భూసాని ఏకాంబరం,మంద అనిల్ కొలుగురి కరుణాకర్,కొలుగురి సుమంత్ గ్రామ సీనియర్ నాయకులు పొగాకు సాంబయ్య మరియు గ్రామ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నందుపల్లి గ్రామంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

మాజీ సర్పంచ్ కళావతి కిష్టయ్య నివాళులర్పించడం జరిగింది
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నందిపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. జన్మదిన వేడుకలు పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో..... గ్రామ మాజీ సర్పంచ్... కళావతి కిష్టయ్య, ఉప సర్పంచ్. షేక్ ఉస్మాన్, వార్డు సభ్యులు లింగీ రాజు, కర్రే రాజు, షరీఫ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కర్రే రాజు, కల్వకోల్ జంగయ్య, మహమ్మద్ అబీబ్, అలీ పాషా రేషన్ డీలర్, చోటు, కాశగోని బాలరాజ్, డి బావయ్య, గ్రామపంచాయతీ. కార్యదర్శి ఎస్ జానయ్య మరియు గ్రామపంచాయతీ సిబ్బంది

# భావితరాలకు ఆదర్శప్రాయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.

అంబేద్కర్ జయంతి సందర్భంగా పాదయాత్ర. మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవీన్ గుప్త ఆధ్వర్యంలో, హాజరైన నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి.శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,ఏప్రిల్ 14 :





మెదక్ జిల్లా.శివంపేట మండలం,చిన్న గొట్టు ముక్కల చౌరస్తా రోడ్డు నుండి గోమారం గ్రామం వరకు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్రలో భాగంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకి పూల మాల వేసి నివాళులు అర్పించిన పాదయాత్ర నిర్వహించిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి ఆవుల రాజి రెడ్డి, మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సుహాసిని రెడ్డి.ఈ సందర్భంగా మాట్లాడుతూడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రాసి పేద ప్రజల బతుకుల్లో వెలుగులు నింపారని అన్నారు.రాజ్యాంగ స్ఫూర్తిని అంబేద్కర్ ఆశయాలను దెబ్బతీసేలా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని వారి కుట్రను తిప్పికొట్టేందుకే జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్ర కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నదని అన్నారు. అణగారిన వర్గాలకి డా బి ఆర్ అంబేద్కర్ ఆశా కిరణం అని బడుగు బలహీనుల జీవితాల్లో వెలుగు నింపిన మహనీయుడు అని తెలియజేసారు.దశాబ్దాల ఎస్సీ వర్గీకరణ ఆకాంక్ష నెరవేరిన సందర్భంగా,దళితులందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు. వర్గీకరణ ఏ కులానికీ వ్యతిరేకం కాదు. దళితుల్లో ఉన్న అంతర్గత వెనుకబాటుతనం, అసమానతలను తొలగించేందుకే వర్గీకరణ.సమానత్వం, సామాజిక న్యాయం కోసమే జీవితాంతం పరితపించిన రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి నాడు వర్గీకరణ ఆకాంక్ష సంపూర్ణంగా నెరవేరడం సంతోషకరం.ఎస్సీ వర్గీకరణ ద్వారా మూడు దశాబ్దాల పోరాట ఆకాంక్షలను నెరవేర్చడం విద్యా, ఉద్యోగ, స్థానిక రాజకీయాల్లో బడుగు బలహీనవర్గాలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు చట్టరూపం ఇవ్వడం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల ద్వారా పేదబిడ్డలకు నాణ్యమైన విద్య అందించాలని సంకల్పం తీసుకోవడం రైతుకు, రైతు కూలీలకు ఇందిరమ్మ భరోసాగా ఎకరాకు, ఏడాదికి రూ.12 వేల ఆర్థిక భరోసా ఇవ్వడం పేదవాడి ఆకలి తీర్చడమే కాదు ఆరోగ్యం, ఆత్మగౌరవం కాపాడాలని సన్నబియ్యం పథకానికి శ్రీకారం చుట్టడం పేదల ఆత్మగౌరవ ప్రతీకగా "ఇందిరమ్మ ఇళ్ల" పథకాన్ని ప్రారంభించడం రైతు, పేద భూమికి హక్కు పై భరోసా ఇస్తూ "భూ భారతి" కి శ్రీకారం చుట్టడం అంబేద్కర్ ఆశయ సాధనలోప్రజా ప్రభుత్వం వేసిన కొన్ని అడుగులు మాత్రమే ఇవి అన్నారు.రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రజాపాలన నడుస్తుందన్నారు. యువ వికాసం వంటి పథకాలు నిరుద్యోగులకు వరంగా మారుతాయన్నారు.అనంతరం నాయకులు, కార్యకర్తలు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ ప్రతిజ్ఞ చేసి, రాజ్యాంగ పరిరక్షణకు తమ అంకితభావాన్ని ప్రకటించారు.అనంతరం గోమారం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం పథకంను ఉపయోగించుకుంటున్న కొవ్వ నాగరాజ్ గారి కుటుంబంతో కలిసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి నాయకులు రవీందర్ రెడ్డి, మండల అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవీన్ గుప్త,వెంకటరామిరెడ్డి,కరుణాకర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, బండారి గంగాధర్, గోమారం మాధవరెడ్డి, కాముని శ్రీనివాస్, పెద్ద పట్ల వెంకట్ రెడ్డి,మురళి గౌడ్,వారాల గణేష్, మాజీ జెడ్పిటిసిలు లక్ష్మీకాంతం, కమలా పూల్ సింగ్ ,మాజీ ప్రజా ప్రతినిధులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొనారు.

# అంబేద్కర్ కు భారతరత్న కోసం బిజెపి కృషి చేసింది

బిజెపి జిల్లా అధ్యక్షులు ఏడునూతల నిశిధర్ రెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట ఏప్రిల్ 14 :



హన్మకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిశిధర్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నే మొగిలి హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ని అడుగడుగునా అవమానించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అంబేద్కర్ అంత్యక్రియలు ఢిల్లీలో జరగనివ్వకుండా ముంబైకి వారి పార్థివదేహాన్ని తరరాలించించిన ఉద్దేశం కాంగ్రెస్ పార్టీది శ్యామా ప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆలోచన విధానాన్ని బలపరిచిన అంబేద్కర్ ఆలోచనలకు ప్రధానమంత్రి భావితరాలకు అంబేద్కర్ చరిత్ర తెలిసేలా పంచ తీర్థాలను ఏర్పాటు చేయడంతో పాటు, దళితుడైన రామ్ నాథ్ కోవింద్ ను, ఆదివాసీ బిడ్డ ద్రౌపది ముర్ము గార్లను రాష్ట్రపతి చేసింది. అణగారిన వర్గాల్లో వెలుగులు నింపిన అంబేద్కర్ కు భారతరత్న కోసం బిజెపి ప్రభుత్వానిది అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా 12 మంది దళితులకు, 27 మంది ఓబీసీలకు, 8 మంది మహిళలకు మోదీ ప్రభుత్వం తమ కేబినెట్ లో చోటు కల్పించింది. అంబేద్కర్ కలలను సాకారం చేస్తూ బడుగు బలహీన వర్గాల ప్రజలకు మోదీ ప్రభుత్వం అభివృద్ధిని పరిచయం చేసింది అదేవిధంగా మండలంలోని పెద్ద కోడెపాక, మైలారం, కొప్పుల గ్రామాలలో మరియు వివిధ బూతులలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాయరాకుల మొగిలి, జిల్లా కౌన్సిల్ మెంబర్ కానుగుల నాగరాజు, జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు ఉప్పు రాజు, యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు కొత్తపల్లి శ్రీకాంత్, మండల ప్రధాన కార్యదర్శి మామిడి విజయ్,దళిత మోర్చా మండల అధ్యక్షుడు మంద సురేష్, మండల సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి, భూత్ అధ్యక్షులు పున్నం సాంబయ్య, కొంగరి సుధాకర్, కడారి చంద్రమౌళి, బత్తుల రాజేష్, కన్నెబోయిన రమేష్, ముల్కనూరు వెంకటేష్, మంద మధు, పైడి మల్ల సుధాకర్, వంగల భాస్కర్ రెడ్డి, మూడేళ్ల పైడి సీనియర్ నాయకులు, మేకల సుమన్, భూతం తిరుపతి బత్తుల రవి కోమటి రాజశేఖర్, మోరే తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి ఘనంగా వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని వలిగొండ రోడ్డులో ఉన్నారని అంబేద్కర్ విగ్రహం దగ్గర డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య పాల్గొనడం జరిగింది.అంబేద్కర్ సీనియర్ నాయకులు కొరగొని లింగస్వామి,బోదుల నర్సింహా, ఆరుట్ల యాదయ్య,ఉదరి యాదయ్య,ఆరుట్ల యాదయ్య, మాట్లాడుతూ అంబేద్కర్ దళితులకే కాకుండా సంపంద వర్గాలకు న్యాయం చేసిన వ్యక్తి అని కొనియాడారు.డాక్టర్ అంబేద్కర్ ఒక సామాజిక సంస్కర్త, న్యాయవేత్త, ఆర్థికవేత్త, రచయిత, బహుభాషావేత్త, పండితుడు మరియు వివిధ మతాల ఆలోచనాపరుడు.1936 ఆగస్టు 15న, ఆయన అణగారిన వర్గాల ప్రయోజనాలను కాపాడటానికి, ఎక్కువగా శ్రామిక వర్గ ప్రజలను కలిగి ఉన్న ఇండిపెండెంట్ లేబర్ పార్టీని స్థాపించారు.1942 సంవత్సరంలో ఆయన భారత గవర్నర్ జనరల్ కార్యనిర్వాహక మండలిలో కార్మిక సభ్యుడిగా నియమితులయ్యారు.1946 ంవత్సరంలో, ఆయన బెంగాల్ నుండి రాజ్యాంగ సభకు ఎన్నికయ్యారు. అదే సమయంలో అతను తన "శూద్రుడు ఎవరు?" అనే పుస్తకాన్ని ప్రచురించాడు. ప్రచురించబడింది.స్వాతంత్ర్యం తరువాత,1947 సంవత్సరంలో, దేశ మొదటి ప్రధాన మంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ మొదటి మంత్రివర్గంలో ఆయన న్యాయ మరియు న్యాయ మంత్రిగా నియమితులయ్యారు, కానీ 1951 సంవత్సరంలో,కాశ్మీర్ సమస్య, భారతదేశ విదేశాంగ విధానం మరియు హిందూ కోడ్ బిల్లుకు సంబంధించి ప్రధాన మంత్రి నెహ్రూ విధానంతో విభేదాలను వ్యక్తం చేస్తూ, ఆయన మంత్రి పదవికి రాజీనామా చేశారు.రాజ్యాంగ ముసాయిదా కమిటీకి డాక్టర్ అంబేద్కర్ చైర్మన్‌గా ఉన్నారు. ఆయన మూడు రౌండ్ టేబుల్ సమావేశాలలో పాల్గొన్నారు.1932 సంవత్సరంలో, డాక్టర్ అంబేద్కర్ మహాత్మా గాంధీతో 'పూనా ఒప్పందం'పై సంతకం చేశారు, దీని ద్వారా దళిత తరగతులకు ప్రత్యేక ఓటర్లను డిమాండ్ చేసే ఆలోచనను ఆయన విరమించుకున్నారు (కమ్యూనల్ అవార్డు)1952 సంవత్సరంలో, కొలంబియా విశ్వవిద్యాలయం అతనికి ఎల్ ఎల్ డి డిగ్రీని ప్రదానం చేసింది. భారత రాజ్యాంగ రచనలో ఆయన చేసిన కృషికి గుర్తింపుగా అనే శీర్షికతో నియమించబడింది.1955లో ఆయన 'భాషా స్థితిపై ఆలోచనలు' అనే పుస్తకాన్ని ప్రచురించారు.1990 సంవత్సరంలో, ఆయనకు భారతదేశ అత్యున్నత పౌర పురస్కారం 'భారతరత్న' లభించింది. అన్నారు.. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి,మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు బోదుల లింగస్వామి, ప్రధాన కార్యదర్శి ఆరుట్ల శేఖర్, మాజీ కౌన్సిలర్ కొరగొని లింగస్వామి, బోదుల నర్సింహా, ఆరుట్ల యాదయ్య, ఉదరి యాదయ్య, ఆరుట్ల యాదయ్య, బోయ రామచంద్రం, ఆరుట్ల నర్సింహా, బోదుల రామచంద్రం, పురు శంకర్, ఉదరి నరేష్, పురు నరేష్, ఆరుట్ల రాజు, గణేష్, సాయి జీవన్, శశికిరణ్, విగ్నేష్, రాకేష్, సాయి, ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు బొడ్డు శ్రవణ్ కుమార్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి, బోయ రాము, సుక్క సుదర్శన్, చింతల సాయిలు, పస్తం గంగ రాములు, తూర్పాటి శంకర్, ఉదరి నరసింహ, అంబేద్కర్ వాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

# రక్తదాన శిబిరం అభినందనీయం ఎమ్మెల్యే బాలు నాయక్

ప్రజా గొంతుక న్యూస్ ఏప్రిల్ 14 కొండమల్లేపల్లి.





రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ అన్నారు. కొండమల్లేపల్లి ప్రెస్ వెల్ఫేర్ అసోసియేషన్( ప్రెస్ క్లబ్) ,కేయంపి హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు ఏరుకొండ రాము, కూన భానుచందర్ ల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని సోమవారం ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో రక్తం కొరత ఉండి చాలామంది రోగులు ఇబ్బందులు పడుతూ సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. సరైన సమయంలో రక్తం దొరకకపోతే ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ఇలాంటి తరుణంలో కొండమల్లేపల్లి ప్రెస్ క్లబ్ మరియు కేఎంపి హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు ఏరుకొండ రాము, కూన భానుచందర్ ల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి 52 మందితో రక్తాన్ని సేకరించడం అభినందనీయమన్నారు .యువకులు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. అన్ని దానాలలోకెల్లా రక్తదానం ముఖ్యమైనదని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు . రక్తదానం చేసిన యువకులను ఆయన ఈ సందర్భంగా కమిటీ సభ్యులతో కలిసి సన్మానించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, ఎం ఏ సిరాజ్ ఖాన్, కేసాని లింగారెడ్డి ,పసునూరి యుగేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమన రెడ్డి ,వైస్ మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు ,మాజీ సర్పంచులు కుంభం శ్రీనివాస్ గౌడ్ , రాములు, లాలూ నాయక్, నాయకులు మాడుగుల యాదగిరి, శ్రీనివాస్ యాదవ్, మంటిపల్లి యాదయ్య, ఎంఏ కైసర్ ఖాన్, వాస్కుల బక్కలాయ, పిల్లి రామస్వామి, కొణిదల వెంకటయ్య, భూతరాజు ఆంజనేయులు, బూతురాజ్ సైదులు , ఐతపాక సుమన్ , కుంభం గిరి, దండు రవి, గణేష్ ,శివా నాయక్, బక్కలయ, గోపి రక్తదాన శిబిరంలో రక్తాన్ని సేకరించిన దేవరకొండ ప్రభుత్వ వైద్యశాల వైద్యులు మరియు సిబ్బంది డాక్టర్ ఆంజనేయులు చారి రఫీ రాము కవిత కీర్తి తదితరులు పాల్గొన్నారు.

# (ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి):

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):హస్తినాపురం



చౌరస్తాలో అంబేద్కర్ 134వ, జయంతికి ముఖ్యఅతిథిగా హాజరైఅంబేద్కర్ కు పూలమాలు వేసి నివాళు లర్పించారు. పోలే మల్లయ్య నందిగాం వెంకటేష్, చెన్నోజి శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి తప్పక తెలుసుకోవాల్సిన అంశాలు, జీవన చిత్రం తల్లిదండ్రులు తల్లి బీమా భాయ్ ,తండ్రి రాంజీ మాలోజి, బ్రిటిష్ ఆర్మీలో సుబేదార్ గా, పనిచేసేవారు ,వీరి సొంత గ్రామం అంబేవాడ గ్రామం రత్నగిరి జిల్లా మహారాష్ట్ర , జననం,14 ఏప్రిల్ ,1891 ప్రాంతం మౌ సెంట్రల్ ప్రావిన్స్ ప్రస్తుత మధ్యప్రదేశ్ (రాంజీ ఉద్యోగం చేస్తున్న ప్రాంతం )వివాహం రామ బాయ్అంబేద్కర్ 1906 లో వివాహ జరిగింది .ఆయనకు ప్రతి విజయంలో పూర్తి సహకారం అందించారు .తాను చిరిగిన దుస్తులు ధరిస్తూ కూడా బాబాసాహెబ్ చదువుకు ఆయన చేసిన కార్యక్రమాలకు ఏనాడు అటంకం కలగలేదు చివరికి రక్తహీనతో 1935లో 35వ సంవత్సరంలో రమాబాయి చనిపోయారు .డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరణం రాజకీయ పరిస్థితిపై తన అనుచరుల అనుకున్న వారి వ్యవహార శైలి వలన తీవ్రమైన మానసిక ఒత్తిడిని అనుభవించారు. మరియు వ్యాధితో బాధపడ్డారని తెలిపారు. ఆయన 1923 మొట్టమొదటి న్యాయవాది, మెట్రికేషన్ 1908, 1912 గ్రాడ్యుయేట్, 1915 ఎకనామిక్స్ అమెరికా, 1917లో ఆర్థిక శాస్త్రంలో ఆసియా ఖండం డాక్టర్ రేట్ పొందారు.

# మల్లాపురంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల



మల్లాపురం గ్రామంలోభారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయం సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలు ఘనంగా చేశారు ఈ కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షులు సుక్క రవీందర్ బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్ మల్లాపురం గ్రామ శాఖ అధ్యక్షులు మస్తాన్ బాబు మాజీ సర్పంచ్ యాదగిరి మహంకాళి వృద్ధి అల్మాస్ పేట కిష్టయ్య సాయి మల్లార్జిరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీతోనే బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి సాధ్యం

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ పూర రామ్మూర్తి యాదవ్ సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం

ప్రజా గొంతుక న్యూస్, (ఏప్రిల్ 14)సూర్యాపేట:



కాంగ్రెస్ పార్టీతోనే బడుగు, బలహీన, అణగారిన వర్గాల అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఉస్మాగొండ గిరిదుర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ పూర రామ్మూర్తి యాదవ్ అన్నారు. తెలంగాణ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదించినందుకుగాను, బీసీలకు స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్ ఆమోదించినందుకు సోమవారం జిల్లా కేంద్రంలోని కొత్తబస్టాండ్ వద్ద సిఎం రేవంత్ రెడ్డి నిలువెత్తు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, సుప్ర సిద్ధ సిద్ధ ప్రపంచ మేధావి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఈ రెండు బిల్లులను ఆమోదించడం హర్షణీయమన్నారు. అంబేద్కర్ కలలు కన్న సమాజ స్థాపన కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిందన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా నియోజకవర్గానికి 5వేల మందికి రాయితీ రుణాలను అందజేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు, బీసీలకు స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్ బిల్లుల ఆమోదంలో కృషి చేసిన మంత్రివర్గం, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీ, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, రాష్ట్ర అధికార ప్రతినిధి ధరావత్ వెంకన్న నాయక్, నాయకులు నేరేళ్ళ మధు గౌడ్, మాజీ కౌన్సిలర్లు వల్దాస్ దేవేందర్, నిమ్మల వెంకన్న, తండు శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు ఫారూక్, శ్రీనివాస్ రెడ్డి, ధర్మ నాయక్, రాజు నాయక్ పాల్గొన్నారు.

# ప్రపంచ విజ్ఞాన శిఖరం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ :: ఎస్ డి ఎల్. విజయ్ దళపతి

ప్రజా గొంతుక ప్రతినిధి/ ఖమ్మం




భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా ఎస్ డి ఎల్ విజయ్ దళపతి మాట్లాడుతూ అణగారిన వర్గాల సంక్షేమం కోసం బడుగు బలహీన వర్గాల మహిళ సాధికారతకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అవిశ్రాంతంగా కృషి చేశారని కొనియాడారు దీర్ఘ దృష్టితో దేశ భవిష్యత్తును ఊహించి దర్శిని కతతో రాజ్యాంగాన్ని రూపొందించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భావితరాలకు స్ఫూర్తిగా నిలిచారని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన పోరాటం ప్రపంచానికి ఆదర్శమని అదేవిధంగా ఆయన ప్రపంచ విజ్ఞాన శిఖరం అని 32 డిగ్రీలు కలిగిన ఉన్నటువంటి ఏకైక మహోన్నత విజ్ఞాన సర్వస్వం అని అన్నారు ఆయన ఆశయాలను సహకారం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎస్ డి ఎల్ విజయ్ దళపతి పిలుపునిచ్చారు

# ఘనంగా 134వ అంబేద్కర్ జయంతి వేడుకలు.

గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 (ప్రజా గొంతుక): గద్వాల జిల్లా గద్వాల నియోజకవర్గం గద్వాల మండలం. గోను పాడు గ్రామ ప్రజలు కలిసి భారత రాజ్యాంగ సృష్టి పితామహుడు అయినా బడుగు బలహీన సబ్బండ బహుజనుల వర్గాల ఆశ జ్యోతి అయినా ప్రపంచదేశాలు గర్వించదగ్గ ప్రపంచ జ్ఞానతత్త్వ డాక్టర్ బాబాసాహెబ్ బి ఆర్. అంబేద్కర్ 134 జయంతి వేడుకలు ఘనంగా జరుపుతూ ఆయనకు పూలమాలలు వేసి జయ నినాదాలు చేస్తూ అంబేద్కర్ జీవితాశయాలను స్మరించుకుంటూ ఉత్సాహంగా డప్పులు వాయిస్తూ ఒక పండుగలాగా జరుపుకున్నారు అలాగే నేడు అంబేద్కర్ జయంతి రోజున ఎస్ సి వర్గీకరణ ప్రభుత్వం ఒక జీ ఓ ను అమలుపర్చడం సంతోషదాయకం అని ప్రజలు అర్థం వ్యక్తపరిచారు.



# ఐఆర్ఏ అల్యూమినియం మూతల కంపెనీని ప్రారంభించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు

# పాశం గోపాల్ రెడ్డి..

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు .. గుర్రంపోడు మండలం పాశం వారి గూడెంగ్రామానికి చెందిన పాశం వేణుగోపాల్ రెడ్డి హైదరాబాద్ మేడ్చల్, కాప్రా నవోదయ ఇండస్ట్రియల్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఐ ఆర్ ఏ ఇండస్ట్రియల్స్ అల్యూమినియం మూతల కంపెనీని వారు పిలుపుమేరకు విచ్చేసిన బి ఆర్ స్ రాష్ట్ర నాయకుడు పాశం గోపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు పారిశ్రామిక రంగంలో పెట్టుబడులు పెట్టి



లాభాలు పొంది ఆర్థికంగా ఎదగాలని గుర్రంపోడు మండలం వారు ప్రతి రంగంలో అడుగు పెట్టాలని ఈ సందర్భంగా తెలియజేశారు అనంతరం నల్లగొండలో మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి నల్లొండ ఉమ్మడి ఎమ్మెల్సీ ఎం సి కోటిరెడ్డి, కంచర్ల భూపాల్ రెడ్డి తో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొన్నారు ఈ యొక్క కార్యక్రమంలో ప్రైవేట్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు మునికుంట్ల రాజేష్ రెడ్డి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# పేటలో నారాయణ ఒలంపియాడ్ స్కూల్ ప్రారంభం

ప్రజా గొంతుక న్యూస్, (ఏప్రిల్ 14)సూర్యాపేట:



మహానగరాలకు మాత్రమే పరిమితమైన నారాయణ ఒలంపియాడ్ విద్యను సూర్యాపేట జిల్లా ప్రజలకు చేరువ చేసేందుకు తల్లిదండ్రుల కోరిక మేరకు నారాయణ ఒలంపియాడ్ ప్రారంభించడం జరిగిందని నారాయణ విద్యాసంస్థల జీఎం గోపాల్ రెడ్డి డీజీఎం వెంకటరమణారెడ్డి,ఏజీఎం గత్తి కొండ రమేష్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ల రోడ్లో నూతనంగా ఏర్పాటు చేసిన నారాయణ ఒలంపియాడ్ పాఠశాలను సోమవారం ఘనంగా ప్రారంభించి మాట్లాడారు. చిన్నారుల ఉజ్వల భవిష్యత్తు నారాయణ విద్యాసంస్థల్లో మాత్రమే సాధ్యమవుతుందన్నారు. తల్లిదండ్రులు, పిల్లలు కానీ ప్రతి కలను సహకారం చేయడంలో నారాయణ విద్యాసంస్థలు ముందు వరుసలో ఉంటాయన్నారు. అలాంటి కలల సాకారానికి నారాయణ ఒలంపియాడ్ పాఠశాల దోహదపడుతుందన్నారు. చిన్నారుల ఉజ్వల భవిష్యత్తు మేధ అభివృద్ధికి నారాయణ ఒలంపియాడ్ స్కూల్ సేవలను సూర్యాపేట జిల్లా పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఇటీవల డిప్యూటీ కలెక్టర్ గా నియమించబడిన మనోజ్ కుమార్ ఆర్%ఉ% డి.హెడ్ అనిల్, ప్రిన్సి పాల్స్ పుష్పలత, శ్వేత ఏవో రహీముద్దీన్, సివిల్ కాంట్రాక్టర్ సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# చరిత్ర పుటల్లో శాశ్వత విజేత అంబేద్కర్

## ఘనంగా అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు దుమ్ముగూడెం మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో, వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ జయంతి వేడుకలను పురస్కరించుకొని దుమ్ముగూడెం పోలీసు శాఖ ఆధ్వర్యంలో సీఐ బొడ్డు. అశోక్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అదేవిధంగా చింతగుప్ప గ్రామంలో బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ మండల ఇన్చార్జ్ కొప్పుల నారాయణ, లక్ష్మీనగరంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ కన్వీనర్ కనితి రాముడు, తూరుబాక గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఆ పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఎన్నెలు టి. వెంకటప్పయ్య, పి. గణేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో పార్టీ సోషల్మీడియా మాజీ అధ్యక్షులు దామెర్ల శ్రీనివాసరావు, లీగల్ అడ్వయిజర్ కొత్త మల్లేశ్వరావు, యూత్ కమిటీ కార్యదర్శి వాగే కిట్టు, ఎస్సీ సెల్ నాయకులు జంగిటి రాము, ఎస్టీ సెల్ నాయకులు సోయం కృష్ణ బాబు, రాయపూడి పుష్పరాజు, పొంద్ర.రాము,ఈటె.వీర్రాజు,పొడకలపల్లి శ్రీను,తదితరులు పాల్గొనగా బహుజన సమాజ్ పార్టీ నిర్వహించిన వేడుకల్లో బహుజన మండల అధ్యక్షుడు తుర్రం రాజు , మండల ఉపాధ్యక్షులు ఇక్కా వెంకటేష్, ప్రధాన కార్యదర్శి కొండా ప్రవీణ్ యువకులు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ రూపకర్తకి 134వ జయంతి,

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో యువత నడవాలి మాదిరి పృథ్వీరాజ్ ,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పటాన్చెరు ఏప్రిల్ 14,నవభారత శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని, పటాన్చెరు పట్టణంలోని విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించిన బీఆర్ఎస్ నాయకులు మాదిరి పృథ్వీరాజ్ . శ్రమజీవుల గొంతుకకు నిలువెత్తు దీపస్తంభం. భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, నవభారత శిల్పి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని పటాన్చెరు పట్టణంలోని విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన బీఆర్ఎస్ నాయకులు మాదిరి పృథ్వీరాజ్ . ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం వల్ల నేటి యువతకు సమాన అవకాశాలు లభిస్తున్నాయి. ఆయన సిద్ధాంతాలు, సేవలు దేశానికి మార్గదర్శకంగా నిలిచాయి అని అన్నారు.




# మరికల్ లో వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక,చౌదాపూర్:మండల పరిధిలోని మరికల్ గ్రామంలో సోమవారం శ్రీ హరిహర పుత్రుడు శ్రీ అయ్యప్ప స్వామి వారి జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు.అయ్యప్ప భక్తుల ఆధ్వర్యంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు,అభిషేకాలు,పంచామృతం అభిషేకాలతో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మరికల్ గ్రామ మాజీ సర్పంచ్ పాండురంగయ్య మాట్లాడుతూ మరికల్ అయ్యప్ప దేవాలయంలో స్వామి వారి జన్మదిన వేడుకలను నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమం లో నవీన్,యశ్వంత్,నరేష్,అరుణ్,మనీ రిషీత్ తదితరులు పాల్గొన్నారు.



## భావితరాలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితం స్ఫూర్తిదాయకం

### ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా జిల్లా అధ్యక్షులు ఇందారపు రాజ మల్లయ్య



ప్రజా గొంతుక న్యూస్, (ఏప్రిల్ 14)సూర్యాపేట : భావితరాలకు భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితం స్ఫూర్తిదాయకమని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు ఇందారపు రాజ మల్లయ్య అన్నారు.రాజ్యాంగం నిర్మాత డా. బి. ఆర్. ప్రపంచ మేధావి, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా ఆమ్ ఆద్మీ పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఇందారపు రాజమల్లయ్య ఆధ్వర్యంలో రైతు బజారు సెంటర్ లోని డా. బి. ఆర్. అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సార్వాబౌమాదికారం, స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం, ధ్యేయంగా రాజ్యాంగం రాసిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ప్రపంచం లోనే అతిపెద్ద ప్రజాస్వామిక రాజ్యాగం రాసిన ఘనత అంబేద్కర్ కే దక్కిందనిఆయన అన్నారు. ప్రజల చే ఎన్నుకోబడి, ప్రజలు కొరకు పరి పరిపాలన సాగించే ప్రభుత్వాల ఏర్పాటు అనేది మహొన్నత మైన విధానం అని ఈ సందర్భంగా ఘనంగా కొనియాడారు. ఈ కార్యక్రమం లో ఆమ్ ఆద్మీ పార్టీ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మెరుగు విక్రమేంద్ కుమార్, జిల్లా కోశాధికారి గ్యార అంజయ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సువర్ణ శ్రీ జ్యూయలర్స్ షాప్ ను ప్రారంభించిన

### మాజీ జెడ్పీటీసీ గాలి రవికుమార్ గౌడ్.

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడునల్లగొండ జిల్లా గుర్రంపోడు మండల కేంద్రంలోని నాంపల్లి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన సువర్ణ శ్రీ జ్యూయలర్స్ షాప్ ను సోమవారం మండల మాజీ జెడ్పీటీసీ గాలి రవికుమార్ గౌడ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల కేంద్రంలో అన్ని రకాల ఆధునిక బంగారు ఆభరణాలు లభించే పెద్ద షాపును ప్రారంభించడం అభినందనీయమని అన్నారు.సువర్ణ శ్రీ జ్యూయలర్స్ యజమానులు తరిటె సుధాకర్,తరిటె రమణయ్య, జాజం సాయి లు మాట్లాడుతూ.. తమ వద్ద అన్ని రకముల కేడియం బంగారు ఆభరణాలు సరసమైన ధరలకు లభిస్తాయని, మొదటి 15 రోజులు ఆభరణాల తయారీ చార్జీలు(మజూరీ) ఉండవని ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల యాదవ మహాసభ అధ్యక్షులు జాల చిన్న సత్తయ్య యాదవ్,మాజీ ఎంపీటీసీ కుప్ప రాములు గౌడ్,మాజీ సర్పంచ్ సయ్యద్ మియా,ఉప సర్పంచ్ పగిళ్ల లాలయ్య,రావుల సైదులు(ఆర్.ఎస్) గౌడ్,జాల యాదయ్య,వెలుగు యాదయ్య సుదిరాజ్, రావుల కొండలు(టీ.కే) గౌడ్,రావుల శ్రీనివాస్(టీ.ఎస్) గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)నాగార్జున సాగర్ నియోజక వర్గం:ఏప్రిల్:14

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం నిడమనూరు మండల కేంద్రంలో దళిత సంఘాలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కే వి పి ఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను,యం ఆర్ పి ఎస్ జిల్లా కార్యదర్శి బొజ్జ చిన్న మాదిగ, టి డి ఎస్ ఎస్ జిల్లా అధ్యక్షులు పోలే రవి లు మాట్లాడుతూ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దళితుల అభ్యున్నతి కొరకు అంబేద్కర్ తన జీవితాంతం కృషి చేశారని, బడుగు బలహీన వర్గాలు సమాజంలో ఉన్నతంగా ఎదగాలని కలలు కన్నాడని, చిన్నతనం నుండి అనేక అవమానాలు ఎదుర్కొని ఉన్నత చదువులు చదివి నేడు ప్రపంచం గర్వించదగ్గ స్థాయికి ఆయన కీర్తి ప్రతిష్టలు పెరిగాయని వారన్నారు. మనుషులంతా సమానమేనని, సమాజంలో తారతమ్యాలు లేకుండా జనాభా నిష్పత్తి ప్రకారం అందరికీ అన్ని సమాన అవకాశాలు రావాలని ఆయన పోరాటాలు చేశారని వారు అన్నారు. ప్రపంచంలోనే అత్యధిక జ్ఞానాన్ని సంపాదించిన మేధావులలో చోటు సంపాదించుకొని భారతదేశానికి రాజ్యాంగాన్ని రచించడంలో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఎదుర్కొని పూర్తి చేశాడని వారన్నారు. జ్ఞానం ఎవరి సొత్తు కాదని నిరూపించి అది చదువుతోటే సాధ్యమవుతుంది అని, అందరికీ ఉచిత విద్య కావాలని ఆయన పోరాడారని ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కందుకూరి కోటేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు బొజ్జ పుల్లయ్య, బీసీ సంఘం నాయకులు కోమటి వెంకన్న సి ఐ టి యు మండల కన్వీనర్ కోమండ్ల గురవయ్య, తోటపల్లి బాలనారాయణ, కొంచెం శేఖర్, కత్తుల నాగరాజు, బొజ్జ నాగయ్య,బొజ్జ శేఖర్, పేలపూడి కోటయ్య, ఉప్పునూరి కిరణ్, భాష్పాక సైదులు, భాష్పాక రాము, ఒగ్గు రాములు, వెంకన్న, బిజిలి బిక్షం, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు

# మంత్రి పదవి తనకు కాకుండా వలసవాదులకు ఇస్తే ఉమ్మడి జిల్లా గొంతు కోసినట్టే






ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల ( ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్)మంచిర్యాల పట్టణంలో సోమవారం పర్యటించిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క శ్రీధర్ బాబు పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్సాగర్ రావు తో కలిసి ఐబీ లో నూతనంగా నిర్మిస్తున్న మాతా,శిశు , సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని సందర్శించారు. అనంతరం నూతనంగా నిర్మించిన అంబెద్కర్ విగ్రహం ఆవిష్కరణ చేసినారు . ఆసుపత్రి ఎలా ఉండబోతోందో ఎమ్మెల్యే మంత్రులకు వివరించారు. మాతా శిశు ఆసుపత్రి గోదావరి సమీపాన కట్టవద్దని కోరినా గత పాలకులు వినిపించుకోలేదని భట్టి అన్నారు. పాదయాత్ర సందర్భంగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఐబీ స్తలంలో మాతా శిశు ఆసుపత్రి నిర్మిస్తామని హామీ ఇచ్చామని అనుకున్నట్లే నిర్మాణం ప్రారంభించామని తెలిపారు.ఏడాదిలోపు అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజాపాలనను తీసుకువచ్చామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. మంచిర్యాల లో ఐటీ పార్కు కు నిధులు కేటాయిస్తామని చెప్పారు. మంచిర్యాల ను పారిశ్రామికంగా అభివృద్ధి చేసి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. ప్రాణ హిత, చేవెళ్ల నీటి ప్రాజెక్టు నిర్మాణం చేసి సాగునీరు, తాగునీరు అందిస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం హైస్కూల్ మైదానంలో ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్నారు. టీఆరెస్ ప్రభుత్వం అర్ధాంతరంగా నిలిపివేసిన ప్రాజెక్టును ప్రారంభిస్తామని భరోసాను ఇచ్చారు. మంచిర్యాల నియోజకవర్గంపై తనకు ఎంతో మమకారం ఉందని తన నియోజకవర్గము మధిర ఎంతో ఈ సెగ్మెంట్ అంతే ఇస్తామన్నారు. ప్రేమ్ సాగర్ రావుతో ఉన్న సాన్నిహిత్యంతో అభివృద్ధి కి తప్పకుండా సహకరిస్తామని అన్నారు. 765 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం అభినందనీయమని కొనియాడారు.

## మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు సంచలన వ్యాఖ్యలు

రాజకీయ వర్గాల్లో ప్రకంపనలు సృష్టించాయి. హైస్కూల్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన సభలో ఉప ముఖ్యమంత్రి భట్టి ,శ్రీధర్ బాబు సమక్షంలో మంత్రి పదవి తన కాకుండా పార్టీ ఫిరాయింపు వలస వాదులకు ఇస్తే ఉమ్మడి ప్రజల గొంతుకోసినట్లేనని అన్నారు. మంచిర్యాల పోరాటాలగడ్డ అన్యాయం జరిగితే ఉద్యమిస్తారని అన్నారు. బీజేపీ, బీఆరెస్ పార్టీల చుట్టూ తిరిగిన వారిని అందలం ఎక్కించవద్దని కోరారు. అన్యాయం జరిగితే దేనికైనా సిద్ధమేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ ఎమ్మెల్యే హెడ్మా బొజ్జు . కలెక్టర్ కుమార్ దీపక్ ఎమ్మెల్యే దళిత సంఘాల నాయకులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## హాలియా రామాలయం లో

### శబరి గిరి అయ్యప్ప స్వామి పుట్టినరోజువేడుకలు

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: హాలియా: ఏప్రిల్:14 నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా రామాలయం లో శబరి గిరి అయ్యప్ప స్వామి పుట్టినరోజు వేడుక సందర్భంగా పంచామృతాభిషేకాలు నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో పానుగంటి మల్లయ్య గురుస్వామి అనంతయ్య భీష్మ చారి రమణారెడ్డి తాళ్లపాక బాలకృష్ణ చారి దుర్గారావు భవాని అమ్మ పొదిలి సైదులు కిలారి దుర్గాప్రసాద్ శీను సుబ్బు నరేష్ తదితరులు పాల్గొన్నారు



## చరిత్ర పూటల్లో శాశ్వత విజేత అంబేద్కర్

### ఘనంగా అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు దుమ్ముగూడెం మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో, వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ జయంతి వేడుకలను పురస్కరించుకొని దుమ్ముగూడెం పోలీసు శాఖ ఆధ్వర్యంలో సీఐ బొడ్డు. అశోక్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా చింతగుప్ప గ్రామంలో బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ మండల ఇన్చార్జ్ కొప్పుల నారాయణ, లక్ష్మీనగరంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ కన్వీనర్ కనితి రాముడు, తూరుబాక గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఆ పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా, రాజ్యాంగ నిర్మాతగా అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడుతూ, భారతదేశ చరిత్ర పుటల్లో చిరస్థాయిగా నిలిచే వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు టి. వెంకటప్పయ్య, పి. గణేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో పార్టీ సోషల్మీడియా మాజీ అధ్యక్షులు దామెర్ల శ్రీనివాసరావు, లీగల్ అడ్వయిజర్ కొత్త మల్లెస్వరావు, యూత్ కమిటీ కార్యదర్శి వాగే కిట్టు, ఎస్సీ సెల్ నాయకులు జంగిటి రాము, ఎస్టీ సెల్ నాయకులు సోయం కృష్ణ బాబు, రాయపూడి పుష్పరాజు, పాండ్ర.రాము,ఈటె.వీర్రాజు,పొడకలపల్లి శ్రీను,తదితరులు పాల్గొనగా బహుజన సమాజ్ పార్టీ నిర్వహించిన వేడుకల్లో బహుజన్ మండల అధ్యక్షుడు తుర్రం రాజు , మండల ఉపాధ్యక్షులు జక్కా. వెంకటేష్ , ప్రధాన కార్యదర్శి కొండా ప్రవీణ్ యువకులు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## శివన్నగూడ గ్రామంలో

### ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): మర్రిగూడ మండలం శివన్న గూడెంగ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ధాన్యం కొనుగోలు ఆలస్యం అవుతుంది రైతులు ఇబ్బంది పడుతున్నారని ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం తెలంగాణ రైతు సంఘ ఆధ్వర్యంలో మర్రిగూడ మండల పరిధిలోని శివన్నగూడ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రైతుల సమస్యలు తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సెంటర్కు ఇప్పటివరకు దాదాపు 60 మంది రైతులు నాలుగు రోజుల నుండి వడ్లు రాశులు పోసుకొని పడిగాపులు కాస్తున్నారని ఇంతవరకు కొనుగోలు చేయడం లేదని ఆయన అన్నారు గోనె సంచులు ఇంతవరకు రాలేదని ఆయన అన్నారు ఇంకా ధాన్యం రావాల్సి ఉందని కొనుగోలు చేయడంలో అధికారులు ఆలస్యం చేస్తున్నారని దీనివలన కాంట వేసే సమయంలో రైతులకు నష్టం జరుగుతుందని ప్రభుత్వం కొత్త గోనె సంచులు ఇవ్వాలని రైతులు కోరుతున్నారని ఆయన అన్నారు . తడిచిన ధాన్యాన్ని తేమతో సంబంధం లేకుండా కొనుగోలు చేసి రైతులు ఆదుకోవాలని అన్నారు దీంతో పాటు రైతు మద్దతు ధర ఇచ్చిన సన్నబడ్లకే కాకుండా దొడ్డు రకం వడ్లు కూడా 500 రూపాయలు బోనస్ ఇవ్వాలని గతంలో బోనస్ జమ కాని రైతులకు బోనస్ ఇవ్వాలని అన్నారు. ఎండలు బాగా ఉన్నందున అక్కడికి వచ్చే రైతులకు అమాలి కార్మికులకు మంచినీళ్లు మజ్జిగ ప్యాకెట్లు కూర్చోవడానికి టెంట్లు మెడికల్ కిట్ అందుబాటులో ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ సిపిఎం మర్రిగూడ మండల కమిటీ సభ్యులు మైల సత్తయ్య ,ఎస్ .రామలింగా చారి ,ఈరటి వెంకటయ్య, గుండెగోని నరసింహ, బొజ్జమ్మ ,మద్ది జంగయ్య ,మోర యాదయ్య, బల్లెం యాదయ్య, పంగ రాములమ్మ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవులకు బైబిల్ తోపాటు రాజ్యాంగం ను బోధించాలి

### తెలంగాణా రాష్ట్ర క్రైస్తవ నాయకులు బిషప్. డా.దుర్గం ప్రభాకర్



ప్రజా గొంతుక న్యూస్, (ఏప్రిల్ 14), సూర్యాపేట:క్రైస్తవులకు బైబిల్ తోపాటు రాజ్యాంగం ను బోదించాలని తెలంగాణా రాష్ట్ర క్రైస్తవ నాయకులు బిషప్. డా.దుర్గం ప్రభాకర్ అన్నారు. ఆత్మకూర్ (యస్) డబ్ల్యూ. యం. ఇ షాలెం చర్చ్ నందు సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు, స్థానిక పాస్టర్ రెవ. డా.జలగం జేమ్స్ ఆధ్వర్యంలో ఘనంగా రాజ్యాంగ నిర్మాత, విశ్వ జ్ఞాన యోధుడు ,ప్రపంచ మేధావి, భారత ముద్దు బిడ్డ డా.బి.ఆర్. అంబేద్కర్ జన్మదినోత్సవం సందర్భంగా ఆయన చిత్ర పాఠనికి పూల మాల వేసి ఘనంగా జయంతినీ నిర్వహించి, స్విట్స్ పంచిపెట్టినారు. ప్రతి పాస్టర్ క్రైస్తవ భక్తులకు బైబిల్ తోపాటు రాజ్యాంగంను కూడా అవగాహనా కొరకు బోదించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో సూర్యాపేట రూరల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రెవ. ఏర్పుల క్రీస్థోఫర్, రెవ. డా. పంది మార్క్,రెవ. తడంన్కి కిరణ్ బాబు, రెవ. బానోత్ సుధాకర్, పాస్టర్ బొల్లెద్దు మోజెస్, పాస్టర్ రెడ్డిపల్లి ప్రేమ్ సాగర్,మేరుగు వెంకన్న, సన్నీ పాల్, జలగం రాజు,పాస్టర్ నకిరేకంటి సైమన్, పాల్వాయి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి,

## నివాళులర్పించిన మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు,



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రామచంద్రాపురం ఏప్రిల్ 14,తెల్లాపూర్ మున్సిపాలిటీ కొల్లూరులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి, కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, పటాన్చెరువు నియోజక వర్గం బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జి ఆదర్శ్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరమ్ మాజీ అధ్యక్షులు మల్లేపల్లి సోమి రెడ్డి, పటాన్చెరువు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, బొల్లారం మాజీ జడ్పీటీసీ కోలన్ బాల్ రెడ్డి, మాజీ కార్పోరేటర్ తొంట అంజయ్య, పి ఎ సి ఎస్ ఛైర్మన్ మల్లేపల్లి బుచ్చి రెడ్డి తెల్లాపూర్ మున్సిపాలిటి మాజీ వైస్ ఛైర్మన్ రాములు గౌడ్ గారు ఇతర ప్రజాప్రతినిదులు నాయకులు కార్యకర్తలు అందరికి హృదయపూర్వక ధన్యవాదములు

# అరూరులో అంబేద్కర్ జయంతి వేడుకలు



వలిగొండ ఏప్రిల్ 14 ప్రజా గొంతుక ప్రతినిధి వలిగొండ మండలంలోని అరూర్.గ్రామంలో సోమవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134.వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రచించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడిలా మన్ననలు పొందారని ఆయన రచించిన రాజ్యాంగం వల్లనే మనం ఈనాడు ప్రభుత్వం నడుస్తున్నదని పాలకులం కాగలుగుతున్నామని ఆయన అన్నారు అలాగే డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి ఆధ్వర్యంలో.అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో బుర్ర నరసింహ కసిర బోయిన లింగయ్య కుమారు తదితరులు పాల్గొన్నారు



## బిజెపిలో యూనియన్ మినిస్టర్ అయ్యే అవకాశం ఉన్న కాంగ్రెస్ లో జాయిన్ అయ్యాను

# ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

ప్రజా గొంతుక న్యూస్ రామకృష్ణాపూర్ ( ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్)



రామకృష్ణాపూర్ జైపూర్ మండల కేంద్రంలో సోమవారం వివేక్ వెంకటస్వామి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ.తొ కలిసి విగ్రహాలని ఆవిష్కరించినారు అనంతరం మాట్లాడుతూమంచిర్యాల లో ఇవ్వాల డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మీటింగ్ లో కొందరు నాపై పరోక్షంగా విమర్శలు చేయడం పట్ల ఆ వ్యాఖ్యలను ఖండిస్తూ వాస్తవ పరిస్థితులను తెలిపారు.కాక కుటుంబం అంటేనే సేవ చేసే కుటుంబమని సీఎం రేవంత్ రెడ్డి గుర్తించారు వచ్చే ఎన్నికల్లో ఈ కుటుంబం ద్వారానే కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని సీఎం రేవంత్ రెడ్డి తన ఇంటికి వచ్చి కాంగ్రెస్ లో చేరాలని కోరారుపార్టీలు మారడం కాదు ప్రజలకు..ఎంత వరకు మంచి చేశాం అనేది ముఖ్యంపెద్దపల్లి పార్లమెంటు పరిధిలో ఇప్పటివరకు కాకా కుటుంబం నుంచే ఎంపీలుగా గెలిచి సత్తా చాటం దమ్ము ధైర్యం ఉంటే నాపై పోటీ చేయాలని అహంకారంతో గత ఎమ్మెల్యే బాల్క సుమన్ సవాల్ చేశాడు సవాళ్లను స్వీకరించి 22 రోజులలోనే ప్రచారం చేసి సుమన్ చిత్తుగా ఓడించి సత్తా చూపాను గడ్డం ఫ్యామిలీ నుంచి పోటీ చేస్తేనే ఈ ప్రాంతం లో కాంగ్రెస్ పార్టీ గెలిచిందిస్వయంగా సీఎం రేవంత్ రెడ్డి నన్ను కాంగ్రెస్ పార్టీ లో రామన్నారు బిజెపి లో యూనియన్ మినిస్టర్ అయ్యే అవకాశం ఉన్న కూడా నేను కాంగ్రెస్ పార్టీ లో జాయిన్ అయ్యాను 2019 లో నాకు ఎంపీగా పోటీ చేసే అవకాశం ఇవ్వకుండా కేసీఆర్.. చివరి నిమిషం వరకు నమ్మించి గొంతు కోశాడు కెసిఆర్ ను ఓడించడమే టార్గెట్ గా చేసుకుని గత ఎన్నికల్లో కొట్లాడి ఓడించి కాక కుటుంబం అంటే ఏంటో చూపా.న్యాయం..కోసం పని చేస్తా... చట్ట పరిధిలోనీ పనులకే నా మద్దతు నా అండా అనేది కొందరు పోలీసులను అడ్డుపెట్టుకొని బ్లాక్మెయిల్ రాజకీయాలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారు అలాంటి రాజకీయాలు అంటే నాకు అసహ్యం నియోజకవర్గం లో ఏ నాయకుడు ఏం చేస్తున్నారో ప్రజలు గమనిస్తున్నారు నేను వచ్చాక చెన్నూరు నియోజకవర్గం లో ఇసుక,బియ్యం దందాలకు అడ్డుకట్ట వేశాను చెన్నూరు నియోజవర్గ ప్రజల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న. నాయకులు మంచి పనులు చేస్తేనే ప్రజల్లో గుర్తింపు ఉంటుంది. ఆ గుర్తింపే ఎన్నికల్లో గెలుపుకు నాంది అవుతుంది. అని ఈ సందర్భంగా పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల భారతరత్న డా' బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం లో టీపీసీసీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణా రావు మరియు చైర్మన్ పన్నాల అంజిరెడ్డి అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తూముకుంట అంక్షా రెడ్డి పిలుపు మేరకు కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు పుల్లూరి వెంకటేష్ గౌడ్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్, కోరుట్ల టౌన్ అధ్యక్షులు తిరుమల గంగాధర్, ఉపాధ్యక్షులు ఎం.ఏ నయీమ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్, ఉపాధ్యక్షులు ముక్కెర రాజేష్, టౌన్ మహిళా అధ్యక్షులు మచ్చ కవిత, డైరెక్టర్ మహమ్మద్ అయ్యుబ్, దోడ రంజిత్, మరిపెల్లి జనార్దన్, సరికెళ్ళ నరేష్, తెడ్డు విజయ్, కాంగ్రెస్ నాయకులు ఏనుగు రకేష్ రెడ్డి, నవీన్ రెడ్డి, అయిండ్ల గణేష్, మరుపాక సుమన్, కిషోర్, మహేష్, అదీబ్ తదితరులు పాల్గొన్నారు



# సన్న బియ్యం లబ్ధిదారు ఇంట్లో భోజనంచేసిన జువ్వడి కృష్ణారావు

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల తెలంగాణ రాష్ట ము లో ని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గత శాసనసభ ఎన్నికల్లో ప్రజలందరికీ కూడా సన్నబియ్యం పంపిణీ చేస్తామని ఎన్నికల మేనిఫెస్టో లో ప్రకటించిన దానికి కట్టుబడి రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టిందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడుజువ్వడి కృష్ణారావు అన్నారు నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలోని సన్న బియ్యం లబ్ధిదారు ద్యావన పల్లి గంగఇంటిలో ఈరోజు భోజనం చేసిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన ప్రతి హామీని అమలు చేసి తీరుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో కృష్ణారావుతో పాటు కోరుట్ల మండల పట్టణ కాంగ్రెస్ పార్టీల అధ్యక్షులు కొంతం రాజం తిరుమల గంగాధర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఎల్లేటి మహిపాల్ రెడ్డి పట్టణ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మచ్చ కవిత మాజీ కౌన్సిలర్ ఎంబెరి నాగభూషణం ఏం బేరి సత్యనారాయణ నేమూరి భూమయ్య చిటిమెల్లి రంజిత్ గుప్తా బొల్లె నరసయ్య చిలువేరి విజయ్అయిండ్ల గణేష్ తెడ్డు విజయ్ తదితరులు పాల్గొన్నారు



## అంబేద్కర్జయంతిఉత్సవాలలోపాల్గొన్నకాంగ్రెస్ పార్టీసీనియర్నాయకులుజువ్వాడికృష్ణారావు

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల నవభారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు కోరుట్ల నియోజకవర్గంలోని కోరుట్ల మెట్టుపల్లి పట్టణాలతో పాటు పలు గ్రామాలలో మండల కేంద్రాలలో జరిగిన కార్యక్రమాలలో పాల్గొన్నారు ఇబ్రహీంపట్నం మండలంలోని కేశపూర్ గ్రామంలో జరిగిన డాక్టర్ అంబేద్కర్ నూతన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు అంతకుముందు కోరుట్ల పట్టణంలో కొత్త బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన అనంతరం కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో మొక్కలు నాటారు అనంతరం మెట్పల్లి పట్టణంలోనూ జరిగిన కార్యక్రమంలో పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు మెట్టుపల్లి మండలం వెల్లుల్ల లో జరిగిన అంబేద్కర్ జయంతి అన్నదానకార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జువ్వడి కృష్ణారావు తో పాటు కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు పన్నాల అంజిరెడ్డి ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్ష ఉపాధ్యక్షులు బోరిగం రాజు ఏల్లల వెంకటరెడ్డి జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షులు నాయిని సురేష్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీసెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేశం గౌడ్ కోరుట్ల మెట్టుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం తిప్పిరెడ్డి అంజిరెడ్డి కోరుట్ల మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కోరుట్ల పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మచ్చ కవిత,నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి నేమూరి భూమయ్య జట్టి లింగం దేవేందర్ బుస రాజేశ్వర్ రమేష్ రామరాజు పురుషోత్తం శేఖమహ్మద్ పూదరి నర్సాగౌడ్ ఎండి రైసోద్దీన్ పూదరి రాము సురేష్ కొంతం నవీన్ లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## సర్వారం గ్రామంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్ హుజూర్నగర్సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం సర్వారం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత దళిత బహుజన వర్గాల ఆశజ్యోతి భారతరత్న డాక్టర్ బి.ఆర్. బాబాసాహెబ్ అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా సోమవారం మహనీయుని విగ్రహనికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గ్రామ ప్రజలకు ఆయన చేసిన సేవలను వివరిస్తూ స్వీట్లు పంపిణీ చేశారు యువత ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని గ్రామ యువతను కోరారు ఈ కార్యక్రమంలో సాముల వెంకరెడ్డి రామిరెడ్డి శ్రీనివాసరెడ్డి నాగిరెడ్డి దొంతగాని మట్టపల్లి పెండెం కోటేష్ బరిగేల బజారమ్మ వీరయ్య మట్టపల్లి కృష్ణ బరిగేల పద్మ ప్రేమిల భీమపంగు వెంకటేశ్వర్లు జై భీమ్ యూత్ సభ్యులు నరసింహ కోటేష్ ల్యాబ్ చంటి రవి రాజేష్ అజయ్ పండు శ్రీకాంత్ స్వామిదాసు నాగరాజు వేణు తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగాన్ని పాఠ్యాంశాల్లో చేర్చినప్పుడే అంబేద్కర్ కు నిజమైన నివాళి

ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్



ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల ప్రపంచంలోనే లిఖితపూర్వకంగా రచించిన అతిపెద్ద సర్వసత్తక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర భారత రాజ్యాంగాన్ని పాఠ్యాంశాల్లో చేర్చినప్పుడే మహనీయుడు బాబాసాహెబ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కు నిజమైన నివాళులు అని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ,అంబేద్కర్ సంఘాల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ అన్నారు.బాబాసాహెబ్ బి ఆర్ అంబేద్కర్ 134 వ జయంతోత్సవాలను పురష్కరించుకోని కోరుట్లలోని అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణరావుతో కలిసి పూలమాలతో ఘన నివాళులు అర్పించారు. ఈసందర్భంగా పేట భాస్కర్ మాట్లాడుతూ మహనీయుడు అంబేద్కర్ తన జీవితాన్ని,తన కుటుంబాన్ని, తన వయస్సును లెక్క చేయకుండా దేశం కోసం, దేశంలోని పౌరులు అనగారిన ప్రజలకోసం సర్వస్వం త్యాగం చేసి అదించిన రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసే కుట్రలు జరుగుతున్నాయని అందుకే రాబోయే సమాజానికి రాజ్యాంగం పట్ల గౌరవం, దానిలోని విలువైన సమాచారం తెలియాలంటే పాఠ్యాంశాల్లో రాజ్యాంగం పెట్టడమే ఉత్తమమని చిన్న వయసునుండే అభ్యసించడం వల్ల యువతకు రాజ్యాంగం పట్ల పరిపూర్ణమైన అవగాహన పెరుగుతుందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పేట భాస్కర్ విజ్ఞప్తి చేశారు. తన వెంట వివిధ ప్రజాసంఘాల నాయకులు చెన్న విశ్వనాథం, పసుల కృష్ణ ప్రసాద్, ఎలిశెట్టి గంగారెడ్డి, షాహేద్ మహ్మద్ షేక్,ఇట్యాల రాజేందర్, చింత భూమేష్ తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ మనందరికీ ఒక మార్గదర్శి..



ఉప్పల్ నియోజకవర్గం 14 ఏప్రిల్ 2028 ఉప్పల్ డివిజన్.భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 135 వా జయంతి సందర్భంగా చిలకనగర్ ,హబ్సిగూడ, మల్లాపూర్ డివిజన్లో జరిగిన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన షెడ్యూల్ కులాల పరిరక్షణ హక్కుల సేవ సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఉప్పల్ నియోజకవర్గ మాల సంఘాల ఇంచార్జ్ (%జీూజ%) బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు శేఖర్ మాస మాట్లాడుతూ అంబేద్కర్ 1947 ఆగస్టు 29 నుండి జనవరి 24, 1950 వరకు భారతదేశానికి న్యాయ మంత్రిగా పనిచేశారు. అనేక దేశాలు తిరిగి భారతదేశానికి అవసరమైనటువంటి ఒక పటిష్టమైన వ్యవస్థను తీసుకురావడానికి ఆయన రచించిన భారత రాజ్యాంగాన్నిజనవరి 26, 1950 ఆమోదం పొంది అమలులోకి రావడం జరిగింది. దేశానికి పటిష్టమైనటువంటి రాజ్యాంగాన్ని రూపొందించినందున అంబేద్కర్ 'భారత రాజ్యాంగ పితామహుడు' అని కూడా పిలుస్తారు. ఈ కార్యక్రమంలో సందీప్ భూషణ్, శ్రీనివాస్ ,వీర భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి నివాళులర్పించిన మాజీ కార్పొరేటర్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రామచంద్రపురం ఏప్రిల్ 14 ఈరోజు రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా రామచంద్రపురం లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించడం జరిగింది మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య కురుమ, మరియు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పటాన్చెరు నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ కోఆర్డినేటర్ వి ఆదర్శ రెడ్డి, పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది,ఈ కార్యక్రమంలో కావలి శ్రీరాములు పరమేష్ గడ్డం కుమార్ అప్పల భాస్కరసుంకు స్వామి మరియు చాలామంది అంబేద్కర్ ఆశయా లు సాధించే అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించడం జరిగింది

## మరికల్ గ్రామంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు





ప్రజా గొంతుక,చౌడాపూర్:మండల పరిధిలోని మరికల్ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కటింగ్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అంటరానివారుగా పరిగణించబడే పేద కుటుంబంలో పుట్టినా ఎదురుచూపులు కాచుకుంటూ ఎదిగి వచ్చారన్నారు. సాంఘిక పరమైన ఆర్థికపరమైన అవమానాలతో నిరంతరం పోరాడుతూ స్వయంకృషితో పైకి వచ్చారు.ఎన్ని కష్టాలు ఎదురైనప్పటికీ విదేశాలలో విద్యాభ్యాసం పూర్తిచేసి జాతి గర్వించే స్థాయికి ఎదిగారని కొనియాడారు.స్వేచ్ఛ సమానత్వం కోసం,బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప వ్యక్తి మహనీయుడు అంబేద్కర్,భారత రాజ్యాంగ నిర్మాత,సామాజిక సంస్కర్తగా ఆయన చేసిన కృషిని స్మరించుకుంటూ,సామాజిక న్యాయం సమానత్వ సాధన కోసం ఆయన ఆదర్శాలను అనుసరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ రామ్మోహన్ శర్మ,మాజీ సర్పంచ్ పాండురంగయ్య,దామోదర్ రెడ్డి,సత్యకుమార్,కటికే శ్రీనివాసులు,మల్లికార్జున్,మల్లేష్,నర్సిములు,పాండు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే సంజయ్ కి భారత రాజ్యాంగ పుస్తకాన్ని అందజేసిన దళిత సంఘాల నాయకులు

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కి దళిత సంఘాల సీనియర్ నాయకులు పొట్ట సురేందర్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ పుస్తకాన్ని అందజేశారు. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా పీపుల్స్ సంస్థ నిర్వహించిన సర్వేలో 12వ ర్యాంక్ వచ్చిన సందర్భంగా దళిత సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పనితీరును కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘాల రాష్ట్ర నాయకులు ఉయ్యాల నర్సయ్య , డివిజన్ అధ్యక్షుడు శోభన్ , నాగేష్, మాల మాదిగ సంఘాల అధ్యక్షులు పొట్ట లక్ష్మణ్, శనిగరపు రాజేష్,సురేష్ కోడిపల్లి, సామల గంగానర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు



మేడిపల్లి మండలం 14 ఏప్రిల్ 2025 బోడుప్పల్ మున్సిపల్ పరిధిలోని 13వ డివిజన్ నందు దేవేందర్ నగర్ పేస్టు కాలనీలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దాన గళ్ళ యాదగిరి ,దర్శన్,13వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోపురాములు పాల్గొన్నారు ,ఈ సందర్భంగా దానగల్లు యాదగిరి మాట్లాడుతూ భారతదేశానికి ఒక గొప్ప రాజ్యాంగాన్ని అందించినటువంటి మహానీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు అలాంటి మహోన్నత వ్యక్తిని మనం ఈరోజు గుర్తు చేసుకోవడం ఎంతైనా ఒక గొప్ప విషయం అని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో కాలనీ జనరల్ సెక్రటరీ నాగభూషణం, కోశాధికారి మల్లె పాక శంకర్, సోషల్ మీడియా ఇంచార్జ్ మల్లెపాక శేఖర్ కాంత్,నానాజీ,సీనియర్ సభ్యులు మాజీ అధ్యక్షులు భగవంతు, అమిత్, రమేష్ ఇంకా యూత్ శివ, భీమ్ తదితరులు పాల్గొనడం జరిగింది

## ఘనంగా బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్, ( జమ్మికుంట) ప్రతినిధి రాజు యాదవ్డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా జమ్మికుంట మండలం వెంకటేశ్వర పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలావేశి, ఘనంగా అంబేద్కర్ జయంతిని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరమనేని పరశురాం మాట్లాడుతూ..అంబేద్కర్ రచించినటువంటి రాజ్యాంగాన్ని ప్రపంచ దేశాలు, సైతం మన రాజ్యాంగాన్ని రచించిన బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఫిషర్ మెన్ స్టేట్ కార్యదర్శి పింగిలి రాకేష్, మార్కెట్ డైరెక్టర్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్, గ్రామ అధ్యక్షులు పోల్సాని సాగర్ రావు, మాజీ సర్పంచ్, రాజ్ కుమార్ ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిరివేన శ్రీనివాస్, దొగ్గల భాస్కర్, కొండు బిక్షపతి , బండారి శ్రీధర్, కోరపల్లి కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ప్రభాకర్ రావు,జంపయ్య ,రాజయ్య ,కొండ తిరుపతి, రాజు, చందు, లింగయ్య తదితరులు గ్రామ ప్రజలు నాయకులు వివిధ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు



## నవయుగ వైతాలికుడు అంబేద్కర్.

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) గాజులపల్లి నరసింహ మాట్లాడుతూ.... జీవితాన్ని దళిత జాతుల ఉన్నతికి అంకితం చేసిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని అన్నారు డాక్టర్.బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఇందులో భాగంగా జయంతి సందర్భంగా పురస్కరించుకొని కేక్ కటింగ్ చేయటం జరిగింది.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ,,,భారతదేశ ప్రథమ న్యాయశాఖ మంత్రిగా,రాజ్యాంగ రచన సంఘ అధ్యక్షునిగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని చెప్పారు. ప్రతి పౌరునికి ప్రాథమిక హక్కులు లభించడానికి, చట్టం ముందు అందరూ సమానులేనని చాటడానికి,అస్పృశ్యత నేరం అన్న అంశాన్ని చట్టబద్ధం చేయడానికి ఆయన చేసిన కృషి మూల కారణమని పేర్కొన్నారు.తరతరాలుగా మతం పేరుతో బూజు పట్టిన భావాలతో తోటి వారిని ముఖ్యంగా మహిళలను విచక్షణకు,అవమానాలకు,అన్యాయానికి,అత్యాచారాలకు గురి చేస్తున్న వ్యవస్థపై పోరాటంలో భాగంగా ఆయన హిందూ కోడ్ బిల్లును రూపొందించారన్నారు.

## సమ సమాజ స్థాపకుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్....

### ఎమ్మార్పీఎస్ ఖమ్మం జిల్లా నాయకులు మంద అశోక్ మాదిగ





ప్రజా గొంతుక న్యూస్//బోనకల్ ప్రతినిధి మంద అశోక్బోనకల్ మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి పురస్కరించుకుని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీ నుండి డప్పుల ప్రదర్శనతో ర్యాలీ నిర్వహించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో సత్కరించి ఘనంగా నివాళులర్పించిన ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ. ఈ కార్యక్రమనికి సభ అధ్యక్షులు మంద నాగరాజు మాదిగ అధ్యక్షత వహించగా వివిధ రాజకీయ పార్టీల నాయకులు కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు. వక్తలు మాట్లాడుతూ అంబేద్కర్ మహోన్నత మూర్తి అని న్యాయ కోవిదుడు అని సమాజంలో అన్ని మతాలు అన్ని వర్గాలు సమానమని వెనకబడిపోయిన నిమ్న జాతుల కోసం అంటరానితనం కుల వ్యవస్థపై అంబేద్కర్ గారి పోరాటం చేయడం జరిగిందని ఏదైతే భారత రాజ్యాంగాన్ని రచించే అవకాశం కలిగిందో వెనుకబడిన మరియు నిమ్నజాతుల కోసం రాజ్యాంగంలో విద్యా ఉద్యోగ రాజకీయ రిజర్వేషన్లు పొందుపరిచారని అంబేద్కర్ గారి గురించి మాట్లాడుతూ కొనియాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ రాష్ట్ర నాయకులు తాటికొండ వెంకటరత్నం మాదిగ,మాజీ జెడ్పిటిసి బానోత్ కొండ, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ యువనేత బీపీ నాయక్, ఎమ్మార్పీఎస్ మాజీ గ్రామ అధ్యక్షులు అన్నపాక ప్రసాద్, సీనియర్ నాయకులు అంతోటి ఆదినారాయణ, దాసరి శ్రీను,తెల్లూరి రమేష్, అంతోటి రాంబాబు, అచ్యుత్, ముత్తుస్వామి, అనిల్, గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను సాధించే పార్టీ బీజేపీ పార్టీ : రవికుమార్ యాదవ్



శేరిలింగంపల్లి ప్రతినిది, ఏప్రిల్ 14 (ప్రజాగొంతుక) : భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను సాధించే పార్టీ భారతీయ జనతా పార్టీ అని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం చందానగర్ డివిజన్ వేమన కాలనీ వీకర్ సెక్షన్, హైదర్ నగర్, ఆల్విన్ కాలనీ డివిజన్ మహంకాళి నగర్ చౌరస్తా మియాపూర్ డివిజన్ ఓంకార్ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ కేవలం ఒక వ్యక్తి కాదు, ఒక శక్తి, ఆయన తన జీవితాంతం అంటరానితనం మరియు కుల వివక్ష వంటి సామాజిక దురాచారాలపై పోరాటం చేస్తూ సమాజంలో వెనుకబడిన వర్గాల వారికి విద్య, సమానత్వం మరియు గౌరవం లభించే విధంగా కృషి చేసిన నాయకుడు అంబేద్కర్ ఆయన చేసిన అవిశ్రాంత కృషి ఫలితంగానే నేడు మన రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులను కలిపిస్తుందని గుర్తు చేస్తూ, భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో డాక్టర్ అంబేద్కర్ పోషించిన పాత్ర ఎన్నటికీ మరువలేనిది. ఆయన తన అపారమైన జ్ఞానంతో, దూరదృష్టితో ఒక బలమైన మరియు సమగ్రమైన రాజ్యాంగాన్ని మనకు అందించారు. ఈ రాజ్యాంగం దేశంలోని బలహీన వర్గాలకు ఒక రక్షణ కవచంలా నిలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, డివిజన్ అధ్యక్షులు, కంటెస్టెడ్ కార్పొరేటర్స్, మహిళా మోర్చా, బీజేవైఎం, దళిత మోర్చా, మరియు భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి ఎలిగేడు ఎలిగేడు మండలం ముప్పిరితోట గ్రామంలో సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు కార్యనిర్వహ సభ్యుడు గొలే లక్ష్మణ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ దళితులకే కాకుండా సంపంద వర్గాలకు న్యాయం చేసిన వ్యక్తి ఆని ఒక్క సామాజిక సంస్కర్త న్యాయవేత్త ఆర్థిక వేత్త రచయిత బహుభాష వేత్త పండితుడు వివిధ మతాల ఆలోచనపరుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని ప్రతి ఒక్కరూ సమాజంలో స్ఫూర్తిగా తీసుకోవాలని అని అన్నారు ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహణ అధ్యక్షుడు గోలే లక్ష్మణ్, తిరుపతి దామ సది అల్లి రమేష్, అల్లి లింగయ్య, చెవుల అజయ్ చీకటి సంతోష్ మారం రాజయ్య రాయమల్లు, మల్లేశం జిల్లి లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.




## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తున్న ప్రజా ప్రభుత్వం

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట ఏప్రిల్ 14 :హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో భారతరత్న డా.బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా అంబేద్కర్ సెంటర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేశారు అనంతరం అంబేద్కర్ సెంటర్ నుండి రైతు వేదిక వరకు పాదయాత్ర చేశారు. అనంతరం రైతు వేదిక సభలో మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు ఇందులో భాగంగానే ఎస్సీ వర్గీకరణతో మూడు దశాబ్దాల పోరాట ఆకాంక్షలు నెరవేర్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా, యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ స్కూళ్లతో నాణ్యమైన విద్య అందిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్ల పథకం, భూ భారతికి శ్రీకారం చుట్టడం ఆ మహనీయుడికి ఘన నివాళి అని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల మార్కెట్ వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్ , మండల పార్టీ అధ్యక్షులు దుదిపాల బుచ్చిరెడ్డి, మాజీ జెడ్పిటిసిలు చల్ల చక్రపాణి,మాజీ సర్పంచులు చిట్టి రెడ్డి రాజిరెడ్డి, అబ్బు ప్రకాష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామాల అధ్యక్షులు,కాంగ్రెస్ కార్యకర్తలు, ఎమ్మార్పీఎస్ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## యంసిపిఐ (యు) ఆధ్వర్యంలో డా.అంబేద్కర్ జయంతి వేడుకలు

శేరిలింగంపల్లి ప్రతినిది, ఏప్రిల్ 14 (ప్రజాగొంతుక) : యంసిపిఐ (యు) మియాపూర్ డివిజన్ ఆధ్వర్యంలో నడిగడ్డ తండా, ముజఫర్ అహమ్మద్ నగర్ లో రాజ్యాంగ నిర్మాత, దళితుల ఆశాజ్యోతి, ప్రపంచ మేధావి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్134వ జయంతిని మియాపూర్ డివిజన్ కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్, సహాయ కార్యదర్శి పల్లె మురళి, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ అంబేద్కర్ తన జీవితాన్ని దళితుల అభ్యున్నతి కోసం,మనుధర్మాన్ని తుద ముట్టించడం కోసం,సమాజంలో దళితులు గౌరవంగా బ్రతకడం కోసం,ఆర్థికంగా, రాజకీయంగా,సామాజికంగా ఎదగడం కోసం అంకితం చేశాడని, రాజ్యాంగంలో ఎన్నో హక్కులు పొందుపర్చడాని,అగ్రవర్ణాలపై ఆయన ఎన్నో పోరాటాలు జరిపాడని, గుడిమెట్లు,బడిమెట్లు ఎక్కే వీలు కల్పించాడని,మనిషిని మనిషిగా చూడని మనుధర్మ శాస్త్రాన్ని మంటల్లో కలిపాడని,బహుజన రాజ్యం రావాలని కలలు కన్నాడని,హిందు మతాన్ని బౌద్ధమతాన్ని స్వీకరించాడని,సమాన హక్కులు ప్రతిమనిషికి అందించాలని కోరాడని, ఈ దేశంలో అంటరానితనం పోవాలని అహర్నిశలు కృషి చేశాడని,ఆ మహనీయుని స్ఫూర్తితో ఆయన ఆశయ బాటలో పయనించాలని,ఈ దేశంలో లాల్ నీల్ జెండాలను ఏకం చేసి మార్క్సిజం, అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అమలుచేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలోయం సి పి ఐ (యు) గ్రేటర్ హైదరాబాద్ జిల్లా నాయకులు అంగడి పుష్ప, యార్లగడ్డ రాంబాబు, మియాపూర్ డివిజన్ నాయకులు, శివాని, యం డి సుల్తానా బేగం, డి నర్సింహా,మధు సూదన్,రజియా బేగం, దేవేందర్, రాములు, శ్రీకాంత్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



## బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమించిన వ్యక్తి డా. బీఆర్ అంబేద్కర్

శేరిలింగంపల్లి ప్రతినిది, ఏప్రిల్ 14 (ప్రజాగొంతుక) : డా.బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా కొండాపూర్ డివిజన్ పరిధిలోని సిద్దిక్ నగర్ లో అంబేద్కర్ విగ్రహానికి కార్పొరేటర్ హమీద్ పటేల్ పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ హమీద్ పటేల్ మాట్లాడుతూ, పేదల సంక్షేమం కోసం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమించిన వ్యక్తి బాబా సాహెబ్ డా. బీఆర్ అంబేద్కర్ అని అన్నారు. ఆ మహెూన్నత్తుడు చేసిన కృషి వల్లే వెనుకబడిన వర్గాలు సగర్వంగా ఎదగగలుగుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నందు, బసవ రాజు, లక్ష్మి బాయ్, తిరుపతి రెడ్డి, భాస్కర్, వినోద్ యాదవ్, శ్రీను, రవి, గణపతి, రవి శంకర్ నాయక్, జుబెర్, సాగర్ చౌదరి, వెంకటేష్, ఫాజిల్, సాయి కుమార్, చారీ, రాము యాదవ్, బళ్ళు, నయీమ్, అంజయ్య, యాదగిరి యాదవ్, సదరామ్, రమేష్, కుమార్, లడ్డు తదితరులు పాల్గొన్నారు.



## అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.. రాపోలు రాములు

మేడిపల్లి మండలం 14 ఏప్రిల్ 2025ప్రజా గొంతుక ప్రతినిధి బోడుప్పల్ మున్సిపల్ పరిధిలోని గౌతమ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాలనీలా అసోసియేషన్ చైర్మన్ రాపోలు రాములు ముఖ్యఅతిథిగా పాల్గొని పూలదండలు వేసి నివాళు లు అర్పించడం జరిగినది అనంతరం మాట్లాడుతూ అణగారినవర్గాల ఆశాజ్యోతి బడుగు బలహీన వర్గాల పెన్నిధి భారతదేశానికి ఒక గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు బలమైన నాయకుడు ఎన్నుకోవడం ఓటు హక్కు ద్వారానే అది సాధ్యమవుతుందని నమ్మి ఓటు హక్కును కల్పించిన అటువంటి గొప్ప వ్యక్తి అంబేద్కర్ . ఇంకా ఈ కార్యక్రమంలో గౌతమ్ నగర్ వెల్పర్ అసోసియేషన్ అధ్యక్షులు భూపతి సారయ్య ప్రధాన కార్యదర్శి ముత్యాలు, సలహాదారులు గఫూర్ మాజీ అధ్యక్షులు దుర్గయ్య, జాయింట్ సెక్రెటరీ వెంకటేష్, రవి ఉపాధ్యక్షులు ఉపేంద్ర చారి కాల్ మీ సభ్యులుఅబ్దుల్ కలాం, అమిత్ తదితరులు పాల్గొనడం జరిగినది

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు



ఉప్పల్ నియోజకవర్గం 14 ఏప్రిల్ 2025 ప్రజాగొంతక ప్రతినిధి ఉప్పల్ నియోజకవర్గం లోని చిలుక నగర్ డివిజన్ నందు షెడ్యూల్ కులాల సేవా సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు ఘనంగా ఏర్పాటు చేయడం జరిగినది .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్ మందమల్ల పరమేశ్వర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ గొప్ప దర్శనికుడు, భారత రాజ్యాంగ నిర్మాత, మొట్టమొదటి న్యాయ శాఖ మంత్రి నిత్యం అంటరానితనం విద్య కొరకై తప్పించిన గొప్ప వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అలాంటి మహనీయుని మనం తలుచుకోవడం గుర్తు చేసుకోవడం ఎంతో గొప్ప విషయం అని ఆయన అన్నారు. అనంతరం షెడ్యూల్ కులాల సేవా సంఘం అధ్యక్షులు కోంద్ర రాములు ప్రధాన కార్యదర్శి పల్నాటి డేవిడ్ ఆధ్వర్యంలో వచ్చిన అతిథులకు సత్కరించడం జరిగినది. కార్యక్రమం అనంతరం మేడ్చల్ మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ ఆధ్వర్యంలో భోజన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగినది. ఇంకా ఈ కార్యక్రమంలో చిలకనగర్ డివిజన్ ప్రెసిడెంట్ మల్కపల్లి రాజేష్, డివిజన్ ఇంచార్జ్ ఆగం రెడ్డి, షెడ్యూల్ కులాల సేవా సంఘం సభ్యులు రామ్ నరసయ్య, ఆంజనేయులు దామోదర్ ,అంజన్ కుమార్ ,పురుషోత్తం ,పొడిశెట్టి కృష్ణ, రామచంద్రం, మహేందర్ ,స్వామి, నాగయ్య, రవి ,చంద్రయ్య ,బలరాం, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు

## యాదయ్య జన్మదిన వేడుకల్లో పాల్గొన్న గోపాల్‌రెడ్డి..



ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు.. బిఆర్ఎస్ గుర్రంపోడు మండల యూత్ ప్రధాన కార్యదర్శి వేముల యాదయ్య జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నాడు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించి కేక్ కట్ చేసి సీట్లు పంచుకొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు పాశం గోపాల్ రెడ్డి మాట్లాడుతూ మీరు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు సాధించాలని అన్నారు ఈ కార్యక్రమంలో మునుకుంట్ల రాజేష్ రెడ్డి కూనూరు సైదిరెడ్డి, మేడి వెంకన్న, ఇస్మాయిల్, అమీర్, నల్ల శివ, శివరాజ్, మౌలానా, ప్రశాంత్, పవన్, శంకర్, భాటియా, అమీర్, చలమల్ల రాజు, అంజి, శ్రీకాంత్ రెడ్డి, గోవర్ధన చారి,



## జిల్లా కోర్టు లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు.

ప్రజా గొంతుక న్యూస్, ( జమ్మికుంట ప్రతినిధి) రాజు యాదవ్భారత రాజ్యాంగనిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడు కలను కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యద ర్శులు లింగంపెల్లి నాగరాజ్ , కందుల అరుణ్ కుమార్ ఆధ్వర్యం లో సోమవారం జిల్లా కోర్టు ఆవరణలోని డిజిటల్ లైబ్రరీ హా ల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో అతిథిగా పాల్గొన్న సీనియర్ న్యాయవాది పాక సజన్ కుమార్, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ లు అరెల్లి రాములు, గడ్డం లక్ష్మణ్ లు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి అనంతరం జయంతి సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం పలువురు న్యాయవాదులు మాట్లడుతూ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల ప్రజల హక్కుల కోసం పోరాడి ప్రపంచానికి ఆదర్శంగా నిలిచాడనీ, చదువు, బోధించు, సమీకరించు, పోరాడండి అనే మంత్రాన్ని మనకు బోధించాడని పేర్కొన్నారు. భారతీయ, రాజకీయవేత్త, సంఘ సంస్కర్త అయిన అంబేద్కర్ జయంతి నీ భారతదేశం లో సమానత్వ దినోత్సవం గా జరుపుకుంటారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసి యేషన్ కార్యవర్గ సభ్యులు, సీనియర్, జూనియర్ న్యా యవాదులు తదితరులు పాల్గొన్నారు.

## డా.బీఆర్ అంబేద్కర్ ఆశయాలు సాధించడమే ముఖ్య లక్ష్యం : ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి ప్రతినిది, ఏప్రిల్ 14 (ప్రజాగొంతుక) : అందరికీ సమాన హక్కులు ఉండాలని డా. బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పారని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పేర్కొన్నారు. భారత రాజ్యంగ నిర్మాత, భారత రత్న డా. బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా సోమవారం చందానగర్ డివిజన్ పరిధిలోని జిహెచ్ఎంసి కార్యాలయం, మక్తా మహబూబ్ పెట్ లోని డా. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు ఆయా డివిజన్ ల కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, మంజుల రఘునాథ్ రెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లడుతూ డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ రాసిన పటిష్ట రాజ్యాగం వల్లే దేశం సుస్థిరంగా ఉంది అని సమ సమాజ స్థాపన కోసం, సమానత్వం కోసం ఆయన కృషి ఎనలేనిది.చిన్న రాష్ట్రాలతోనే అభివృద్ధి సాధ్యమని చెప్పింది డాక్టర్ బీ.ఆర్ అంబేద్కరే.ఆయన బాటలోనే పయనించి దశాబ్దాల తెలంగాణ స్వరాష్ట్ర కాంక్షను సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో సాకారం చేసుకున్నాం. బోధించు, సమీకరించూ, పోరాడు అని చెప్పారని, ఆయన మార్గంలోనే పయనిద్దాం అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి ప్రతినిది, ఏప్రిల్ 14 (ప్రజాగొంతుక) : డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి పురస్కరించుకొని శేరిలింగంపల్లి డివిజన్ లోని గోపినగర్ దర్గా, రాగం దంపతులచే తమ సొంత ఖర్చులతో నిర్మించినటువంటి గోపినగర్ అంబేద్కర్ భవన్ యందు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి చిత్రపటానికి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గారు ముఖ్య అతిధులుగా విచ్చేసి పూలమాలవేసి నివాళులర్పించారు. అంబేద్కర్ భవన్ లో నూతనంగా ఏర్పాటుచేసిన లైబ్రరీ ని కార్పొరేటర్ సహచరలుతో కలిసి ప్రారంభించారు. అనంతరం గోపినగర్ అంబేద్కర్ భవన్ వద్ద ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమమును కార్పొరేటర్ రాగం ప్రారంభించారు. అనంతరం కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. వారిని స్మరించుకొని వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవటం ప్రతిఒక్కరి బాధ్యత అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి ఫలాలు ఎలా అందాలో గొప్ప నిర్దేశం చేసిన వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. అంబేద్కర్ ఒక జాతికి చెందిన వ్యక్తి కాదని అన్ని వర్గాల ఆరాధ్య దైవమన్నరు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చూపిన స్ఫూర్తితో ప్రతిఒక్కరు వారి అడుగుజాడల్లో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుల్మోహన్ పార్కు కాలనీ అధ్యక్షులు కాశిమ్ సర్, మాజీ కౌన్సిలర్ రాజేశ్వరమ్మ, ప్రొఫెసర్ పసునూరి రవీందర్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, తెల్లాపూర్ మాజీ కౌన్సిలర్ భరత్, యాదాగౌడ్, పద్మరావు, నరసింహ, సత్యనారాయణ, ముసలయ్య, రాజా, రమేష్, దస్తగిర్, పెంటయ్య, బాలనాయక్, దేవిప్రసాద్, సత్యనారాయణ, నర్సింలు, ప్రవీణ్, అబ్రహం, గండయ్య, జగదీశ్, యేసు రజాక్, ఖాజా, బాబ్బన్న, రియాజ్, అజాజ్, వెంకటేష్, రాందాస్, అబ్దుల్ ఘని స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.



## నేలకూలిన పిల్లర్ ను మాస్ లైన్ బృందం పరిశీలన

ప్రజా గొంతుక ఏప్రిల్ 14 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి ములకలపల్లి:సీతారామ ప్రాజెక్ట్ కాలువ లో నిర్మించిన వంతెన పిల్లర్ కృంగి,కూలిపోవడానికి అధికారుల నిర్లక్ష్యం,వంతెన నిర్మాణానికి సంబంధించిన కాంట్రాక్ట్,గుత్తేదారుల నాసిరకం పనికి నిదర్శనం అని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం అన్నారు.సోమవారం నాడు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ బృందం సీతారామ ప్రాజెక్ట్ కాలువ లో నిర్మించిన వంతెన కు క్రుంగి కూలిన పిల్లర్ ను పరిశీలించడం జరిగింది. పరిశీలించి ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం మాట్లాడుతూ.సీతారామ ప్రాజెక్ట్ కాలువ ములకలపల్లి మండల పరిధిలో పూసుకుంట నుండి కమలాపురం పంప్ హౌస్ వైపుగా ప్రవహించేందుకు నిర్మించిన కాలువ పాల్వంచ,ములకలపల్లి ప్రధాన రహదారి మార్గం మధ్య సీతారామ ప్రాజెక్ట్ కాలవ కు బయట నుండి వచ్చే వరద నీరు కాలవలో పడకుండా వంతెన నిర్మించి వంతెన నుండి వరద నీటిని బయటకు ప్రవహింప చేయటం కొరకు నిర్మించిన వంతెన పిల్లర్ క్రుంగి కూలిపోవడానికి ప్రధాన కారణం సంబంధిత అధికారులు పర్యవేక్షణ లోపం కాంట్రాక్టు,గుత్తేదారుల నాసిరకమైన పనుల నిర్లక్ష్యం వలన ఏడాదికాకముందే కృంగి కూలిపోవడనికి ప్రధాన కారణమని,కాంట్రాక్టర్లు జేబులు నింపుకోవడం కొరకు నాసిరకమైన మెటీరియల్ తో నిర్మించడం జరిగిందని.దీనికి సంబంధించిన అధికారులు పర్యవేక్షణ లేకపోవడం వల్ల ఈ విధమైన నాసిరకం పనులు చేయడానికి కారణమని,కొన్ని కోట్ల రూపాయలు గంగలో కలిసిపోయినాయని మండిపడ్డారు.నాసిరకం సిమెంటు ఇసుకతో భూమి క్రింద బేస్మెంట్ సరైన స్థితిలో నిర్మించకపోవడం వల్లే పిల్లర్ కృంగిపోవడానికి ప్రధాన కారణమని భూమికి కనీసం ఐదు మీటర్లు బేస్మెంట్ తో పిల్లర్ నిర్మించి ఉంటే ఈ పరిస్థితి వచ్చేదే కాదని పిల్లర్ కుంగిపోవడానికి ప్రధాన కారణం సంబంధిత అధికారులు,కాంట్రాక్టు గుత్తేదారుల నిర్లక్ష్యమే ప్రధాన కారణమని మండిపడ్డారు.సీతారామ కాలువపై నిర్మించిన వంతెనను వానాకాలం రాకముందే మరల పునర్దించకపోతే వంతెన కూలిపోయే ప్రమాదం ఉందని,వెంటనే యుద్ధ ప్రతిపదికన సంబంధిత అధికారులు కాంట్రాక్టర్లు పునర్నిర్మించాలని అధికారులను డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నూప భాస్కర్ జిల్లా కమిటీ సభ్యులు కల్లూరు కిషోర్, మాస్ లైన్ పార్టీ ములకలపల్లి,అన్నపురెడ్డిపల్లి సంయుక్త మండల కార్యదర్శి కొర్సా రామకృష్ణ పాల్గొనడం జరిగింది.

## అంగరంగ వైభవంగా అంబేద్కర్ జయంతి వేడుక

ప్రజా గొంతుక ఏప్రిల్ 14 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధిములకలపల్లి:మండల పరిధిలోని తిమ్మంపేట గ్రామం నందు అంబేద్కర్ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సామాజిక వేత్త,పాత్రికేయులు పోతుగంటి క్రాంతి మాట్లాడుతూ.కుల వివక్ష పై ఇంకా ప్రజలు అవగాహన పెంచుకోవాలని ఇంకా భారతదేశంలో దళిత స్త్రీలపై





అరాచకాలు జరుగుతూనే ఉన్నాయని వాటి గురించి ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని తెలియజేశారు.రాజ్యాంగం ప్రకారం ప్రతి ఒక్కరు సమానమేనని ఈరోజు ఏ మంత్రైన రాజ్యాంగం మీద ప్రమాణం చేసి తమ బాధ్యతలు నిర్వహించే విధంగా రాజ్యాంగం రూపొందించుకుందని తెలియజేశారు.ముఖ్యంగా దళిత స్త్రీలకు భద్రత లేకుండా జరుగుతుందని,స్త్రీలపై అనేక అఘాయిత్యాలు ఇంకా చేస్తున్నారని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో పాత్రికేయులు పోతుగంటి క్రాంతి,తెలంగాణ గిరిజన సంఘ నాయకులు గౌరీ నాగేశ్వరరావు,తిమ్మంపేట గ్రామ కమిటీ కాంగ్రెస్ అధ్యక్షులు శేషమట్ల వెంకటేశ్వరరావు,ఎంఎల్ పార్టీ నాయకులు పుప్పాల నాగేశ్వరరావు,తాంద్ర శ్రీనివాసరావు అలాగే దళిత అంబేద్కర్ జ్ఞాన వారసులు రాయల రాఘవులు,రాయల చంద్రం,రాయల రాములు,రాయల రమేష్ మరియు యువకులు,ఆడవారు మరియు పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## సమ సమాజ స్థాపకుడు... డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) ప్రేమ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ........ జీవితాన్ని దళిత జాతుల ఉన్నతికి అంకితం చేసిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని అన్నారు డాక్టర్.బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం కొండారెడ్డి పల్లి గ్రామంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఇందులో భాగంగా జయంతి సందర్భంగా పురస్కరించుకొని కేక్ కటింగ్ చేయటం జరిగింది.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ,,,భారతదేశ ప్రథమ న్యాయశాఖ మంత్రిగా,రాజ్యాంగ రచన సంఘ అధ్యక్షునిగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని చెప్పారు. ప్రతి పౌరునికి ప్రాథమిక హక్కులు లభించడానికి, చట్టం ముందు అందరూ సమానులేనని చాటడానికి,అస్పృశ్యత నేరం అన్న అంశాన్ని చట్టబద్ధం చేయడానికి ఆయన చేసిన కృషి మూల కారణమని పేర్కొన్నారు.తరతరాలుగా మతం పేరుతో బూజు పట్టిన భావాలతో తోటి వారిని ముఖ్యంగా మహిళలను వివక్షణకు,అవమానాలకు,అన్యాయానికి,అత్యాచారాలకు గురి చేస్తున్న వ్యవస్థపై పోరాటంలో భాగంగా ఆయన హిందూ కోడ్ బిల్లును రూపొందించారన్నారు.



## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామంలో గ్రామపంచాయతీ సెక్రటరీ సతీష్ కుమార్ నవయుగ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బొమ్మ అనిల్ కుమార్ మాజీ ఎంపీటీసీ సురుగు రాజమ్మ మాజీ సర్పంచ్ కల్లెం శ్రీనివాస్ రెడ్డి ఆదిమహావిష్ణు దేవాలయ చైర్మన్ వరకాంతం జంగారెడ్డి బొమ్మ మైసయ్య ఎస్ఎంసి మాజీ చైర్మన్ గట్టు సుధాకర్ రాసాల జంగయ్య పన్నాల రాజు రెడ్డి కుంటి యాదయ్య అంగన్వాడీ టీచర్లు కొయ్యగూర జంగమ్మ విజయలక్ష్మి ఫీల్డ్



అసిస్టెంట్ కుంటి పారిజాత కారోబార్ చింతకింది రమేష్ కుంటి శంకర్ బొమ్మ శివ బొమ్మ మల్లేష్ లవ్ యు అంబేద్కర్ సంగం కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగినది. అదేవిధంగాఇందిరా కాలనీలో నవయుగ అంబేద్కర్ యువజన సంఘ భవనం వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలే ఫోటోలకు పూలమాలలు వేసి జయంతి వేడుకలను నవయుగ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు బొమ్మ అనిల్ కుమార్ మరియు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి వడ్డేపల్లి నరసింహ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామపంచాయతీ సెక్రటరీ సతీష్ కుమార్ మాజీ ఎంపీటీసీ సురుగు రాజమ్మ ఆదిమహావిష్ణు దేవాలయ చైర్మన్ వ్రతం జంగారెడ్డి బొమ్మ మైసయ్య సురుగు శ్రీనివాస్ గట్టు సుధాకర్ బొమ్మ లింగస్వామి (వార్డ్ మెంబర్ )రాసాల జంగయ్య పన్నాల రాజు రెడ్డి రేవెల్లి సత్యనారాయణ పులిగిల్ల శ్రీనివాస్ హాజరైనారు. కార్యక్రమంలో ఆదిమహావిష్ణు దేవాలయ చైర్మన్ వరకాంతం జంగారెడ్డి మాట్లాడుతూ అతిపెద్ద రాజ్యాంగాన్ని చైర్మన్ గా ఉండి భారతదేశానికి రాజ్యాంగాన్ని రచించినటువంటి బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించడం జరిగిందని ఇందులో పాల్గొనడం మమ్మల్ని ఆహ్వానించిన సంఘం అధ్యక్షులు అనిల్ కుమార్ మరియు కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నవయుగ అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు బొమ్మ శివకుమార్ ప్రధాన కార్యదర్శి కుంటి శంకర్ కోశాధికారి పెద్దబొమ్మ మల్లేష్ సంఘం నాయకులు ఏసూరి నరసింహ బొమ్మ తిరుమల్ ఛీమర్ర లింగస్వామి ఉదరి రమేష్ బొమ్మ యాదయ్య బొమ్మ కిష్టయ్య బొమ్మలింగస్వామి వరకాల గణేష్ బొమ్మ కిషోర్ చీమకండ్ల శ్రీనివాస్ సుక్క యాదగిరి బొమ్మ విష్ణు చీమకండ్ల సాయి బొమ్మ వంశీ కుంటి అజయ్ బొమ్మ వంశీ బొమ్మ అజయ్ తదితరులు పాల్గొన్నారు.



## హం సాత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

ప్రజాగొంతుక ప్రతినిధి/జనగామ:హం సాత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జనగామ బిఆర్ఎస్ ముస్లిం మైనార్టీ నాయకులు కలిసి జనగామ రైల్వే స్టేషన్ ప్రాంగణంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు.అనంతరం హం సాత్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మహమ్మద్ యాకూబ్ పాషా మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు అన్ని వర్గాల ప్రజలు ఉన్నత స్థాయిలో ఎదగాలని ఉన్నత చదువులు చదవాలని వారు ఎంతో కృషి చేశారని అందరికీ సమాన హక్కులు కలిగేలా రాజ్యాంగాన్ని రాశారనివారు రచించిన రాజ్యాంగం ద్వారా ముస్లిం మైనార్టీలకు కూడా ఎంతో మేలు జరుగుతుందని కావున అలాంటి మహనీయుని జయంతి సందర్భంగా మా వంతుగా ముస్లిం మైనార్టీ నాయకుల ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేయడం మాకు ఎంతో ఆనందంగా ఉందని ఇలాగే ప్రతి సంవత్సరం మా హం సాత్ ఫౌండేషన్ ద్వారా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తామని ఈ కార్యక్రమానికి సహకరించిన అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మైనార్టీ టౌన్ అధ్యక్షులు మొహమ్మద్ సలీం,మాజీ టౌన్ అధ్యక్షులు సయ్యద్ జాంగిర్ హుస్సేన్,నాయకులు సాజిద్ భాయ్,షబాబ్ కమిటీ అధ్యక్షులు అబ్దుల్ షకీల్,గులాం భాయ్,అడ్వకేట్ జమాల్ షరీఫ్,నాయకులు సయ్యద్ కుర్రం హుస్సేన్,రిజ్వాన్,అమీర్,బిఆర్ఎస్ నాయకులు రామకృష్ణ,షఫీ,ఆజాం,ఫజల్,ఫసి,జీవన్ గ్రీన్ హోప్ సొసైటీ వ్యవస్థాపకులు దూసరి ధనలక్ష్మి శ్రీకాంత్ మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను సాధించే పార్టీ బీజేపీ పార్టీ



ప్రజా గొంతుక న్యూస్( జమ్మికుంట ప్రతినిధి) రాజు యాదవ్భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను సాధించే పార్టీ భారతీయ జనతా పార్టీ అని మాజీ జెడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం ఉమ్మడి ఉమ్మడి కోరపల్లి లో అంబేద్కర్ అంబేద్కర్ జయంతి వేడుకలలో పాల్గొని ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ కేవలం ఒక వ్యక్తి కాదు, ఒక శక్తి, ఆయన తన జీవితాంతం అంటరానితనం మరియు కుల వివక్ష వంటి సామాజిక దురాచారాలపై పోరాటం చేస్తూ సమాజంలో వెనుకబడిన వర్గాల వారికి విద్య, సమానత్వం మరియు గౌరవం లభించే విధంగా కృషి చేసిన నాయకుడు అంబేద్కర్ ఆయన చేసిన అవిశ్రాంత కృషి ఫలితంగానే నేడు మన రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులను కలిపిస్తుందని గుర్తు చేస్తూ, భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో డాక్టర్ అంబేద్కర్ పోషించిన పాత్ర ఎన్నటికీ మరువలేనిది. ఆయన తన అపారమైన జ్ఞానంతో, దూరదృష్టితో ఒక బలమైన మరియు సమగ్రమైన రాజ్యాంగాన్ని మనకు అందించారు. ఈ రాజ్యాంగం దేశంలోని బలహీన వర్గాలకు ఒక రక్షణ కవచంలా నిలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు గిరవైన ఐలయ్య యాదవ్ చెవుల సమ్మయ్య బూత్అధ్యక్షులు బండారి శ్రీను, గుడ్ల రాజు దొంగల రవిభారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, ఈశ్వర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

### మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

ప్రజా గొంతుక,చౌడాపూర్:మండల కేంద్రంలో నిర్వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి.ఈ సందర్భంగా పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను ఆచరణలోకి తీసుకురావడమే రాజ్యాంగ నిర్మాతకు అందించే అసలైన నివాళి.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అంటరానివారుగా



పరిగణించబడే పేద కుటుంబంలో పుట్టినా ఎదురుచూపులు కాచుకుంటూ ఎదిగి వచ్చారన్నారు. సాంఘిక పరమైన ఆర్థికపరమైన అవమానాలతో నిరంతరం పోరాడుతూ స్వయంకృషితో పైకి వచ్చారు.ఎన్ని కష్టాలు ఎదురైనప్పటికీ విదేశాలలో విద్యాభ్యాసం పూర్తిచేసి జాతి గర్వించే స్థాయికి ఎదిగారని కొనియాడారు.స్వేచ్ఛ సమానత్వం కోసం,బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప వ్యక్తి మహనీయుడు అంబేద్కర్,భారత రాజ్యాంగ నిర్మాత,సామాజిక సంస్కర్తగా ఆయన చేసిన కృషిని స్మరించుకుంటూ,సామాజిక న్యాయం సమానత్వ సాధన కోసం ఆయన ఆదర్శాలను అనుసరించాలని అన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహాత్మా నీ పేరు వాడుకొని ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని,ఎస్సీ,ఎస్టీ డిక్లరేషన్ పేరిట అంబేద్కర్ అభయహస్తమని చెప్పి రూ.12 లక్షలు ఇస్తామని మల్లికార్జున ఖర్గేతో చెప్పించారు.రూ.12 లక్షలు ఇంకెప్పుడు ఇస్తావు రేవంత్ రెడ్డి,ఎస్సీ,ఎస్టీ వాళ్లకు డబల్ బెడ్ రూమ్ కి రూ.5 లక్షలు కాదు,రూ.6 లక్షలు ఇస్తామని చెప్పారు...ఏమైంది మీ రూ.6 లక్షలు మాట.ఎస్సీ,ఎస్టీలకు 28 శాతం ప్రభుత్వ కాంట్రాక్టుల్లో వాటా కలిపిస్తామని చెప్పారు.. ఇదెందుకు చేయలేదు రేవంత్ రెడ్డి...?ఎస్సీ,ఎస్టీలకు విద్యాజ్యోతిల పథకం కింద 10వ తరగతి పాస్ అయితే రూ.10 వేలు,ఇంటర్ పాస్ అయితే రూ.15 వేలు,గ్రాడ్యుయేషన్ పూర్తి చేస్తే రూ.25 వేలు,పీజీ చేస్తే లక్ష ,పీహెచ్డీలు చేస్తే రూ.5 లక్షలు ఇస్తామన్నారు.ఏమైందని నేను అడుగుతున్నాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ ప్రధాన కార్యదర్శి కోస్గి వెంకట్,మండల అంబేద్కర్ సంఘాల అధ్యక్షుడు అశోక్,విజయ్,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకం గడువు పొడిగింపు



జమ్మికుంట టౌన్ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రాజు యాదవ్ ప్రజా పాలన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతి యువకుల ఉపాధి కోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం బ్యాంకు లోన్స్ గడవు ఈనెల 14 నుండి 24 వరకు పొడిగింపును నిరుద్యోగ యువతి యువకులు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి పథంలో నడవాలని జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం అన్నారు.జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో వారు మాట్లాడుతూ ప్రజా పాలన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలంగాణ మంత్రి వర్గం తెలంగాణ రాష్ట్రంలో ఉన్న యువతి యువకులను అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రాజీవ్ యువ వికాసం పథకం కోసం తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో 6000 కోట్లను కేటాయించడం జరిగిందని గత భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం 9 సంవత్సరాల పరిపాలనలో యువతి యువకులు ఉన్నత చదువులు చదివినప్పటికీ ఉపాధి అవకాశాలు,ఉద్యోగాలు లేక అనేక ఇబ్బందులకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు నిరుద్యోగ యువతీ యువకుల ఉపాధి కోసం రాజీవ్ యువ వికాసం పథకాన్ని తీసుకువచ్చిన ప్రజా పాలన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర ఆర్థిక, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు లకు హుజురాబాద్ నియోజకవర్గం నిరుద్యోగ యువతి యువకుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

## రామాపురంలో బీఎస్పీ జెండా ఆవిష్కరణ



జోగులాంబ ::(వడ్డేపల్లి )::- బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారమే అంతిమ లక్ష్యం కావాలని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆకేపోగు రాంబాబు అన్నారు. బహుజన్ సమాజ్ పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవంను పార్టీ నాయకులు వడ్డేపల్లిఅందలం రామాపురంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్బంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. మండల నాయకులు వెంకట్రాములు, హనుమంతు ఏర్పాటు చేసిన కార్యక్రమంకు జిల్లా అధ్యక్షులు ఆకేపోగు రాంబాబు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అన్ని సమస్యలకు పరిష్కారం రాజ్యాధికారమే అని చెప్పిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను బిఎస్పీ స్థాపించి మాన్యవర్ కాన్సీ రామ్ నెరవేర్చడం జరిగిందన్నారు. నేటికీ బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న ఏకైక రాజకీయ పార్టీ బిఎస్పీ అనే రాజకీయ పార్టీనే అని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగంను ఖుని చేస్తున్నాయని అన్నారు. రాజ్యాంగంను రాయకుండా అడుగడుగునా అడ్డుపడిన కాంగ్రెస్.. నేడు జై సంవిధాన్ అని ప్రజలలోకి రావడం వెనక ఆంతర్యమేమీటని అన్నారు. కేంద్రంలోని బీజేపీ రాజ్యాంగ



## చిల్కానగర్ బ్రహ్మంగారి గుట్ట శ్రీ విశ్వకర్మ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక.

### అధ్యక్షులుగా పోతుకునూరి సీతారాములు చారి.

### ప్రధాన కార్యదర్శిగా అలుగోజు ప్రసాద్ చారి.

ప్రజా గొంతుక డెస్క్ చిల్కానగర్ బ్రహ్మంగారి గుట్టమీద శ్రీ విశ్వకర్మ సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా పొతుకునూరి సీతారాములు చారి, ప్రధాన కార్యదర్శిగా అలుగోజు ప్రసాద్ చారి, కోశాధికారిగా కట్టోజు వెంకట రామనరసయ్య చారి, గౌరవ సలహాదారులుగా వడ్లూరి రాజయ్య చారి, కొత్తోజుబ్రహ్మచారి, కొండోజు అశోక్ చారి, మారోజు లక్ష్మీనారాయణ చారి, సలహాదారులుగా పోలోజు నరసింహ చారి, యాసోజు నరసింహాచారి, కొత్తోజు పరిపూర్ణ చారి, ఇంద్రకంటి వెంకటాచారి, దేకటపల్లి నరసింహ చారి, ఉపాధ్యక్షులుగా చేపూరి బ్రహ్మచారి, తిప్పర్తి శంకరాచారి, చింతపట్ల బ్రహ్మచారి, యేల్లంకి సత్యనారాయణ చారి, సహాయ కార్యదర్శులుగా చేపూరి వీరాచారి, పబ్బోజు పాండుచారి, కొత్తోజు చంద్రం చారి, శివకోటి శ్రీధర్ చారి, బైరోజు ఆంజనేయులు చారి, కార్యవర్గ సభ్యులుగా చొల్లేటి అశోక్ చారి, గొల్లపల్లి సత్యనారాయణ చారి,వెల్దుర్తి బాలాచారి, కొండపర్తి నరసింహ చారి, ఎర్రోజు రాములు చారి, బంగారోజు శ్రీనివాస్ చారి, ఏడోజు రాజు చారి, చింతపట్ల సాయిచారి, సంభోజు వెంకటేష్ చారి, వేమునూరు వెంకటచారి, మాచర్ల రవీందర్ చారిలను ఎన్నుకున్నారు. అనంతరం అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ సంఘం ఎదుగుదలకు తోడ్పడుతామని, సంఘ సభ్యుల సమస్యలను పరిష్కరిస్తామని, సంఘ సభ్యులకు ఏ ఆపద వచ్చిన ముందుండి ఆదుకుంటామని, అలాగే మా మీద నమ్మకముతో ఈ బాధ్యతను పెట్టినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ మన విశ్వకర్మ సంఘాన్ని మరింత బలోపితం చేయడానికి కృషి చేస్తామన్నారు.

## లింగోజిగూడెం ప్రభుత్వ పాఠశాలలో అంబేద్కర్ జయంతి వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్జడ్.పి.హెచ్.ఎస్ లింగోజిగూడెం ఉపాధ్యాయులందరూ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని గ్రామంలోని వాడవాడల,ఇంటింటికి తిరిగి బడిబాట కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించుటకు చేసిన కృషిని గురించి వివరించి, కరపత్రములు పంచి పాఠశాలలో చేరమని విద్యార్థుల తల్లిదండ్రులను కోరినారు. గవర్నమెంట్ ఇచ్చేటువంటి సౌకర్యాల గురించి పిల్లల యొక్క తల్లిదండ్రులందరికి వివరించి వారి యొక్క ఉజ్వల భవిష్యత్తుకై గవర్నమెంట్ స్కూల్లో చేర్పించాలని కోరినారు. పాఠశాల సెలవు దినం అయినప్పటికీ ఉపాధ్యాయులందరూ ఉదయం పూట ఆరు గంటలకు వచ్చి ప్రతి ఇంటికి వెళ్లి గ్రామం లో ఉన్న జడ్పీహెచ్ఎస్ లింగోజిగూడెం పాఠశాలలో ఉన్నటువంటి వసతులు, విద్యావిషయాలను వివరించిమీ పిల్లల్ని కూడా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని విన్నవించారు. ఈ యొక్క స్పందనను చూసి ఊరు ప్రజలందరూ కూడా చాలామంది వారి యొక్క సంతోషాన్ని వ్యక్తపరిచి ప్రైవేట్ స్కూల్లో చదువుతున్నటువంటి పిల్లలందరిని కూడా ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తామని హామీ ఇచ్చారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరూ ఒక గ్రూపుగా ఏర్పడి ఎస్సీ కాలనీ, బీసీ కాలనీ, తాళ్లసింగారం, లింగోజిగూడెం రోడ్డు మీద ఉన్నట్లు విద్యార్థులను కలిసి పాఠశాలలో నిర్వహిస్తున్నటువంటి విద్యాభివృద్ధి మరియు సాంస్కృతిక కార్యక్రమాల గురించి వివరించగా, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలను చేర్పిస్తామని హామీ ఇచ్చారు. పాఠశాల లో జరుగుతున్న ప్రతి విద్యా అభివృద్ధి కార్యక్రమాన్ని గ్రామ పెద్దల వాట్సాప్ గ్రూప్ లోకి పంపడం జరుగుతుంది. అది చూసిన గ్రామ ప్రముఖులందరూ కూడాగ్ విద్యార్థులని పాఠశాల చేర్పించడానికి ప్రయత్నం చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుల కూరెళ్ళ శ్రీనివాస మాధవరెడ్డి అరుణ పురుషోత్తమా చారి రమేష్ రెడ్డి అనిల్ కుమార్ రెడ్డి దేవేందర్ మహేష్ పాల్గొన్నారు

# అంబేద్కర్ డు అందరివాడు.



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళులు అర్పించిన తమ్మడపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల ఉపాధ్యక్షుడు మట్టి బాలరాజ్ ,స్థానిక రాజు, మ్యకల రమేష్ ,గొలనుకొండ నాగరాజు ,అబ్బసాని కుమార్ ,మానుపాటి రమేష్,శాంతి యూత్ సభ్యులు జేరిపోతుల మధు ముక్క భాస్కర్. కడపరాజు. కొమ్ము రమేష్. కొమ్ము నవీన్. క్రాంతి. చిన్న. సాయికిరణ్. అరవింద్. పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ రాజ్యాంగం ప్రజా పాలనకు దిక్సూచి..





ప్రజా గొంతుక న్యూస్/బచ్చన్నపేట మండలండాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా బచ్చన్న పేట మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు కోడూరి మహాత్మ చారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పాల్గొని పూలమాల లు వేసి ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ.అణగారిన వర్గాల సంక్షేమం మహిళల సాధికారత కోసం బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన అవిశ్రాంత పోరాటం ప్రపంచానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రానికి అంబేద్కర్ రాజ్యాంగం ప్రజా పాలనకు దిక్సూచి అని గుర్తుచేశారు. ఆ మహానియుని ఆశయాల స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బీసీ, మైనార్టీల అభ్యున్నతి కోసం ఎస్సీ వర్గీకరణ బీసీ రిజర్వేషన్ల పెంపు వంటి నిర్ణయాలతో సామాజిక న్యాయం కోసం కృషి చేస్తోందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డాక్టర్ అంబేద్కర్ పేరిట నాలెడ్జ్ సెంటర్లు, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ద్వారా నాణ్యమైన విద్యను రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా యువతకు స్వయం ఉపాధి అవకాశాలను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. బాబాసాహెబ్ స్వప్నాలను నిజం చేయడానికి అందరూ కలిసి కృషి చేయాలని అన్నారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలకిషన్ గౌడ్, దాచేపల్లి నర్సింగరావు, గంధ మల్ల కృష్ణయ్య , ఈదులకంటి వెంకట్ రెడ్డి, వేణువందన, బుర్రపు బలమని,దాచేపల్లి రాజయ్య, ఎండి గౌస్ ,లక్కర్స్ వెంకన్న, మోహన్ రెడ్డి,సందెల రాములు, దిడిగా రమేష్, గుర్రపు బాలరాజు, పెద్దిశెట్టి మోహన్ రెడ్డి ,అల్వాల రమేష్, విజయభాస్కర్ ,ఎండి జాంగిర్ , పాల రాజు ,తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతన్న ప్రభుత్వం

### వడ్ల కోనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మార్కెట్ చైర్మన్ నల్లా నాగుల శ్వేత వెంకన్న



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంబచ్చన్నపేట మండలం, సల్వాపూర్, పడమటి కేశవాపూర్ గ్రామలలో వడ్ల కోనుగోలు కేంద్రాలను చేర్యాల మార్కేట్ కమిటి చైర్మన్ నల్లా నాగుల శ్వేత వెంకన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దళారుల మాటలు నమ్మి వడ్లను విక్రయించవద్దని, కొనుగోలు కేంద్రంలోని వడ్లను అమ్ముకొని ఏ గ్రేడ్ ధాన్యముకు 2320 సాధారణ ధాన్యముకు 2300, సన్నరకం ధాన్యం కు 500 రూపాయలు బోనస్ కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతన్నను రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తడక లింగమూర్తి,పాల లక్ష్మీనారాయణ ,కాంగ్రెస్ పార్టీ మండల జనరల్ సెక్రెటరీ అల్వాల ఎల్లయ్య , సాల్వపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వెంకట్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్ , బోయిని కొండ స్వామి హరిబాబు,, స్టేట్ మహిళా జనరల్ సెక్రెటరీ పిన్నింటి కావ్య ,మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఎద్దు హరీష్ , కొడవటూరుగుట్ట చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి, కొడవటూరుగుట్ట డైరెక్టర్ భాస్కర్, బోయిని కొండ స్వామి, చెవుల రాజేష్, గణేష్, అధికార్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని కాపాడుకోవడం మన కర్తవ్యం...

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపూ, జై భీమ్ ,జై సంవిదాన్ కార్యక్రమం జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి





ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని సాల్వాపూర్ ,మన్సాన్పల్లి, లింగంపల్లి, పడమటి కేశ్వాపూర్ గ్రామంలోకొనసాగింది .కార్యక్రమానికిముఖ్య అతిథిలుగా విచ్చేసిన చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకన్న కోఆర్డినేటర్ గా విచ్చేసిన ఆగం రెడ్డితో కలిసి సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్ మాట్లాడుతూ సాక్షాత్తు పార్లమెంటు సాక్షిగా కేంద్రమంత్రి అమిత్ షా రాజ్యాంగంపై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని అదేవిధంగా రచించిన అంబేద్కర్ గారి ని విమర్శిస్తే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని బిజెపి నాయకులు అనుభవిస్తున్న పదవులు రాజ్యాంగం మరియు అంబేద్కర్ పెట్టిన భిక్ష అని దాన్ని మర్చిపోవద్దు అన్నారు.ఈ కార్యక్రమంలో ,రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పిన్నింటి కావ్య శ్రీ బాపు రెడ్డి,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాకేష్ కృష్ణన్,మండల యూత్ అధ్యక్షుడుఎద్దు హరీష్,మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాసాపేట రవీందర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు మట్టి బాలరాజు, జిల్లా సందీప్, ఇజ్జగిరి రాములు, బాలకిషన్ గౌడ్ ,హరి బాబు,ఆగయ్య గౌడ్,సిద్దుల గుట్ట చైర్మన్ మల్లారెడ్డి,మాజీ సర్పంచ్ గిద్దెల రమేష్,చల్ల సంతోష్ రెడ్డి,మాజీ ఎంపీపీ ఆరుగొండపరుశురాములు, గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి నరసింహ యాదవ్, సాల్వపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు బత్తిని వెంకటేష్ గౌడ్, యువ నాయకుడు బోయిని కొండస్వామి,బీసీ సెల్ అధ్యక్షులు దాచేపల్లి నర్సింగ్ రావు, ఎస్టీ సెల్ అధ్యక్షులు కురాకుల రవి, కోడూరి మహాత్మ చారి,అఖిల్ మాల, బొట్టు గణపతి,మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు, పలు గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకురాళ్ళు తదితరులు పాల్గొన్నారు..

## పేదల కడుపు నింపేందుకే.. సన్న బియ్యం పంపిణీ

## లబ్ధిదారుడి ఇంట భోజనం చేసిన కాంగ్రెస్ నాయకులు...



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంపేదల కడుపు నింపేందుకే సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందని వ్యవసా మార్కెట్ చైర్మన్ నల్ల నాగుల శ్వేతా వెంకన్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్ లు అన్నారు.చిన్న



నాటి నుండి నిరుపేద కుటుంబంలో పుట్టి కడుపునిండా తినలేని మాకు సన్న బియ్యంతో మా కుటుంబానికి సన్న బియ్యంతో మంచి ఆహారాన్ని అందించిన ముఖ్యమంత్రి రేవంతన్నకు కృతజ్ఞతలు అని బచ్చన్నపేట మండలంలోని పడమటి కేశవాపూర్ గ్రామానికి చెందిన భార్య భర్తలు ఆరిఫా ఖాసీం అన్నారు . సోమవారం తన ఇంటికి వచ్చిన కాంగ్రెస్ నాయకులకు సన్నబియ్యంతో అన్నం పెట్టడం మా కుటుంబానికి ఎంతో సంతోషమని భార్యాభర్తలు ఆరిఫా కాసిం అన్నారు . ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన సన్న బియ్యంతో కడుపునిండా అన్నం పెట్టిన భార్యాభర్తలను కాంగ్రెస్ నాయకులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్వేతా వెంకన్న. మండల ఇన్చార్జ్ పూర్మ ఆగం రెడ్డి. మహిళ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నింటి కావ్య శ్రీ బాపిరెడ్డి. మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యా నాథ్ . ఆరగొండ పరుశురాములు. గిద్దల రమేష్. గుట్ట చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి, చల్లా సంతోష్ రెడ్డి. నరసింహ యాదవ్. కాగిత గణేష్ . మహిళా కాంగ్రెస్ సిద్దిపేట ప్రధాన కార్యదర్శి రాజేశ్వరి.యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాకేష్ . మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు ఎద్దు హరీష్ .చేర్యాల టౌన్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వంగా జయ. చేర్యాల వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ తడిక లింగం . బాల లక్ష్మీనారాయణ. తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ రజతోత్సవా సభకు కదలిరండి

## బహిరంగ సభ వాల్ పోస్టర్ ఆవిష్కరణ



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండల కేంద్రంలో జనగామ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు భారత రాష్ట్ర సమితి పార్టీ వరంగల్ లో జరిగే భారీ బహిరంగ సభ పార్టీ ఆవిర్భావ దినోత్సవం రజతోత్సవం సందర్భంగా వాల్ పోస్టర్ ను జనగామ జిల్లా మాజీ రైతు బందు సమితి అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, మండల పార్టీ అధ్యక్షులు బోడిగం చంద్రారెడ్డి, మండల మాజీ ఎంపీపీ భావండ్ల నాగజ్యోతి కృష్ణంరాజు, ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు దూడల కనకయ్య గౌడ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ మాదికుంట రాధ గార్ల ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ముసిని రాజు గౌడ్, ఎండీ అజాం,పర్వతం మధు ప్రసాద్,మాజీ ఎంపీటీసీలు గుర్రాల నర్సిరెడ్డి, మల్గా సిద్ధిరాములు, పట్టణ అధ్యక్షులు గంధమల్ల నరేందర్, నాయకులు పందిపెల్లి సిద్ధిరాంరెడ్డి, ఎండి అజీమ్,గూడా సిద్ధారెడ్డి,కొప్పురపు శ్రీనివాస్ రెడ్డి, ఎండి ఫిరోజ్, ఎండి దస్తగిరి, ఎండి షబ్బీర్, కాపర్తి హరిప్రసాద్, ఎండీ కైసర్, బోడిగం గోవర్ధన్ రెడ్డి,జుకంటి కిష్టయ్య,శివకుమార్ గౌడ్,గూడా సిద్దరెడ్డి,మాదికుంట రాజిరెడ్డి,నర్రా హనుమతు రెడ్డి, కర్రే సురేష్,జెరిపోతుల అంజయ్య, కుకుడాల పుల్లయ్య,మసాపేట మల్లారెడ్డి, కందుల జనార్ధన్, ఇబ్రాయిల్ తదితరులు పాల్గొనడం జరిగింది.